RNI TELTEL/2024/89620

# నేటి శుభోదయ

ప్రతి క్షణం – ప్రజల కోసం

తెలుగు దినపత్రిక




ప్రచురణ : తెలంగాణ,ఆంధ్రప్రదేశ్, సంపుటి 02, సంచిక 222, సంపాదకులు : గొంగూర శ్రీనివాసరావు, పేజీలు -12, గురువారం - 20 - నవంబర్ - 2025 , వెల రూ.5/-

## ‘ఉదండాపూర్’పై కేబినెట్‌లో చర్చించాలి..
## సీఎంకు ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి కీలక రిక్వెస్ట్



రాబోయే క్యాబినెట్ మీటింగ్ లో ఆమోదించాలని ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి సీఎం రేవంత్ రెడ్డికి విజ్ఞప్తి

సాంకేతికపరమైన సమస్యలను పరిష్కరించి బిల్లులను మంజూరు చేయాలని ఎమ్మెల్యే

ఏవైనా సమస్యలు ఉంటే అంతర్గతంగా మాట్లాడి పరిష్కరించుకోవాలి

: జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి బుధవారం హైదరాబాద్ లో సీఎం రేవంత్ రెడ్డిని కలిశారు. ఉదండాపూర్ నిర్వాసితులకు ఆర్అండ్ఆర్ ప్యాకేజీ కి సంబంధించిన ఫైలును రాబోయే క్యాబినెట్ మీటింగ్ లో ఆమోదించాలని ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి సీఎం రేవంత్ రెడ్డికి విజ్ఞప్తి చేశారు. నిర్వాసితులకు ఇందిరమ్మ ఇండ్లు కేటాయిస్తామని మిగతా..2లో

# ఇందిరమ్మ చీరల పంపిణీ కోసం
# నియోజకవర్గానికి ఒక ప్రత్యేక అధికారి: సీఎం

- కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే ప్రభుత్వ లక్ష్యం
- గ్రామీణ ప్రాంతాల్లో 65 లక్షలు, పట్టణ ప్రాంతాల్లో 35 లక్షల చీరలు పంపిణీ
- పూర్తి వివరాలతో ప్రతీ మహిళకు ఇందిరమ్మ చీరలు
- గ్రామీణ ప్రాంతాల్లో బుధ నుంచి డిసెంబర్ 9 వరకు ఇందిరమ్మ చీరల పంపిణీ
- మార్చి 1 నుంచి 8 వరకు పట్టణ ప్రాంతాల్లో ఇందిరమ్మ చీరల పంపిణీ ఉంటుంది



: మహిళల ఉన్నతి.. తెలంగాణ ప్రగతి పేరుతో రాష్ట్రం లోని మహిళలకు ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమం నిర్వహిస్తు న్నామని సీఎం రేవంత్ రెడ్డి చెప్పారు. గ్రామీణ ప్రాంతాల్లో 65 లక్షలు, పట్టణ ప్రాంతాల్లో 35 లక్షల చీరలు పంపిణీ చేయబోతున్నట్లు తెలిపారు. బుధవారం సెక్రటేరి యట్?లో కలెక్టర్లతో సీఎం వీడియో మిగతా..2లో

## భారత్, అమెరికా మధ్య వాణిజ్య ఒప్పందంపై త్వరలో శుభవార్త

: కేంద్ర మంత్రి పీయూష్ గోయల్



- ఒప్పందం న్యాయంగా, సమతుల్యంగా ఉండాలన్న కేంద్రమంత్రి పీయూష్ గోయల్
- రైతులు, మత్స్యకారుల ప్రయోజనాలకు పెద్దపీట వేస్తామని హామీ
- ఇప్పటికే ఆరు రౌండ్ల చర్చలు పూర్తి.. కొనసాగుతున్న సంప్రదింపులు
- ద్వైపాక్షిక వాణిజ్యాన్ని 500 బిలియన్ డాలర్లకు పెంచడమే లక్ష్యం

భారత్, అమెరికా మధ్య ప్రతిపాదిత వాణిజ్య ఒప్పందంపై చర్చలు తుది దశకు చేరుకుంటున్నాయి. ఒప్పందం న్యాయంగా, సమానంగా, సమతుల్యంగా కుదిరిన వెంటనే శుభవార్త వెలువడుతుందని కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి మిగతా..2లో



# రైతుల బ్యాంకు ఖాతాల్లోకి రూ.3,200 కోట్లు

## అన్నదాత నిధులు విడుదల చేసిన చంద్రబాబు...

- అన్నదాత సుఖీభవ–పీఎం కిసాన్ రెండో విడత నిధులు విడుదల
- రాష్ట్రంలోని 47 లక్షల మంది రైతులకు రూ.3,200 కోట్లు కేటాయింపు
- ఈ ఆర్థిక సహాయం రైతులకు పెట్టుబడి ఖర్చులకు అండగా నిలుస్తుంది
- ఒక్కో రైతు ఖాతాలో రూ.7 వేల చొప్పున జమ చేసిన ప్రభుత్వం




అమరావతి : ఏపీ రైతులకు రాష్ట్ర ప్రభుత్వం శుభవార్త అందించింది. అన్నదాత సుఖీభవ–పీఎం కిసాన్ పథకం కింద రెండో విడత నిధులను ముఖ్యమంత్రి చంద్రబాబు విడుదల చేశారు. కడప జిల్లా పర్యటనలో భాగంగా పెండ్లిమర్రిలో ఏర్పాటు చేసిన ప్రజావేదిక నుంచి ఆయన ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ పథకం ద్వారా రాష్ట్రంలోని 47 లక్షల మంది మిగతా..2లో

## అమరావతి కేంద్రంగా సంచలన నిర్ణయం, ముహూర్తం ఫిక్స్..!!



రాజధాని కోసం భూములు ఇచ్చిన తమ సమస్యలను పరిష్కారించాలని డిమాండ్

అమరావతి రైతులు సీఆర్డీఏ ఎదుట కీలక అంశాలను ప్రస్తావించారు

డిసెంబర్‌లో అమరావతి బిల్లు పార్లమెంట్ కు వచ్చే అవకాశం ఉందని సూచన ప్రాయంగా అధికారులు వెల్లడి

అమరావతి రైతులు కీలక డిమాండ్లు తెర మీదకు తెచ్చారు. రాజధాని కోసం భూములు ఇచ్చిన తమ సమస్యలను పరిష్కారించాలని డిమాండ్ చేస్తు న్నారు. రైతులతో సీఆర్డీఏ వరుస భేటీలు నిర్వ హి స్తోంది. ఈ సమయంలోనే మిగతా..2లో

## ‘వోకల్ ఫర్ లోకల్’ మంత్రం..
## పుట్టపర్తి వేదికగా ప్రధాని మోదీ కీలక పిలుపు



పుట్టపర్తిలో సత్యసాయి శతజయంతి ఉత్సవాల్లో పాల్గొన్న ప్రధాని మోదీ

రూ.100 స్మారక నాణెం, తపాలా బిళ్లను విడుదల చేసిన ప్రధాని

సాయి బోధించిన ప్రేమ, సేవా మార్గం ప్రపంచానికి ఆదర్శమని వ్యాఖ్య

శ్రీ సత్యసాయి బాబా బోధించిన ప్రేమ, సేవా మార్గాలు ప్రపంచవ్యాప్తంగా కోట్లాది మందికి స్ఫూర్తినిస్తున్నాయని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. పుట్టపర్తిలో జరిగిన మిగతా..2లో

## కిక్కిరిసిన శబరిమల: స్పృహ తప్పిన స్వాములు- ఒకరి మృతి



ఆ అయ్యపుడిని దర్శించుకున్న స్వాముల సంఖ్య రెండు లక్షలు

శబరిమల అయ్యప్ప దర్శనానికి భక్తులు పోటెత్తుతున్నారు. తొలి రెండు రోజుల్లో ఆ అయ్యపుడిని దర్శించుకున్న స్వాముల సంఖ్య రెండు లక్షలను దాటిందంటే దీని తీవ్రత ఏ స్థాయిలో ఉందో అర్థం చేసుకోవచ్చు. మూడో రోజు. ఇప్పుడు కూడా అదే పరిస్థితి నెలకొంది. అయ్యప్ప స్వాములతో సన్ని ధానం క్రిక్కిరిసిపోతోంది. క్యూలైన్లన్నీ కూడా కిటకిటలాడుతున్నాయి. 18 మెట్ల వద్ద భక్తుల సంఖ్య మరింత అధికంగా కనిపిస్తోంది.

## శ్రీశైలం మల్లన్న భక్తులకు గుడ్ న్యూస్..ఇకపై



: ప్రఖ్యాత శైవక్షేత్రం శ్రీశైలంలో వెలసిన శ్రీభ్రమరాంబ మల్లికార్జున స్వామివారి దర్శనానికి వెళ్లే భక్తులకు కల్పించే సౌకర్యాలు, స్పర్శ దర్శనం టికెట్లకు సంబంధించిన అంశాలపై ఆలయ పాలకమండలి దృష్టి సారించింది. దీనిపై రూపొందించిన పలు ప్రతిపాదనలను ఆమోదించింది. వీఐపీ బ్రేక్ దర్శనం, తిరుమల తిరుపతి దేవస్థానం తరహాలో స్థానికులకు స్పర్శదర్శన భాగ్యాన్ని కల్పించడం వంటివి ఇందులో ఉన్నాయి. గతంలో భక్తుల సూచనల మేరకు స్పర్శ దర్శనం మధ్యాహ్నం స్లాట్‌ను కూడా ఆలయ అధికారులు పునరుద్ధరించిన విషయం తెలిసిందే. శని, ఆది, సోమవారాల్లో మధ్యాహ్నం కూడా భక్తులు మల్లికార్జునుడిని స్పర్శ దర్శనం చేసుకోవచ్చు. ఈ మూడు రోజులు మధ్యాహ్నం మల్లన్న స్పర్శదర్శనం చేసుకునే వారికి ఆన్ లైన్‌లో 350 టికెట్లు, కరెంట్ బుకింగ్‌లో 200 టికెట్లు అందుబాటులో ఉంచారు.

## జీహెచ్ఎంసీ ఎన్నికలకు సిద్ధం: జనసేన



గ్రేటర్ ఎన్నికలపై జనసేన ఫోకస్

పోటీకి సిద్ధమన్న గ్రేటర్ హైదరాబాద్ జనసేన అధ్యక్షుడు రాజలింగం

కూకట్‌పల్లిలో పార్టీ నేతలతో కీలక సమావేశం

గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (జీహెచ్ఎంసీ) ఎన్నికల్లో పోటీ చేసేందుకు జనసేన పార్టీ సిద్ధంగా ఉందని ఆ పార్టీ గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షుడు రాజలింగం స్పష్టం చేశారు.

## వైసీపీ నేత చెవిరెడ్డికి సర్కార్ బిగ్ షాక్..!

మద్యం స్కాంలో కీలక పరిణామం..!

ఏపీ మద్యం స్కాంలో కీలక పరిణామం చోటు చేసుకుంది. వైసీపీ హయాంలో జరిగిందని భావిస్తున్న ఈ స్కాంపై ఇప్పటికే దర్యాప్తు చేస్తున్న సీఐడీ సిట్ విభాగం పలువురు నిందితుల్ని అరెస్టు చేసింది. అయితే ముందుగా ఊహించినట్లు ఇందులో మిగతా..2లో

## మూసీ ప్రక్షాళన, మెట్రో విస్తరణ..
## హైదరాబాద్‌కు కేంద్ర మంత్రి శుభవార్త



- హైదరాబాద్ మెట్రో విస్తరణకు కేంద్రం, రాష్ట్రం 50:50 వాటా
- విశాఖ, విజయవాడ మెట్రో ప్రాజెక్టులను పరిశీలిస్తున్నామన్న కేంద్రం
- మూసీ నది అభివృద్ధికి అమృత్ పథకం కింద నిధులు
- అమరావతి అభివృద్ధికి సహకారం అందిస్తామని హామీ

భాగ్యనగర మెట్రో రైల్ విస్తరణ ప్రాజెక్టును పూర్తి చేసేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చెరిసగం ఖర్చును భరించుకోవాలని యోచిస్తున్నట్టు కేంద్ర గృహ, పట్టణ వ్యవహారాల శాఖ మంత్రి మనోహర్ లాల్ ఖట్టర్ తెలిపారు. హైదరాబాద్‌లో అదనంగా 160 కిలోమీటర్ల మేర మెట్రో లైన్లను నిర్మించేందుకు తెలంగాణ ప్రభుత్వం నుంచి ప్రతిపాదనలు మిగతా..2లో

## ఏపీకి పెట్టుబడుల వెల్లువెత్తిస్తున్న 42 ఏళ్ల స్టాన్ ఫోర్డ్ పట్టభద్రుడు అంటూ రాయిటర్స్ కథనం... నారా లోకేశ్ స్పందన

### ఆర్థిక పునరుజ్జీవం లో ఆంధ్రప్రదేశ్ దేశానికే ఒక ఆదర్శ నమూనా..

- ఏపీ వృద్ధి ప్రస్థానంపై రాయిటర్స్ కథనం
- కథనంపై హర్షం వ్యక్తం చేసిన మంత్రి నారా లోకేశ్
- 16 నెలల్లో 120 బిలియన్ డాలర్ల పెట్టుబడులు ఆకర్షించామని వెల్లడి
- పారదర్శక పాలన, సంస్కరణలే ఇందుకు కారణమన్న లోకేశ్



అమరావతి : ఆంధ్రప్రదేశ్ సాధిస్తున్న అభివృద్ధి ప్రస్థానం పై, ముఖ్యంగా తన గురించి ప్రముఖ అంతర్జాతీయ వార్తా సంస్థ ‘రాయి టర్స్’ ప్రత్యేక కథనాన్ని ప్రచురించడం పట్ల రాష్ట్ర ఐటీ, విద్యా శాఖ మంత్రి నారా లోకేశ్ హర్షం వ్యక్తం చేశారు. కేవలం 16 నెలల వ్యవధిలోనే రాష్ట్రానికి మిగతా..2లో

## పేదలకు ప్రేమతో సాయం చేయాలన్న బాబా మాటలే నాకు స్ఫూర్తి



- సత్యసాయి మార్గాన్ని అందరూ ఆచరించాలని మంత్రి పిలుపు
- సత్యసాయి సంస్థలు విలువలతో కూడిన విద్యను అందిస్తున్నాయని వ్యాఖ్య
- సమాజం పట్ల బాధ్యతను పెంపొందిస్తూ విద్యార్థులను తీర్చిదిద్దుతున్నాయని ప్రశంస
- ప్రధాని మోదీకి ఏపీ ప్రజలు, సత్యసాయి భక్తుల తరపున కృతజ్ఞతలు తెలిపిన మంత్రి లోకేశ్



## ఈసీపై ఆరోపణలు.. రాహుల్ గాంధీకి 272 మంది ప్రముఖుల లేఖ

లేఖపై సంతకం చేసిన వారిలో రిటైర్డ్ న్యాయమూర్తులు, మాజీ అధికారులు, సైనికాధికారులు, రాయబారులు

సొంత రాజకీయాల కోసం ఆధారాలు లేని ఆరోపణలు చేస్తున్నారని ఆగ్రహం

అధికారులపై బెదిరింపులకు పాల్పడుతున్నారని లేఖలో పేర్కొన్న ప్రముఖులు

భారత ప్రజాస్వామ్యం, దాని మూల స్తంభాలపై దాడి జరుగుతోందంటూ కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీకి 272 మంది ప్రముఖులు లేఖ రాశారు. ఓట్ల చోరీ జరుగుతోందని కేంద్ర ఎన్నికల సంఘంపై రాహుల్ గాంధీ తీవ్ర ఆరోపణలు చేస్తున్న నేపథ్యంలో ఆయన విధానాలను విమర్శిస్తూ ఈ లేఖ వెలువడింది.

# శ్రీశైలం మల్లన్న భక్తులకు గుడ్ న్యూస్..ఇకపై

మొదటి పేజి తరువాయి

ఆర్జిత సేవలు, స్పర్శ దర్శనం టికెట్లను జారీ చేయడానికి ఏర్పాటు చేసిన కరెంట్ బుకింగ్ విధానానికి బదులుగా ఆన్‌లైన్ వ్యవస్థను అధికారులు అందుబాటులోకి తీసుకొచ్చారు. ఆర్జిత సేవ, స్పర్శ దర్శనం టికెట్లు పొందిన వారు ఆన్‌లైన్‌లో తాము బుక్ చేసుకున్న టికెట్ల కాపీని దర్శన సమయంలో అధికారులకు చూపించాల్సి ఉంటుంది. వాటిని స్కాన్ చేసి, సదరు భక్తుడి వివరాలు సరిపోలిన తరువాతే ఆర్జిత సేవ, స్పర్శ దర్శనానికి అనుమతి ఇస్తారు. భక్తులు తమ వెంట తప్పనిసరిగా ఆధార్ కార్డును వెంట తెచ్చుకోవాల్సి ఉంటుంది.ఇక 150 రూపాయల శీఘ్ర దర్శనం, 300 రూపాయల అతి శీఘ్ర దర్శనం టికెట్లు మాత్రం ఆన్‌లైన్‌తో పాటు కరెంట్ బుకింగ్ ద్వారా జారీ చేస్తారు. కరెంట్ బుకింగ్ ద్వారా కూడా భక్తులు వాటిని పొందవచ్చు. శీఘ్ర దర్శనం, అతి శీఘ్రదర్శనం టికెట్లల్లో 30 శాతం ఆన్‌లైన్ బుకింగ్ కోసం కేటాయించారు. మిగిలిన 70 శాతం టికెట్లను కరెంట్ బుకింగ్ ద్వారా జారీ చేస్తారు.

**తాజా నిర్ణయాలు..**

ఇప్పుడు తాజాగా శ్రీశైలంలో ఛైర్మన్ రమేష్ నాయుడు అధ్యక్షతన దేవస్థానం పాలక మండలి సమావేశమైంది. పలు కీలక ప్రతిపాదనలను ఆమోదించింది.50 కోట్ల రూపాయలతో దేవస్థానం ఉద్యోగుల కోసం సున్నపెంటలో నిర్మించిన స్టాఫ్ క్వాటర్స్ కు సిబ్బందిని తరలించే ప్రక్రియ వేగవంతం చేయడంపై ఇందులో సభ్యులు చర్చించారు. తిరుమల తిరుపతి తరహాలో నెలలో ఒక రోజు స్థానికులకు స్పర్శ దర్శన భాగ్యం కల్పించడానికి ఉద్దేశించిన ప్రతిపాదనలను పాలక మండలి ఆమోదించింది.అలాగే- 500 రూపాయల వీఐపీ బ్రేక్ టికెట్ తీసుకున్న భక్తులకు ఒక లడ్డు ఉచితంగా ఇవ్వాలని నిర్ణయించారు. ఆలయ భద్రత, నకిలి టికెట్లు దళారుల దర్శనాల విషయంలో విజిలెన్స్ ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టికి తీసుకెళ్ళేందుకు ప్రతిపాదనలు చేయాలని పాలకమండలి తీర్మానించింది.

# కిక్కిరిసిన శబరిమల
# : స్పృహ తప్పిన స్వాములు- ఒకరి మృతి

మొదటి పేజి తరువాయి

స్వామివారి దర్శనానికి గంటల కొద్దీ సమయం పడుతోంది. ఫలితంగా క్యూలైన్లల్లో తొక్కిసలాట తరహా వాతావరణం చోటు చేసుకుంటోంది. మంగళవారం రాత్రి పలువురు స్వాములు స్పృహ తప్పారు. వేచివుండలేక సొమ్మసిల్లిపోయారు. వీరిని ట్రావెన్ కూర్ దేవస్వాం బోర్డు సిబ్బంది హుటాహుటిన ప్రాథమిక చికిత్స అందించారు. పరిస్థితి విషమంగా ఉన్న వారిని మెరుగైన చికిత్స కోసం కోజికోడ్ మెడికల్ కాలేజీ ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ ఓ మహిళ భక్తురాలు మరణించారు. ఆమె కోయిలాండి నుంచి వచ్చినట్లు బోర్డు వెల్లడించింది.ఆమె మృతదేహాన్ని బోర్డు ఖర్చుతో స్వస్థలానికి తరలిస్తామని టీడీబీ తెలిపింది. మండలం-మకరవిళక్కు సీజన్ ప్రారంభమైన 48 గంటల్లోనే దాదాపు రెండు లక్షల మంది భక్తులు ఆలయానికి చేరుకోవడంతో అయ్యప్ప స్వామి దర్శనానికి గంటల కొద్దీ సమయం పడుతోంది. దీంతో పలువురు స్వాములు బ్యారికేడ్లను దాటి, సన్నిధానానికి చేరుకోవడానికి ప్రయత్నించారు. వారిని నియంత్రించడంలో దేవస్వాం బోర్డు సిబ్బంది, పోలీసులు తీవ్ర ఒత్తిడిని ఎదుర్కొంటోన్నారు. ఆలయానికి వెళ్లే 18 మెట్ల వద్ద భారీ సంఖ్యలో భక్తులు గుమికూడారు. ఈ రద్దీలో చిన్నపిల్లలు తల్లిదండ్రుల భుజాలపైకి ఎక్కి ఏడుస్తూ కనిపించారు. గంటల తరబడి క్యూలలో నిలబడిన భక్తులకు నీటి కొరతతో ఇబ్బందులకు గురయ్యారు. దేవస్వాం బోర్డు ఛైర్మన్ జయకుమార్ స్పందించారు. స్వాములకు మంచినీరు, ఇతర తేలికపాటి ఆహార పదార్థాలను అందించడానికి 200 మంది అదనపు సిబ్బందిని మోహరించామని తెలిపారు. క్యూలను దాటకుండా దర్శనానికి వెళ్లాలని సూచించారు. సన్నిధానంలో భక్తుల సంఖ్య పెరగడంతో నీలక్కల్ వద్ద రద్దీని తగ్గించడానికి తక్షణ చర్యలు తీసుకున్నారు. అదనపు స్పాట్ బుకింగ్ కౌంటర్లను ఏర్పాటు చేశారు. పంబా నుండి వచ్చే భక్తుల రాకపై పరిమితులు విధించారు. శబరిమలలో ప్రవేశాన్ని రోజుకు లక్ష మందికి పరిమితం చేసినప్పటికీ.. దీన్ని మరింత కుదించారు. స్పాట్ బుకింగ్‌లు రోజుకు 20,000 మందికి మాత్రమే అనుమతిస్తున్నారు. పరిస్థితి నియంత్రణలోనే ఉందని అదనపు పోలీస్ డైరెక్టర్ జనరల్ శ్రీజిత్ చెప్పారు. స్పాట్ బుకింగ్‌లకు అధిక డిమాండ్ ఉంటోందని అన్నారు.

## ఈసీపై ఆరోపణలు.. రాహుల్ గాంధీకి 272 మంది ప్రముఖుల లేఖ

మొదటి పేజి తరువాయి

ఈ లేఖపై 16 మంది రిటైర్డ్ న్యాయమూర్తులు, 123 మంది మాజీ అధికారులు, 133 మంది మాజీ సైనికాధికారులు, 14 మంది మాజీ రాయబారులు సంతకాలు చేశారు.ప్రజాస్వామ్యం, దాని పునాదులపై దాడి జరుగుతోందని వారు ఆందోళన వ్యక్తం చేశారు. సొంత రాజకీయ ప్రయోజనాల కోసం నిరాధార ఆరోపణలు చేస్తున్నారని ఆ లేఖలో పేర్కొన్నారు. మహారాష్ట్ర, హర్యానా అసెంబ్లీ ఎన్నికల్లో ఓట్ల చోరీ జరిగిందని రాహుల్ గాంధీ ఆరోపించారని గుర్తు చేశారు. ఆధారాలు లేని ఆరోపణలు చేయడంతో పాటు ప్రభుత్వ ఉద్యోగులను బెదిరిస్తున్నారని వారు ఆరోపించారు. అయితే, ఈ విషయంపై రాహుల్ గాంధీపై ఎలాంటి అధికారిక ఫిర్యాదు నమోదు కాలేదని తెలిపారు. ప్రతిపక్ష నాయకుడు ఎన్నికల కమిషన్‌పై పదేపదే దాడి చేస్తూ, ఓట్ల చోరీకి సంబంధించి తన వద్ద అణుబాంబు లాంటి ఆధారాలు ఉన్నాయని చెబుతూ నమ్మశక్యం కాని, అభ్యంతరకర భాషను ఉపయోగిస్తున్నారని వారు విమర్శించారు. ఈసీలో కింది స్థాయి నుంచి ఉన్నత స్థాయి వరకు ఎవరినీ వదిలిపెట్టబోమని బెదిరింపులకు పాల్పడటం సరికాదని వారు ఆ లేఖలో పేర్కొన్నారు. ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్)ను విమర్శించడాన్ని వారు ఖండించారు. ఎస్ఐఆర్?పై ఈసీ ఇప్పటికే వివరణ ఇచ్చిందని, సుప్రీంకోర్టు కూడా దీనిపై మార్గదర్శకాలు జారీ చేసిందని వారు గుర్తు చేశారు. ఈ ప్రక్రియలో అనర్హులను తొలగించి, కొత్తగా అర్హత కలిగిన ఓటర్లను చేర్చడం మాత్రమే జరుగుతుందని వారు స్పష్టం చేశారు. ఎన్నికల ఫలితాలు అనుకూలంగా వస్తే రాహుల్ గాంధీ ఈసీపై ఆరోపణలు చేయడం లేదని, వ్యతిరేకంగా వస్తే మాత్రం ఈసీని విలన్‌గా చిత్రీకరిస్తున్నారని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. రాజకీయ నాయకులు రాజ్యాంగ ప్రక్రియను గౌరవించాలని, నిరాధారమైన ఆరోపణలు చేయడం మానుకుని, విధానపరమైన ప్రకటనలతో పోటీ పడాలని వారు ఆ లేఖలో సూచించారు.

## పేదలకు ప్రేమతో సాయం చేయాలన్న బాబా మాటలే నాకు స్ఫూర్తి

పేదలకు ప్రేమతో సహాయం అందించాలన్న బాబా మాటలే తనకు స్ఫూర్తి అని ఏపీ విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేశ్ పేర్కొన్నారు. శ్రీ సత్యసాయి బాబా శతజయంతి ఉత్సవాలలో మంత్రి మాట్లాడుతూ.. సత్యసాయి సంస్థలు విలువలతో కూడిన విద్యను అందించడం ద్వారా యువ హృదయాల జీవిత లక్ష్యాన్ని సాకారం చేస్తున్నాయని మంత్రి పేర్కొన్నారు. విద్యార్థుల్లో సమాజం పట్ల బాధ్యత, విలువలను పెంపొందించే అభ్యాస సంస్థలుగా ఇవి సేవలందిస్తున్నాయని చెప్పారు. సురక్షిత తాగునీటి ప్రాజెక్టులను పట్టణాలు, గ్రామాలు, మారుమూల గిరిజన ప్రాంతాలకు అనుసంధానించి ప్రజారోగ్యాన్ని సంరక్షిస్తూ వాస్తవ ప్రగతిని సాధిస్తున్నాయని కొనియాడారు. నేటి యువత సాంకేతికత-కరుణ, ఆవిష్కరణ-సానుభూతి కలయికతో కూడిన లక్షణాలు కలిగి ఉండాలని ఆయన సూచించారు. నేర్చుకునే విద్య, ఆరోగ్యం, తాగునీరు, నైపుణ్యం, గ్రామీణాభివృద్ధిలో వాస్తవ సవాళ్లను పరిష్కరించేలా ఉండాలని మంత్రి చెప్పారు. ప్రభుత్వ పాలనలో వివిధ విభాగాలు, వ్యాపారం, సైన్స్, స్టార్టప్ లకు నేడు నైతిక మేథస్సు అవసరమని ఆయన అభిప్రాయపడ్డారు.

పిల్లలకు నైతిక విలువలు నేర్పాలి..

“భగవాన్ చెప్పినట్లుగా పిల్లలకు చిన్నప్పటి నుంచే నైతిక విలువలు నేర్పడం నా ధ్యేయం. మనుషుల్లో ఆయన దేవుడిని చూశారు. ప్రేమతో ప్రపంచాన్ని గెలిచారు. సేవతో ప్రజలకు దేవుడయ్యారు. భగవాన్ శ్రీ సత్యసాయి బాబా చూపిన మార్గాన్ని అందరూ ఆచరించాలి. కుల, మత, ప్రాంతీయ విభజనలు వద్దు. పేదలకు సాయం చేయాలి. సత్యం మాట్లాడండి. భగవాన్ శతజయంతి సందర్భంగా మనం ఆయనకు ఇచ్చే ఘన నివాళి ఇదే. భగవాన్ సత్యసాయి పేరుతో రూ.100 నాణేలు, పోస్టల్ స్టాంపులు విడుదల చేస్తున్నందుకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి ఏపీ ప్రజల తరపున, సత్యసాయి భక్తుల తరపున ధన్యవాదాలు తెలియజేస్తున్నా” అని మంత్రి నారా లోకేశ్ పేర్కొన్నారు.

# మూసీ ప్రక్షాళన, మెట్రో విస్తరణ..
# హైదరాబాద్‌కు కేంద్ర మంత్రి శుభవార్త

మొదటి పేజి తరువాయి

అందినట్లు ఆయన వెల్లడించారు. మంగళవారం హైదరాబాద్‌లో జరిగిన దక్షిణాది రాష్ట్రాల పట్టణాభివృద్ధి మంత్రులు, అధికారుల ప్రాంతీయ సదస్సులో ఆయన మాట్లాడారు. ఈ సమావేశానికి తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అనంతరం తెలంగాణ ఐటీ మంత్రి శ్రీధర్ బాబు, ఏపీ పురపాలక శాఖ మంత్రి నారాయణతో కలిసి ఖట్టర్ విలేకరులతో మాట్లాడారు. “మెట్రో విస్తరణ ప్రతిపాదనల సాధ్యాసాధ్యాలను పరిశీలిస్తున్నాం. ఏ లైన్లకు ఆమోదం తెలపాలనే దానిపై మార్చి నాటికి కేంద్రం నిర్ణయం తీసుకుంటుంది” అని ఖట్టర్ స్పష్టం చేశారు. ప్రస్తుతం ఎల్ అండ్ టీ భాగస్వామ్యంతో ఉన్న హైదరాబాద్ మెట్రో ప్రాజెక్టును రాష్ట్ర ప్రభుత్వం టేకోవర్ చేసేందుకు ప్రాథమికంగా అంగీకారానికి వచ్చిన నేపథ్యంలో, కేంద్ర ప్రభుత్వ భాగస్వామ్యంతో మెట్రోను విస్తరించడానికి తెలంగాణ ప్రభుత్వం సిద్ధంగా ఉందని ఆయన అన్నారు.

విశాఖ, విజయవాడ మెట్రోలు, అమరావతి అభివృద్ధి

ఆంధ్రప్రదేశ్‌లోని విశాఖపట్నం, విజయవాడ నగరాల్లో కూడా మెట్రో ప్రాజెక్టులకు డిమాండ్ ఉందని మనోహర్ లాల్ ఖట్టర్ తెలిపారు. ఆ ప్రతిపాదనలను కూడా పరిశీలించి తగిన నిర్ణయం తీసుకుంటామన్నారు. అమరావతిని ప్రధాన నగరంగా అభివృద్ధి చేసే ఆలోచన కూడా కేంద్రానికి ఉందని, ప్రస్తుత ప్రణాళికల ఆధారంగా అవసరమైన నిధులు అందిస్తామని హామీ ఇచ్చారు.

మూసీ ప్రక్షాళనకు కేంద్రం చేయూత

మూసీ రివర్‌ఫ్రంట్ అభివృద్ధికి తెలంగాణ ప్రభుత్వం సమర్పించిన ప్రతిపాదనలపైనా ఖట్టర్ మాట్లాడారు. “మొదటి దశలో 9 కిలోమీటర్ల మేర రివర్‌ఫ్రంట్ అభివృద్ధి చేస్తాం. నీటి నాణ్యతను పర్యవేక్షించేందుకు ప్రతి 5 కిలోమీటర్లకు ఒక మురుగునీటి శుద్ధి కేంద్రం (ఎస్‌టీపీ) ఏర్పాటుకు ఆమోదం తెలిపాం. మూసీ ప్రక్షాళనకు అమృత్ పథకం, అర్బన్ ఛాలెంజ్ ఫండ్ (యూసీఎఫ్) ద్వారా నిధులు సమకూరుస్తాం” అని వివరించారు. ఇదే సమయంలో, పట్టణాభివృద్ధికి కేటాయించిన నిధులను రాష్ట్రాలు సక్రమంగా ఎందుకు వినియోగించుకోవడం లేదని అధికారులను ప్రశ్నించారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ, మూసీ నది నీటి నాణ్యతను పరీక్షించేందుకు ఒక టెస్టింగ్ ల్యాబొరేటరీకి ఆమోదం లభించిందని, హైదరాబాద్ మెట్రోకు 50:50 వాటా పద్ధతిపై చర్చలు జరిగాయని ధ్రువీకరించారు.

# ఏపీకి పెట్టుబడుల వెల్లువెత్తిస్తున్న 42 ఏళ్ల స్టాన్ ఫోర్డ్ పట్టభద్రుడు అంటూ రాయిటర్స్ కథనం... నారా లోకేశ్ స్పందన

మొదటి పేజి తరువాయి

120 బిలియన్ డాలర్ల (సుమారు రూ.10 లక్షల కోట్లు) భారీ పెట్టుబడులను ఆకర్షించడం తమ ప్రభుత్వ పనితీరుకు నిదర్శనమని ఆయన అన్నారు. వ్యాపార నిర్వహణలో వేగం, పారదర్శకత, సాహసోపేతమైన సంస్క రణల ఎజెండాపై తమ ప్రభుత్వం స్థిరంగా దృష్టి సారించడం వల్లే ఇది సాధ్యమైందని లోకేశ్ వివరించారు. ఈ విజయాల ఫలితంగా సుపరిపాలన, ఆర్థిక పునరుజ్జీవం లో ఆంధ్రప్రదేశ్ దేశానికే ఒక ఆదర్శ నమూనాగా నిలుస్తోందని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

**రాయిటర్స్ కథనం ఇదే...**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం పెట్టుబడులకు స్వర్గధామంగా మారుతోంది. కేవలం 16 నెలల వ్యవధిలో ఏకంగా 120 బిలియన్ డాలర్ల (సుమారు రూ.10 లక్షల కోట్లు) పెట్టుబడుల ఒప్పందాలను సాధించి దేశవ్యాప్తంగా అందరి దృష్టిని ఆకర్షిస్తోంది. స్టాన్‌ఫోర్డ్ యూనివర్సిటీలో ఎంబీఏ పూర్తి చేసిన 42 ఏళ్ల నారా లోకేశ్, రాష్ట్రానికి పెట్టుబడులను ఆకర్షించడంలో కీలక శక్తిగా నిలుస్తున్నారు. ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వంలో తమ పార్టీకున్న పలుకుబడిని ఉపయోగించుకుంటూ, అధికారిక జాప్యాన్ని అధిగమించి, బిలియన్ డాలర్ల ప్రాజెక్టులకు సైతం వేగంగా అనుమతులు సాధిస్తున్నారు. ఆయన తండ్రి చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉండటం, కేంద్రంలో



తెలుగుదేశం పార్టీ కీలక భాగస్వామిగా ఉండటం రాష్ట్రానికి ఎంతో కలిసి వస్తోందని విశ్లేషకులు భావిస్తున్నారు. ఈ వ్యూహం అద్భుతమైన ఫలితాలనిస్తోంది. టెక్ దిగ్గజం గూగుల్, భారతదేశంలోనే తన అతిపెద్ద పెట్టుబడిగా 15 బిలియన్ డాలర్లతో ఏపీలో డేటా సెంటర్‌ను ఏర్పాటు చేస్తోంది. అదేవిధంగా, ఉక్కు దిగ్గజం ఆర్సెలర్ మిట్టల్ నిప్పాన్ స్టీల్ దాదాపు 17 బిలియన్ డాలర్ల పెట్టుబడితో భారీ స్టీల్ ప్లాంట్‌ను నెలకొల్పేందుకు ముందుకొచ్చింది. అదానీ గ్రూప్ సైతం ఇప్పటికే రాష్ట్రంలో 5 బిలియన్ డాలర్లు పెట్టుబడి పెట్టగా, రాబోయే పదేళ్లలో మరో 12 బిలియన్ డాలర్లను పోర్టులు, సిమెంట్, డేటా సెంటర్లు, ఇంధన రంగాల్లో పెట్టుబడిగా పెట్టనున్నట్లు ప్రకటించింది. “మీ ‘స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్’ నినాదం కేవలం మాటలకే పరిమితం కాలేదు. మాలాంటి పెట్టుబడిదారులకు అది ప్రత్యక్ష అనుభవం” అని అదానీ గ్రూప్ అధినేత కరణ్ అదానీ స్వయంగా ప్రశంసించడం విశేషం. భారత్‌లో డేటా సెంటర్ కోసం గూగుల్ స్థలాన్ని అన్వేషిస్తోందని తెలియగానే లోకేశ్, ఆయన యువ అధికారుల బృందం రంగంలోకి దిగింది. పన్ను విధానాలు, డేటా భద్రత వంటి అంశాలపై గూగుల్ లేవనెత్తిన సందేహాలను కేంద్ర ప్రభుత్వ పెద్దలతో చర్చించి, స్పష్టమైన హామీలు ఇప్పించారు. దీంతో నెలల వ్యవధిలోనే గూగుల్ ఒప్పందం ఖరారైంది. అదేవిధంగా, ఆర్సెలర్ మిట్టల్ స్టీల్ ప్లాంట్ కోసం పొరుగు రాష్ట్రం నుంచి ముడి ఖనిజాన్ని తరలించేందుకు అవసరమైన 200 కిలోమీటర్ల స్లర్రీ పైప్‌లైన్‌కు ప్రధాని మోదీ నుంచి తక్షణమే అనుమతులు సాధించారు. “కేంద్ర ప్రభుత్వంలో మాకు బలమైన గొంతు ఉంది. దానివల్లే వేగంగా పనులు జరుగుతున్నాయి” అని లోకేశ్ చెబుతున్నారు. ఈ దూకుడుతో 2029 నాటికి రాష్ట్రానికి 1 ట్రిలియన్ డాలర్ల పెట్టుబడులను సాధించడమే లక్ష్యంగా పెట్టుకున్నట్లు ఆయన తెలిపారు. అయితే, ఏపీ దూకుడుపై భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. పొరుగున ఉన్న కర్ణాటక, గూగుల్ డేటా సెంటర్‌ను తాము కోల్పోవడానికి కారణం ఏపీ ప్రభుత్వం విద్యుత్, నీరు, భూమి వంటివాటిపై భారీ రాయితీలు ఇవ్వడమేనని ఆరోపించింది. దీనిపై లోకేశ్ తనదైన శైలిలో స్పందిస్తూ, “ఆంధ్రా భోజనం కారంగా ఉంటుందంటారు. మా పెట్టుబడులు కూడా అలాగే ఉన్నట్లున్నాయి. కొందరు పొరుగువారికి ఆ సెగ అప్పుడే తగులుతోంది!” అని ఎక్స్‌లో పోస్ట్ చేశారు. ఈ మేరకు రాయిటర్స్ తన కథనంలో ఈ వివరాలను వెల్లడించింది.

# జీహెచ్ఎంసీ ఎన్నికలకు సిద్ధం: జనసేన

మొదటి పేజి తరువాయి

కూకట్‌పల్లి నియోజకవర్గానికి చెందిన ముఖ్య నాయకులు, కార్యకర్తలతో కేపీహెచ్‌బీలో నిర్వహించిన సమావేశంలో ఆయన ఈ విషయాన్ని వెల్లడించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జనసేన రాష్ట్ర ఇన్‌చార్జి నేమూరి శంకర్‌గౌడ్ మాట్లాడుతూ, పార్టీని క్షేత్రస్థాయిలో బలోపేతం చేయడంపై నాయకులు దృష్టి సారించాలన్నారు. కార్యకర్తల సమీకరణ ద్వారా పార్టీని ప్రజల్లోకి మరింతగా తీసుకెళ్లాలని ఆయన సూచించారు. జీహెచ్ఎంసీ ఎన్నికలను ఎదుర్కొనేందుకు ఇప్పటి నుంచే సమాయత్తం కావాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో జనసేన నియోజకవర్గ ఇన్‌చార్జి ప్రేమ్‌కుమార్, వీర మహిళ చైర్మన్ కావ్య, ప్రధాన కార్యదర్శి దామోదర్‌రెడ్డితో పాటు పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# వైసీపీ నేత చెవిరెడ్డికి సర్కార్ బిగ్ షాక్..!

మొదటి పేజి తరువాయి

వైసీపీ కీలక నేతల పాత్రను నిరూపించడంలో విఫలమైందన్న ఆరోపణల నేపథ్యంలో ఇవాళ ప్రభుత్వం సంచలన నిర్ణయం తీసుకుంది. దీంతో ఈ కేసులో ముడుపులు తీసుకున్నట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న వైసీపీ నేత చెవిరెడ్డి భాస్కర్ రెడ్డికి ఎదురుదెబ్బ తగిలింది. వైసీపీ హయాంలో జరిగిన మద్యం కుంభకోణంపై దర్యాప్తు జరుపుతున్న సిట్ అధికారులు ఇప్పటికే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డితో పాటు పలువురు నిందితుల్ని అరెస్టు చేసి రిమాండ్ కు పంపారు. ఈ కేసులో చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి మద్యం సంస్థల నుంచి అందుకున్న ముడుపులతో భారీగా ఆస్తులు కొనుగోలు చేసినట్లు అధికారులు గుర్తించారు. దీంతో ఆయన ఆస్తుల జప్తుకు ప్రభు త్వం అనుమతి కోరారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వం సిట్ కు చెవిరెడ్డి ఆస్తుల జప్తుకు అనుమతి ఇస్తూ ఉత్త ర్వులు జారీ చేసింది. మద్యం స్కామ్‌లో ఇప్పటికే ఇతర నిందితుల ఆస్తుల జప్తు ప్రక్రియ కొన సాగుతోంది. ఇదే క్రమంలో చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి కుటుంబ ఆస్తుల జప్తుకు రాష్ట్ర ప్రభుత్వం అనుమతి ఇచ్చి ంది. చెవిరెడ్డి కుటుంబం అక్రమంగా భారీగా ఆస్తులు కూడబెట్టినట్లు సిట్ గుర్తించింది. మద్యం కమీషన్ల ద్వారా చెవిరెడ్డి కుటుంబం భారీగా ఆస్తులు కూడబెట్టినట్లు అధికారులు ఆరోపిస్తున్నారు. అప్పటి సీఎం జగన్ కు సన్నిహితుడిగా పేరున్న చెవిరెడ్డి భాస్కర్ రెడ్డిని ఈ కేసులో సిట్ ఏ38గా చేర్చింది. మద్యం స్కాం ద్వారా లభిం చిన డబ్బును గత ఎన్నికల్లో వైసీపీ అభ్యర్థులకు పంచారనే ఆరోపణలు కూడా చెవిరెడ్డిపై ఉన్నాయి. ఈ నేపథ్యంలో ఆయన అస్తులు అటాచ్ మెంట్ చేసేందుకు ప్రభుత్వం అనుమతి ఇచ్చింది. ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు సిట్ అధికారులు త్వరలోనే చెవిరెడ్డికి చెందిన 65 కోట్లకు పైగా విలువైన ఆస్తుల్ని అటాచ్ చేసేందుకు రంగం సిద్ధం చేస్తున్నట్లు తెలుస్తోంది. అదే జరిగితే చెవిరెడ్డి కుటుంబానికి భారీ ఎదురుదెబ్బ తగిలినట్లే భావించాలి.

## అమరావతి కేంద్రంగా సంచలన నిర్ణయం, ముహూర్తం ఫిక్స్..!!

మొదటి పేజి తరువాయి

ఏపీ రాజధానిగా అమరావతిని పార్లమెంట్‌లో చట్టం చేసేలా చూడాలని అమరావతి రాజధాని రైతుల ఐక్య కార్యాచరణ సమితి ప్రభుత్వాన్ని కోరింది. దీని పైన సీఆర్డీఏ ఢిల్లీ కేంద్రంగా తమ ప్రయత్నాలను వివరించింది. డిసెంబర్‌లో అమరావతి బిల్లు పార్లమెంట్ కు వచ్చే అవకాశం ఉందని సూచన ప్రాయంగా అధికారులు వెల్లడించారు. అమరావతి రైతులు సీఆర్డీఏ ఎదుట కీలక అంశాలను ప్రస్తావించారు. తమకు రిటర్నబుల్ ప్లాట్ల కేటాయింపులతో పాటుగా హామీల అమలు పైన చర్చించారు. తమ సమస్యలు పట్టించుకోవాలని డిమాండ్ చేసారు. ఇదే సమయంలో అలాగే రాజధానిని గుర్తిస్తూ గెజిట్ ఇచ్చే అంశం ఇంతకాలం ఎందుకు పెండింగ్లో ఉందని రైతులు అడిగారు. దీనికి కమిషనర్ స్పందిస్తూ ఇప్పటి వరకూ దేశంలో ఏ రాజధానికి గెజిట్ లేదని అమరావతికి అవసరం ఏముందని అన్నారు. హైదరాబాద్ నగరానికి కూడా గెజిట్ లేదని చెప్పారు. దీనిపై రైతులు మాట్లాడుతూ విభజన చట్టంలోనే హైదరాబాద్ పది సంవత్సరాలు రాజధానిగా ఉంటుందని పేర్కొన్నారని, అందువల్లే గెజిట్ అని అడిగామని తెలిపారు. ఇదే అంశంపై తాము కేంద్ర హోం మంత్రిత్వ శాఖ దృష్టికి తీసుకెళితే గెజిట్ ఇచ్చేందుకు అంగీకరించారని, అయితే న్యాయ విభాగం అధికారులు కొన్ని అభ్యంతరాలు లేవనెత్తారని వెల్లడించారు. కాగా, వాటిని కూడా క్లియర్ చేస్తున్నామని, డిసెంబర్లో జరిగే పార్లమెంటు సమావేశాల్లో అమరావతికి సంబంధించిన బిల్లు పెట్టే అవకాశం ఉందని కమిషనర్ రైతులకు తెలిపారు. గ్రామాల్లో నుండి రోడ్లు వేసేందుకు తీసుకున్న ప్లానులో కొన్నిచోట్ల కొద్దిస్థలాన్ని వదిలేస్తున్నారని తెలిపారు. వాటిని దుకాణాలు నిర్మించుకుని వినియోగించుకునేలా ప్లాను చేస్తున్నామని కమిషనర్ రైతులకు తెలిపారు. ప్రస్తుతం రైతులకు ఇచ్చిన ప్లాట్లకు సంబంధించి సరిహద్దు రాళ్లు కనిపించడం లేదని, ఆందోళనలో ఉన్నారని రైతులు తెలపగా పనులు జరుగుతున్న నేపథ్యంలో పగ్‌మార్కు చూపిస్తామని అక్కడ నుండి డెవలపర్ అభివృద్ధి చేసిన తరువాత రైతులకు ఇచ్చే సమయంలో రాళ్లు వేసి ఇస్తామని కమిషనర్ అన్నారు. ఇప్పుడు సరిహద్దు రాళ్లు పెట్టినా మెరకతోలాల్సి ఉంటుందని, అనంతరం కనిపించకుండా పోయే అవకాశం ఉన్న నేపథ్యంలో లేఅవుట్లు అభివృద్ధి తరువాత సరిహద్దు రాళ్లను పెట్టి ఇస్తామని కమిషనర్ వివరించారు. దీంతో.. ఎప్పటి లోగా పార్లమెంట్ లో అమరావతికి చట్టబద్ధత బిల్లు ఆమోదం పొందుతుందనేది ఇప్పుడు ఆసక్తి కరంగా మారుతోంది.

# రైతుల బ్యాంకు ఖాతాల్లోకి రూ.3,200 కోట్లు

మొదటి పేజి తరువాయి

రైతుల బ్యాంకు ఖాతాల్లోకి నేరుగా రూ.3,200 కోట్లు జమ అయ్యాయి.కడప జిల్లా కమలాపురం నియోజకవర్గంలోని పెండ్లిమర్రిలో పర్యటించిన సీఎం చంద్రబాబు, తొలుత ‘మన గ్రోమోర్’ ఎరువుల కేంద్రాన్ని సందర్శించారు. అక్కడ స్థానిక రైతులతో కాసేపు ముచ్చటించి, వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఏర్పాటు చేసిన సభ నుంచి నిధులను విడుదల చేశారు. ఈ పథకం కింద అర్హులైన ప్రతి రైతు ఖాతాలో రూ.7 వేల చొప్పున జమ అయినట్లు అధికారులు తెలిపారు. ఇదే సమయంలో, ఈ పథకంలోని కేంద్ర ప్రభుత్వ వాటా అయిన పీఎం కిసాన్ సమ్మాన్ నిధి నిధులను ప్రధాని నరేంద్ర మోదీ తమిళనాడులోని కోయంబత్తూర్ నుంచి విడుదల చేశారు. రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు సంయుక్తంగా అందిస్తున్న ఈ ఆర్థిక సహాయం రైతులకు పెట్టుబడి ఖర్చులకు అండగా నిలుస్తుందని ప్రభుత్వం పేర్కొంది.

# ‘వోకల్ ఫర్ లోకల్’ మంత్రం..
# పుట్టపర్తి వేదికగా ప్రధాని మోదీ కీలక పిలుపు



మొదటి పేజి తరువాయి

శ్రీ సత్యసాయి శతజయంతి ఉత్సవాల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ చారిత్రక సందర్భాన్ని పురస్కరించుకుని ముఖ్యమంత్రి చంద్రబాబుతో కలిసి రూ.100 స్మారక నాణేన్ని, ప్రత్యేక తపాలా బిళ్లను ఆవిష్కరించారు. హిల్ వ్యూ స్టేడియంలో ఏర్పాటు చేసిన సభలో మోదీ మాట్లాడుతూ.. సత్యసాయి బాబా జీవితం ‘వసుధైవ కుటుంబం’ అనే భారతీయ భావనకు నిలువుటద్దమని కొనియాడారు. “లవ్ ఆల్, సర్వ్ ఆల్” అనే ఆయన సందేశం అజరామరమని, బాబా భౌతికంగా మన మధ్య లేకపోయినా ఆయన స్థాపించిన సంస్థలు మానవ సేవే మాధవ సేవ స్ఫూర్తితో సేవలను కొనసాగిస్తున్నాయని ప్రశంసించారు. భుజ్ భూకంపం వంటి విపత్తుల సమయంలో సత్యసాయి సేవాదళ్ అందించిన సేవలను ఆయన గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా శ్రీ సత్యసాయి ట్రస్టు ఆధ్వర్యంలో 100 గిర్ జాతి ఆవులను పేద కుటుంబాలకు ప్రధాని తన చేతుల మీదుగా అందజేశారు. ప్రభుత్వం అమలు చేస్తున్న ‘రాష్ట్రీయ గోకుల్ మిషన్’ ద్వారా పేదల జీవితాల్లో మార్పు తెస్తున్నామని వివరించారు. దేశం ‘వికసిత్ భారత్’ లక్ష్యంతో ముందుకు సాగుతోందని, దీనికి ప్రజా భాగస్వామ్యం అత్యంత కీలకమని ప్రధాని మోదీ పిలుపునిచ్చారు. ప్రతి ఒక్కరూ ‘వోకల్ ఫర్ లోకల్’ మంత్రాన్ని స్వీకరించి, స్థానిక ఉత్పత్తులను ప్రోత్సహించాలని కోరారు. తద్వారా స్థానిక ఆర్థిక వ్యవస్థలు బలపడి ‘ఆత్మనిర్భర్ భారత్’ సాకారమవుతుందని పేర్కొన్నారు. సత్యసాయి బాబా ప్రేరణతో కరుణ, శాంతి మార్గంలో పయనిస్తూ దేశాభివృద్ధికి పాటుపడాలని సూచించారు.

# ఇందిరమ్మ చీరల పంపిణీ కోసం
# నియోజకవర్గానికి ఒక ప్రత్యేక అధికారి: సీఎం

మొదటి పేజి తరువాయి

కాన్ఫరెన్స్ నిర్వ హించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ఇందిరమ్మ చీరల పంపిణీ ప్రక్రియకు సంబంధించి ప్రతీ నియోజకవర్గానికి ఒక ప్రత్యేక అధికారిని నియమించాలని, నియోజకవర్గాల్లోని అన్ని మండల కేంద్రాల్లో విడతల వారీగా ప్రజా ప్రతినిధుల ఆధ్వర్యంలో ఇందిరమ్మ చీరల పంపిణీ చేపట్టాలని ఆదేశించారు. పూర్తి వివరాలతో ప్రతీ మహిళకు ఇందిరమ్మ చీరలు అందేలా అధికారులు పారదర్శకంగా వ్యవహరించాలన్నారు. ఒక పండగ వాతావరణంలో ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమం చేపట్టాలని సూచించారు. ఇందిరమ్మ క్యాంటీన్లు, శిల్పారామంలో 3 ఎకరాల్లో ఇందిరా మహిళా శక్తి బజార్ ఏర్పాటు చేశామని ఆన్ లైన్ మార్కెట్ కోసం అమెజాన్ తో సంప్రదింపులు చేస్తున్నామని తెలిపారు. జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో మహిళలు తయారు చేసిన ఉత్పత్తులకు గుర్తింపు తెచ్చే ప్రయత్నం చేస్తున్నామన్నారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు వెళుతోందన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో బుధవారం నుంచి డిసెంబర్ 9 వరకు ఇందిరమ్మ చీరల పంపిణీ ఉంటుందని, మార్చి 1 నుంచి 8 వరకు పట్టణ ప్రాంతాల్లో ఇందిరమ్మ చీరల పంపిణీ ఉంటుందన్నారు.

# ‘ఉదండాపూర్’పై కేబినెట్‌లో చర్చించాలి..
# సీఎంకు ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి కీలక రిక్వెస్ట్

మొదటి పేజి తరువాయి

గతంలో ప్రకటించాం. కొంత మంది ఇళ్ల నిర్మాణానికి పునాదులు వేసుకున్నారు. వారి వివరాలు ఇందిరమ్మ యాప్ లో అప్ లోడ్ కాకపోవడంతో బిల్లులు ఆగిపోయాయి. ఈ విషయం పై కలెక్టర్ ద్వారా ప్రభుత్వానికి నివేదికను పంపించామని.. సాంకేతికపరమైన సమస్యలను పరిష్కరించి బిల్లులను మంజూరు చేయాలని ఎమ్మెల్యే విజ్ఞప్తి చేశారు. తన తాత దేశ్ముఖ పేరిట రాజపూర్ మండలం ఖానాపూర్ గ్రామంలో ఉన్న భూములను రైతులకు ఇచ్చి న్యాయం చేయాలని అక్కడే ఉన్న రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి విజ్ఞప్తి చేశారు. ఈ అంశాలపై సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి పొంగులేటి, ప్రభుత్వ ప్రధాన సలహాదారు వేం నరేందర్ రెడ్డి సానుకూలంగా స్పందించారు అని ఎమ్మెల్యే తెలిపారు.

ప్రాధాన్యత సంతరించుకున్న భేటీ:

మొదటి నుం పలు వివాదాస్పదమైన వ్యాఖ్యానాలు చేస్తూ అధిష్టానాన్ని ఇరకాటంలో పెడుతూ వచ్చిన జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి సీఎం రేవంత్ రెడ్డి, రెవెన్యూ శాఖ మంత్రి పొం గులేటి శ్రీనివాస్ రెడ్డిని కలవడం ప్రాధాన్యతను సంతరించుకుంది. ఏవైనా సమస్యలు ఉంటే అంతర్గతంగా మాట్లాడి పరిష్కరించుకోవాలి కానీ.. పార్టీకి నష్టం కలి గించేలా వ్యవహరించవద్దని ఎమ్మెల్యేకు సీఎం రేవంత్ రెడ్డి సూచనలు చేసినట్లు సమాచారం. రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని టార్గెట్ గా చేసుకొని పలు సందర్భాలలో ఎమ్మెల్యే వ్యాఖ్యానించిన విషయం పాఠకులకు, రాజకీయ నాయకులు కార్యకర్తలకు తెలిసిందే. ఈ తరుణంలోనే ముఖ్యమంత్రితో ఎమ్మెల్యే భేటీ అవ్వడం గమనార్హం.

# భారత్, అమెరికా మధ్య వాణిజ్య ఒప్పందంపై
# త్వరలో శుభవార్త: కేంద్ర మంత్రి పీయూష్ గోయల్

మొదటి పేజి తరువాయి

పీయూష్ గోయల్ సూచనప్రాయంగా వెల్లడించారు. ఇండో-అమెరికన్ చాంబర్ ఆఫ్ కామర్స్ నిర్వహించిన ఆర్థిక సదస్సులో ఆయన ఈ కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ ఒప్పందంలో భారత రైతులు, మత్స్యకారులు, చిన్న పరిశ్రమల ప్రయోజనాలకు ప్రాధాన్యం ఇస్తామని గోయల్ స్పష్టం చేశారు. “మన దేశ ప్రయోజనాలను కాపాడుకోవాలి. రెండు దేశాలకు ఆమోదయోగ్యమైన, సమానమైన పరిష్కారం లభించినప్పుడు మెరుగైన ఫలితాలు వస్తాయి. అప్పుడు మీరు శుభవార్త వింటారు” అని ఆయన వివరించారు. ఇరు దేశాల మధ్య ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందంపై ఇప్పటికే ఆరు రౌండ్ల చర్చలు పూర్తయ్యాయని గోయల్ తెలిపారు. రెండు దేశాల మధ్య సంబంధాల్లో ఎలాంటి ఇబ్బందులు లేవని, అమెరికా నుంచి ఎల్పీజీ దిగుమతి వంటి దీర్ఘకాలిక ఒప్పందాలు భాగస్వామ్యాన్ని బలోపేతం చేస్తున్నాయని అన్నారు. ఈ స్నేహం శాశ్వతంగా నిలుస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ వాణిజ్య ఒప్పందం ద్వారా 2030 నాటికి ద్వైపాక్షిక వాణిజ్యాన్ని ప్రస్తుత 191 బిలియన్ డాలర్ల నుంచి 500 బిలియన్ డాలర్లకు పెంచాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. అమెరికా నుంచి బాదం, పిస్తా, యాపిల్స్ వంటి ఉత్పత్తులకు భారత మార్కెట్లో ప్రవేశం కల్పించాలని ఆ దేశం కోరుతోంది. కాగా, 2024-25 ఆర్థిక సంవత్సరంలో అమెరికా వరుసగా నాలుగోసారి భారత్‌కు అతిపెద్ద వాణిజ్య భాగస్వామిగా నిలిచిన విషయం తెలిసిందే.

## ఆత్మాహుతి దాడి అమరత్వం కాదు,
# ఘోర పాపం: అసదుద్దీన్ ఒవైసీ

### ఢిల్లీ పేలుళ్ల నిందితుడి వీడియోపై స్పందించిన అసదుద్దీన్ ఒవైసీ
### ఇస్లాంలో ఆత్మాహుతి, అమాయకుల హత్య నిషిద్ధమని స్పష్టీకరణ
### కొత్త ఉగ్రవాద ముఠాపై కేంద్ర ప్రభుత్వ వైఫల్యాన్ని ప్రశ్నించిన ఒవైసీ



ఆత్మాహుతి దాడిని “అమరత్వం”గా అభివర్ణిస్తూ ఢిల్లీ పేలుళ్ల నిందితుడు ఉమర్ ఉన్-నబీ చేసిన వ్యాఖ్యలను ఎంఐఎం అధినేత, హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ తీవ్రంగా ఖండించారు. ఇస్లాంలో ఆత్మాహుతి (ఆత్మహత్య) ‘హరామ్’ (నిషిద్ధం) అని, అమాయకులను చంపడం ఘోరమైన పాపమని ఆయన స్పష్టం చేశారు. ఇది ఉగ్రవాదమే తప్ప మరేమీ కాదని తేల్చి చెప్పారు. ఈ మేరకు ఒవైసీ ‘ఎక్స్’ వేదికగా స్పందించారు. “ఢిల్లీ పేలుళ్ల నిందితుడు ఉమర్ నబీ ఆత్మాహుతి దాడిని సమర్థిస్తున్న పాత వీడియో ఒకటి ప్రచారంలో ఉంది. ఇస్లాంలో ఆత్మహత్య నిషిద్ధం, అమాయకులను చంపడం మహా పాపం. ఇవి దేశ చట్టాలకు కూడా విరుద్ధం. దీన్ని తప్పుగా అర్థం చేసుకోవడానికి ఏమీ లేదు. ఇది కచ్చితంగా ఉగ్రవాదమే” అని పేర్కొన్నారు. అదే సమయంలో, దేశ రాజధాని సమీపంలో భారీగా పేలుడు పదార్థాలు దొరకడం, కొత్త ఉగ్రవాద ముఠా వెలుగు చూడటంపై ఒవైసీ కేంద్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. “గత ఆరు నెలల్లో కశ్మీర్‌లో స్థానికంగా ఎవరూ ఉగ్రవాద సంస్థల్లో చేరలేదని కేంద్ర హోంమంత్రి అమిత్ షా పార్లమెంటుకు హామీ ఇచ్చారు. మరి ఈ ముఠా ఎక్కడి నుంచి వచ్చింది? ఈ వైఫల్యానికి ఎవరు బాధ్యత వహిస్తారు?” అని నిలదీశారు. ఇటీవల వైరల్ అయిన వీడియోలో, వృత్తిరీత్యా డాక్టర్ అయిన ఉమర్, ఆత్మాహుతి దాడిని ‘షహీద్ ఆపరేషన్’ (అమరవీరుల చర్య)గా అభివర్ణించాడు. అయితే, అతని వాదనను పలువురు ముస్లిం ప్రము ఖులు కూడా ఖండిస్తున్నారు. జమ్మూకశ్మీర్ విద్యార్థి సంఘం జాతీయ కన్వీనర్ నాసిర్ ఖుహెమీ మాట్లా డుతూ.. “ఇస్లాంలో ఆత్మహత్యే హరామ్ అయినప్పుడు, ఆత్మాహుతి దాడి అంతకంటే పెద్ద పాపం. ఇస్లామిక్ బోధనలు ఎట్టి పరిస్థితుల్లోనూ పౌరులను లక్ష్యంగా చేసుకోవడానికి అనుమతించవు” అని స్పష్టం చేశారు.

# హైదరాబాద్లో పెరుగుతున్న విడాకుల కేసులు!




**(నేటి శుభోదయ):** యువత చిన్న సమస్యలు, గొడవలకే విడాకులు తీసుకుంటోంది. ఈ కల్చర్ హైదరాబాద్లో పెరుగుతోంది. ఫ్యామిలీ కోర్టుల్లో ప్రతినెలా సుమారు 250 విడాకుల కేసులు నమోదవడం ఆందోళన కలిగిస్తోంది. 25 - 35 ఏళ్ల మధ్య ఉన్న జంటలు చిన్న కారణాలకే డివోర్స్ తీసుకుంటున్నట్లు సమాచారం. యువ జంటలు సహనం, సర్దుబాటు, కమ్యూనికేషన్కు ప్రాధాన్యత ఇచ్చి చిన్న సమస్యలకే కోర్టు మెట్లెక్కకుండా వివాహ బంధాన్ని కాపాడుకోవాలని నిపుణులు కోరుతున్నారు.

## విజయవాడ నుండి కూనవరం రేఖ పల్లి కి నిలిపివేసిన

# ఆర్టీసీ బస్సు సర్వీసు పునరుద్ధరించాలి



కూనవరం : నవంబర్ 19: (నేటి శుభోదయం ) కూనవరం వి ఆర్ పురం ఎటపాక మండలాల ప్రజలకు విజయవాడ నుండి కూనవరం రేఖ పల్లి వరకు బస్సు సర్వీసు లేక ప్రయాణికులు అనేక ఇబ్బందులకు పడుతున్నారు గతంలో ఇదే సమస్య మీద విజయవాడ ఆర్టీసీ ఉన్నతాధికారి వారికి సమస్య వినతిపత్రం ఇచ్చి వివరించడం జరిగినది. వారు సూపర్ లగ్జరీ సర్వీసు ఒకటి ఏర్పాటు చేసినారు ఈ సర్వీసు ఆరు నెలల పాటు తిరిగి అధికారులు నిలిపివేసినారు దీని వలన రైతు సోదరులు విద్యార్థులు వ్యాపారస్తులు సామాన్య ప్రజలు విజయవాడ గుంటూరు వెళ్ళే రావాలంటే అష్ట కష్టాలు పడి వెళ్లి వచ్చే పరిస్థితి ఉన్నది విజయవాడ రేఖపల్లి సర్వీసు ఒక వారం నుండి విజయవాడ ఆర్టీసీ అధికారులు నిలిపివేసినారు ఈ యొక్క సమస్య గురించి కూనవరం, వి ఆర్ పురం మండలాల తెలుగుదేశం నాయకులు ఎమ్మెల్యే మిరియాల శిరీష దేవి నీ ఈ సమస్య గురించి వివరించారు ఎమ్మెల్యే వెంటనే స్పందించి ఆర్టీసీ ఉన్నత అధికారులతో చరవాణిలో మాట్లాడి విజయవాడ నుండి కూనవరం రేఖపల్లి వరకు ఉదయం ఒక బస్ సర్వీస్ రాత్రి 8 గంటలకు ఒక సర్వీస్ ఈ యొక్క ప్రాంతానికి ఎక్స్ప్రెస్ సర్వీస్ రెండు ఏర్పాటు చేయాలని వారు మాట్లాడి వారి ఏపీ ఎస్ ఆర్ టి సి ఎండి కి లెటర్ రూపంలో ఇవ్వడం జరిగింది, విజయవాడ కూనవరం రేఖపల్లి సర్వీసు నిలిచిపోయిన వెంటనే వి ఆర్ పురం మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు బొర్ర నరేష్ కుమార్ సత్తిబాబు ముత్యాల రామారావు బొర్ర నరసింహారావు ఈ యొక్క వినతి పత్రం మంగళవారం తీసుకువచ్చి విజయవాడ డిపో మేనేజర్నీ కూనవరం ఎం వి.వి రాజు బుధవారం మర్యాదపూర్వ కలిసి వినతి పత్రం ఇచ్చి ఈ సమస్య గురించి వారికి వివరించడం జరిగినది..

## అమరవీరుల సంస్మరణ సభలో

## కళాకారులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలి: ఐ.వి




కూనవరం : నవంబర్ 19: (నేటి శుభోదయం ) : చింతూరు, ఈనెల 24వ తేదీన చింతూరు డివిజన్ కేంద్రంలో జరిగే అమరవీరుల సంస్మరణ బహిరంగ సభకు, ప్రజా కళాకారులు పెద్ద సంఖ్యలో పాల్గొని, కళారూపాలు ప్రదర్శించాలని ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి ఐ.వి. పిలుపునిచ్చారు. బుధవారం



చింతూరులోని ప్రజానాట్యమండలి కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు సోడె దుర్గారావు అధ్యక్షతన జరిగిన, జిల్లా కమిటీ సమావేశంలో ఐ.వి. పాల్గొని మాట్లాడుతూ, ఏజెన్సీ ప్రాంతమైన ఈ అటవీ ప్రాంతంలో నివసిస్తున్న ప్రజల హక్కుల కోసం, వారి సంస్కృతి సంప్రదాయాల రక్షణ కోసం, ఈ ప్రాంతాల అభివృద్ధి కోసం తమ జీవితాలను త్యాగం చేసిన, అమరవీరులను స్మరించుకోవడానికి జరుగుతున్న "అమరవీరుల సంస్మరణ సభ"కు ప్రజానాట్యమండలి కళాకారులు, గిరిజన సంస్కృతి సంప్రదాయాలకు సంబంధించిన కళాకారులు అందరూ పెద్ద ఎత్తున పాల్గొని, తమ కళారూపాలతోటి అమరవీరులకు నివాళులర్పించాలని, ఆయన పిలుపునిచ్చారు. 24వ తేదీన రేలా, డోలుకొయ్యలు, డప్పులు, సంప్రదాయం నృత్యాలు, దింసా, డీజే డాన్సులు, వివిధ కళారూపాలతోటి కళాకారుల ప్రదర్శన నిర్వహించటం ద్వారా అమరవీరులకు ఘనమైన నివాళులర్పిస్తామని ఈ సమావేశంలో పాల్గొన్న పి.ఎన్.ఎం. జిల్లా కమిటీ సభ్యులు తెలియజేయడం జరిగింది. ఇంకా ఈ కార్యక్రమంలో పిఎన్ఎం జిల్లా నాయకులు సిహెచ్ సుబ్బారావు, కారం కన్నారావు, పట్రా రమేష్, కొరసా రవి, మోసం హరీష్, చిలకం పవన్ కుమార్, సున్నం నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వం ఎన్నికల హామీలు అమలు చేయాలి:టీఎస్ యుటీఎఫ్.

### -ఘనంగా టీఎస్ యుటిఎఫ్ 12వ మండల మహాసభలు.




ఏన్కూర్ ,నవంబర్ 19,( నేటి శుభోదయం):: కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు పెండింగ్ లో ఉన్న ఉపాధ్యాయ,ఉద్యోగుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని, బకాయిపడిన ఐదు డిఏలను,పిఆర్సీ నివేదికను తెప్పించుకుని వెంటనే అమలు చేయాలని టీఎస్ యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి పారుపల్లి నాగేశ్వరరావు,బానోతు రాందాస్ లు డిమాండ్ చేశారు.ఏన్కూర్ స్థానిక మండల కేంద్రంలోని రైతు వేదిక (కూరపాటి పాండురంగయ్య ప్రాంగణంలో)మండల మహాసభలను బుధవారం



ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ....... 2010 ఆగస్టు 23 ముందు నియామకం పొందిన ఇన్ సర్వీస్ ఉపాధ్యాయులకు టెట్ నుండి మినహాయింపు ఇవ్వాలని,నూతన పెన్షన్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని కొనసాగించాలన్నారు. విద్యా కమిషన్ ద్వారా విద్యారంగంలో మార్పులు తీసుకురావాలన్నారు.ఈ - కుబేర్ లో ఉన్న పెండింగ్ బిల్లులను వెంటనే పరిష్కరించాలని కోరారు.అలాగే జిల్లా కార్యదర్శి డిఎస్. నాగేశ్వరరావు మాట్లాడుతూ..... కన్వర్టెడ్ ఆశ్రమ పాఠశాలల్లో ఉపాధ్యాయ పోస్టులు మంజూరు చేయాలని, గిరిజన సంక్షేమ శాఖలో పండిట్స్, పిఈటీ పోస్టులను అప్గ్రేడ్ చేస్తూ పదోన్నతులు కల్పించాలని,గిరిజన శాఖలో ఖాళీగా ఉన్న పోస్టులను పదోన్నతుల ద్వారా భర్తీ చేయాలని, గిరిజన సంక్షేమ శాఖలో పనిచేస్తున్న సిఆర్టిలకు నెల నెల



వేతనాలు చెల్లించాలని, సిఆర్టి ల, కేజీబీవీల సర్వీసును క్రమబద్ధీకరించాలని, సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, గురుకుల ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అనంతరం ఏన్కూరు మండల నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా బానోతు రామచంద్,ప్రధాన



కార్యదర్శిగా మూడ్ పుల్లయ్య, ఉపాధ్యక్షులుగా వి.శ్రీదేవి, జె.పుల్లయ్య, కోశాధికారిగా బి. నరసింహారావు ఎన్నికైనారు. ఈ కార్యక్రమంలో లక్ష్మి కుమారి,రాఘవరావు, శంకర్రావు, ఎం. నాగేశ్వరరావు, శ్యాం కుమార్, హతిరామ్, చంద్ర ప్రకాష్,విజేత, అనసూయ, , నిర్మల, బి.నాగేశ్వరరావు, భావ్ సింగ్, భాస్కర్ రావు, , రమేష్, సదానందం, రవి, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## భారతదేశ అభివృద్ధి ప్రదాన అజెండాగా పనిచేస్తున్న

# రాజమండ్రి ఎంపీ శ్రీమతి దగ్గుబాటి పురందరేశ్వరి..

### రాష్ట్ర సంక్షేమం, దేశ ప్రగతి కోసం అంతర్జాతీయ స్థాయి సమావేశాలలో పాల్గొనే అవకాశం కల్పించిన ప్రధాని నరేంద్ర మోడీ..

### న్డీఏ పార్టీలో సుష్మా స్వరాజ్ స్థాయిలో అంకిత భావతంతో పనిచేస్తున్న శ్రీమతి దగ్గుబాటి పురందేశ్వరి పై విమర్శలు హాస్యాస్పదం..



రాజమహేంద్రవరం, నేటి శుభోదయ ప్రతినిధి (ఏ.కె): భారతదేశ చరిత్రలో తెలుగువారి కోసం అహర్నిశలు పనిచేసిన, తెలుగు వారి ఆత్మ గౌరవం నిలబెట్టిన నందమూరి తారకరామారావు ముద్దుల తనయ, భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకురాలు శ్రీమతి దగ్గుపాటి పురందరేశ్వరి ప్రపంచ దేశాలలో దేశ ఔన్నత్యాన్ని కాపాడే అద్భుతమైన బాధ్యతలతో పని చేస్తున్నారని, రాజమహేంద్రవరం పార్లమెంట్ నియోజకవర్గానికి ఎంతో గర్వకారణమని ఆ పార్టీ సీనియర్ నాయకులు, సేయిల్ కమిటీ మాజీ డైరెక్టర్ నీరుకొండ వీరన్న చౌదరి పేర్కొన్నారు. ఈ మేరకు ఆయన ఒక ప్రకటన విడుదల చేస్తూ రాజమండ్రి ఎంపీ శ్రీమతి పురందరేశ్వరి పనితీరుపై వాక్యానాలు చేయడం సరికాదన్నారు. బిజెపి రాష్ట్ర అధ్యక్షులు ర్యాలీగా మెండుగా సమర్థవంతంగా పనిచేసిన ఆమె స్థానిక రాజమండ్రీ పార్లమెంట్ నియోజకవర్గానికి అవసరమైన అన్ని విధాల సేవా సహకారాలు అందిస్తున్నారని వీరన్న చౌదరి అన్నారు. కొంతమంది తమ ఉనికిని కాపాడుకునేందుకు చేస్తున్న ఆరోపణలకు, విమర్శలకు స్పందించే అవసరం లేదన్నారు. జిల్లాలో సీనియర్ బిజెపి నాయకులు, ఎమ్మెల్సీ, ఎమ్మెల్యేలు ఓటమి ప్రభుత్వ సారధ్యంలో ప్రజా సేవ చేస్తున్నారని వీరన్న చౌదరి గుర్తు చేశారు. దేశమంతటా శ్రీమతి పురందేశ్వరి ప్రతిభ పాటవాలను గుర్తించాయని, ప్రజాభిమానాన్ని మెండుగా సాధించిన ఆమెకు కూటమీ ప్రభుత్వం ఎన్నో బాధ్యతలను అప్పగించిందని ఆయన తెలియజేశారు.

# వైకుంఠధామం లో అభివృద్ధి పనులు



ఏన్కూరు ,నవంబర్ 19, (నేటి శుభోదయం):: శెట్టిపల్లి నారాయణ బసవమ్మ మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఏన్కూరు వైకుంఠధామం లో చేపడుతున్న అభివృద్ధి పనులను ఎంపీడీవో భాగ్యశ్రీ బుధవారం ప్రారంభించారు. స్మశాన వాటికలో నాలుగు ఎకరాల స్థలం ఉన్నప్పటికీ ముళ్లపొదలతో అధ్వానంగా ఉండటంతో ఖమ్మానికి చెందిన ట్రస్ట్ నిర్వాహకులు డాక్టర్ శెట్టిపల్లి నాగేశ్వరరావు అభివృద్ధి చేసేందుకు ముందుకు వచ్చారు. గ్రామస్తుల కోరిక మేరకు ముళ్ళ పొదల తొలగింపు, నీరు నిలవకుండా కాలువల తవ్వకం మొక్కలు నాటడం వంటి కార్యక్రమాలు చేపట్టారు.ఈ సందర్భంగా వైకుంఠధామం అభివృద్ధికి సహకరిస్తున్న వైద్యులు నాగేశ్వరరావుకు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ సెక్రటరీ బజారు, పంచాయతీ కార్యదర్శి కృష్ణ, ట్రస్టు సభ్యులు కడియాల కోటేశ్వరరావు, గ్రామస్తులు కొవ్వూ రి నాగేశ్వరరావు, మేడ ధర్మారావు, ముదిగొండ నాగేశ్వరరావు, మాదినేని నరసింహారావు, దొంతబోయిన నాగేశ్వరరావు, బూదూరి గాంధీ, కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# అన్ని దానాలలో కెల్లా అన్నదానం గొప్పది



మాచర్ల ఆర్సి ఇంచార్జ్ నంబర్ 19 :(నేటి శుభోదయ): అన్ని దానాలలో కెల్లా అన్నదానం గొప్పదని, శ్రీ వేంకటేశ్వర స్వామి దేవాలయ కమిటీ చైర్మన్ ఉప్పుతోళ్ల గోవిందరాజులు అన్నారు. కార్తీక మాసాన్ని పురస్కరించుకొని బుధవారం స్థానిక వడ్డెర బజార్ లో వేంచేసి ఉన్న శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయంలో వడ్డెర కార్తీక వన సమారాధన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులను ఉద్దేశించి గోవిందరాజులు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం కార్తీక మాసంలో భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు వివరించారు. కార్యక్రమంలో దేవాలయ కమిటీ సభ్యులు ఓరుగంటి చెన్నకేశవరావు, కొమెర శ్రీనివాసరావు ఉప్పుతోళ్ల ఏడుకొండలు, కామన బోయిన కోటయ్య, తదితరులు పాల్గొన్నారు.

## దిశ చట్టంపై విద్యార్థినీలు అవగాహన కలిగి ఉండాలి




మాచర్ల ఆర్సి ఇంచార్జ్ నవంబర్ 19:( నేటి శుభోదయ): జాతీయగ్రంథాలయ58వ వారోత్సవాలను పురస్కరించుకొని బుధవారం స్థానిక గ్రంథాలయంలో మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన సభకు గ్రంథాల ఇన్చార్జ్ అధికారి ఎం మిర్సీ అధ్యక్షత వహించారు. సచివాలయ మహిళా పోలీస్ నాగమణి దిశా చట్టం గురించి విద్యార్థినీలకు వివరించారు. విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని మాయమాటలకు ప్రలోభాలకు లొంగకుండా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో గాదే కిరీట్ రెడ్డి శ్రీనివాస్ స్వరూప కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

## గురుకుల పాఠశాల నుండి.. ఇద్దరు విద్యార్థుల అదృశ్యం



### గోప్యంగాఉంచిన యాజమాన్యం

### ప్రిన్సిపల్, వార్డెన్ వ్యవహార శైలిపై

### విద్యార్థుల తల్లిదండ్రుల ఆగ్రహం

### తాండూర్ లో సంఘటన

వికారాబాద్ జిల్లా తాండూరు **(నేటి శుభోదయ):** వికారాబాద్ జిల్లా తాండూరు పట్టణ సమీపంలోని ఎన్టీఆర్ నగర వద్ద ఉన్న తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల రెసిడెన్షియల్ పాఠశాలలో చదువుతున్న ఇద్దరు విద్యార్థులు అదృష్టమైన సంఘటన బుధవారం చోటుచేసుకుంది. విద్యార్థుల తల్లిదండ్రులు తెలిపిన వివరాల ప్రకారం బంటారం మండలం మోత్కుపల్లి గ్రామానికి చెందిన హర్షవర్ధన్ (9వ తరగతి), వినయ్ (8వ తరగతి) అనే ఇద్దరు విద్యార్థులు గురుకుల పాఠశాల నుండి అదృశ్యమయ్యారని ఆలస్యంగా పాఠశాల యాజమాన్యం తమకు సమాచారం ఇచ్చిందని విద్యార్థుల తల్లిదండ్రులు ఆరోపించారు. సమాచారం అందుకున్న తాము గురుకుల పాఠశాలకు వచ్చి తప్పిపోయిన తమ పిల్లల ఆచూకీ విషమై గురుకుల ప్రిన్సిపల్, వార్డెన్ ప్రశ్నించగా వారు పొంతన లేని సమాధానాలు చెప్పారని వారు వాపోయారు. వారి వ్యవహార శైలిపై ఆగ్రహం వ్యక్తం చేసిన తల్లిదండ్రులు ఈ విషయాన్ని మీడియాకు సమాచారం ఇచ్చారు. విద్యార్థులు తప్పిపోయిన విషయమై కళాశాల యాజమాన్యాన్ని పలు రకాలుగా పొంతనలేని సమా

## రూ. 40 లక్షల సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన

### ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి

### ఉభయ జిల్లాల్లో 125 మందికి లబ్ధి



ఖమ్మం, నేటి శుభోదయ ::: ప్రైవేట్, కార్పొరేట్ హాస్పిటళ్లలో అత్యవసర వైద్య చికిత్స పొందిన పేదలను ఆర్థికంగా ఆదుకునేందుకు తన సిఫారసుతో మంజూరైన 125 సిఎంఆర్ఎఫ్ చెక్కులను ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి బుధవారం నగరంలోని గట్టయ్య సెంటర్ లో గల క్యాంప్ కార్యాలయంలో పంపిణీ చేశారు. తద్వారా ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల లబ్ధిదారులకు రూ.40లక్షల మేరకు లబ్ధి చేకూరింది. ఈ సందర్భంగా ఎంపీ రఘురాం రెడ్డి మాట్లాడుతూ పేదల ఆరోగ్యానికి రాష్ట్ర ప్రభుత్వం భరోసాగా నిలుస్తోందని అన్నారు. అత్యవసర వైద్య చికిత్సల కోసం ఇప్పటికే అనేకమందికి ఎల్ ఓ సి లు మంజూరు చేసామని పేర్కొన్నారు. అర్హులైన పేదలందరికీ ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి లబ్ది కలిగేలా కృషి చేస్తానని అభయమిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్లు మానుకొండ రాధాకిషోర్, మద్ది మల్లారెడ్డి, కాంగ్రెస్ జిల్లా నాయకులు కొప్పుల చంద్రశేఖర్, టీపీసీ సభ్యులు ఉమ్మినేని కృష్ణ, ఇమామ్ భాయ్, పలువురు కార్పొరేటర్లు, ప్రజా సంఘాల బాధ్యులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## రోటరీ క్లబ్ నిర్వహించే వైద్య శిబిరాలను

# ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలి

### రోటరీ క్లబ్ అధ్యక్షుడు యలమంచిలి నాగేశ్వరరావు




గుడివాడ, నవంబర్ 19 ( అజయ్ నారగాని - నేటి శుభోదయ ) రోటరీ క్లబ్ నిర్వహించే వైద్య శిభిరాలను ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని రోటరీ క్లబ్ అధ్యక్షుడు యలమంచిలి నాగేశ్వరరావు కోరారు.బుధవారం స్థానిక కొత్తిబొమ్మ సెంటర్లోని ప్రభావతి గార్డెన్లో నిర్వహించిన ఉచిత కాన్సర్ నిర్ధారణ పరీక్షల కార్యక్రమంలో మాట్లాడారు. విజయవాడ లోని ప్రముఖ హెచ్ సి జి క్యాన్సర్ సెంటర్ వారి ఆధ్వర్యంలో మగవారికి ప్రోస్టేట్ గ్రంధి (పిఎస్ఏ) పరీక్ష, మహిళలకు గర్భసంచి క్యాన్సర్ కు సంబంధించి ప్యాప్ స్మియర్ టెస్ట్, క్యాన్సర్ కలిగిన వ్యక్తులకు మార్కర్ లెవెల్ ను తెలియజేసే సీఏ 125 పరీక్షలను ఒక్కొక్కటి వెయ్యి రూపాయలు ఖరీదైన వీటిని ఉచితంగా చేయించామని రోటరీ క్లబ్ అధ్యక్షుడు యలమంచిలి నాగేశ్వరరావు పేర్కొన్నారు.. హెచ్ సి జి వైద్యుడు డాక్టర్ ఏ అజయ్ శిబిరాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ క్యాన్సర్ మహమ్మారి రోజురోజుకూ విస్తరిస్తుందని మొదట్లోనే దాన్ని గుర్తించి వైద్యం అందిస్తే పరిపూర్ణ ఆరోగ్యంతో ప్రజాజీవనంలో కలవడానికి ఇటువంటి పరీక్షలు ఒక ఉపయోగపడతాయని అన్నారు. ప్రజలు విరివిగా ఇలాంటి పరీక్షలు చేయించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో వి కిరణ్ కుమార్, రోటరీ కార్యదర్శి గుళ్ళపల్లి కిరణ్ బాబు అసిస్టెంట్ గవర్నర్ ముళ్ళపూడి రమణమూర్తి, బలుసు శంకర్రావు, సుబ్రహ్మణ్యేశ్వర రావు, కె శ్రీనివాసరావు ,పి వెంకట్ రెడ్డి, ఎస్ ఎన్ వి సత్యనారాయణ, ఏ మహదేవదేశాయ్, క్లినికల్ లేబరేటరీ సిబ్బంది పాల్గొన్నారు.

## గుడివాడ ఎన్టీఆర్ స్టేడియం కమిటీ ఆధ్వర్యంలో

# ఓపెన్ సైక్లోథాన్ "పోటీలు

### స్టేడియం కమిటీ వైస్ చైర్మన్ యలవర్తి




గుడివాడ, నవంబర్ 19 ( అజయ్ నారగాని - నేటి శుభోదయ ) ఎన్టీఆర్ స్టేడియం కమిటీ ఆధ్వర్యంలో ఈ నెల 30వ తేదీన ఎన్టీఆర్ మెమోరియల్ ఓపెన్ సైక్లోథాన్ పోటీలు నిర్వహిస్తున్నట్లు స్టేడియం కమిటీ వైస్ చైర్మన్ యలవర్తి శ్రీనివాసరావు తెలిపారు. బుధవారం స్టేడియం కమిటీ కార్యాలయ ప్రాంగణంలో నిర్వహించిన కార్యక్రమంలో సైక్లోథాన్ పోటీల ప్రచార పత్రికలను గుడివాడ ఐఎంఏ అధ్యక్షుడు డాక్టర్ మాగంటి శ్రీనివాస్, టూ టౌన్ సీఐ హనీష్, తదితర ప్రముఖులతో కలిసి కమిటీ వైస్ చైర్మన్ యలవర్తి శ్రీనివాసరావు ఆవిష్కరించారు. డ్రగ్స్ అవేర్నెస్ కార్యక్రమంలో భాగంగా ఈ పోటీలు నిర్వహిస్తున్నట్లు యలవర్తి శ్రీనివాసరరావు తెలిపారు. రెండు కేటగిరీల్లో నిర్వహించే పోటీల్లో 15 సంవత్సరాలు దాటిన వారికి 25 కిలోమీటర్లు, 15 ఏళ్ల లోపు వారికి 10 కిలోమీటర్ల మేర సైక్లోథాన్ పోటీలు జరుగుతాయని ఆయన చెప్పారు. ఆసక్తి గల క్రీడాకారులు స్టేడియం కమిటీ కార్యాలయం నందు తమ పేర్లు నమోదు చేసుకోవాలని యాలవర్తి శ్రీనివాస్ రావు సూచించారు.మాదకద్రవ్యాల వినియోగం వల్ల కలిగే అనర్ధాలను ప్రతి ఒక్కరికి తెలిసేలా స్టేడియం కమిటీ ఆధ్వర్యంలో సైక్లోథాన్ పోటీలు నిర్వహించడం మంచి కార్యక్రమం సిఐ హానిష్, ఐఎంఈ అధ్యక్షుడు డాక్టర్ మాగంటి అన్నారు. పోటీలు విజయవంతానికి తమ సంపూర్ణ సహకారం అందిస్తామని ఈ సందర్భంగా వారు ఇరువురు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో స్టేడియం కమిటీ సంయుక్త కార్యదర్శి కిల్లారపు రంగ ప్రసాద్, ఐఎంఏ నాయకులు డాక్టర్ పొట్లూరి వంశీ, నర్రా రత్న శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

## పొగ మంచు వాతావరణంలో ప్రయాణాలు

## చేసేటప్పుడు వాహనదారులు జాగ్రత్తలు తీసుకోవాలి




కొత్తగూడెం, నేటి శుభోదయ ::: శీతాకాలంలో దట్టమైన పొగమంచు కారణంగా రహదారులపై విజిబిలిటీ బాగా తగ్గుతుంది. వాహనదారులు తమ భద్రతను దృష్టిలో ఉంచుకుని అదనపు జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు బుధవారం ఒక ప్రకటనలో తెలియజేశారు.

### వాహనదారులు తీసుకోవాల్సిన ముఖ్య జాగ్రత్తలు

తెల్లవారుఝామున దట్టమైన పొగమంచు కురిసే సమయంలో ప్రయాణాలు చేయడం శ్రేయస్కరం కాదు.వాయిదా వేసుకోవడం మంచిది. ?వాహనాలను నిదానంగా నడపండి.వేగంగా వెళ్లడం అత్యంత ప్రమాదకరం. మీ వాహనం యొక్క ఫాగ్ లైట్లు,పార్కింగ్ లైట్లతో పాటు తక్కువ-బీమ్ హెడ్లైట్లను మాత్రమే ఉపయోగించండి.హై-బీమ్ లైట్లు పొగమంచులో మరింత ప్రతిబింబించి, విజిబిలిటీని తగ్గిస్తాయి. కారులో హీటర్ ను ఆన్ చేసుకుని,ఎల్లప్పుడూ అద్దాలు శుభ్రంగా ఉండేలా జాగ్రత్తలు తీసుకోవాలి. ముందు వెళుతున్న వాహనానికి కనీస దూరాన్ని పాటిస్తూ,ఆ వాహన సిగ్నల్స్ ను గమనిస్తూ ఉండాలి. పొగమంచు అధికంగా కురిసే సమయంలో ఓవర్ టేక్ చేయడం మంచిది కాదు. అత్యవసరంగా రోడ్డు ప్రక్కన ఆగాల్సి వస్తే,రోడ్డుకు దూరంగా ఆపి,హజార్డ్ లైట్లను వేసి ఉంచాలి.

# ఏపీ ఏజెన్సీలో మరో ఎన్ కౌంటర్.. ఏడుగురు మావోయిస్టుల మృతి

## రాష్ట్ర ఇంటెలిజెన్స్ ఏడీజీ మహేష్ చంద్ర లడ్డా




విజయవాడ, నవంబర్ 19 ( అజయ్ నారగాని – నేటి శుభోదయ ) ఏపీ ఏజెన్సీలోని రంపచోడవరం అటవీ ప్రాంతంలో మరోసారి ఎదురు కాల్పులు జరిగాయి. బుధవారం తెల్లవారుజామున భద్రతా బలగాలు, మావోయిస్టులకు మధ్య జరిగిన ఎదురుకాల్పుల్లో ఆరు నుంచి ఏడుగురు మావోయిస్టులు చనిపోయినట్లు తెలుస్తోందని ఏపీ ఇంటెలిజెన్స్ ఏడీజీ మహేష్ చంద్ర లడ్డా వెల్లడించారు. మిగిలిన మావోయిస్టులు లొంగిపోవడం మంచిదన్నారు. ఇవాళ జరిగిన ఎన్కౌంటర్లో అగ్రనేతలు మృతిచెందినట్లు సమాచారం. అయితే దీనికి సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉందని ఏడీజీ పేర్కొన్నారు. విజయవాడలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఛత్తీస్గఢ్, తెలంగాణ నుంచి ఏపీకి రావడానికి మావోయిస్టులు ప్రయత్నిస్తున్నారు. పటిష్ఠ నిఘా ఏర్పాటు చేసి కదలికలను గమనిస్తున్నాం. నవంబరు 17న ఒక ఆపరేషన్ లాంచ్ చేశాం. 18న ఉదయం అల్లూరి సీతారామరాజు జిల్లాలో ఎదురుకాల్పులు జరిగాయి. సెంట్రల్ కమిటీ మెంబర్ హిడ్మాతో పాటు మరో ఐదుగురు మావోయిస్టులు హతమయ్యారు. మరోవైపు ఎన్టీఆర్, కృష్ణా, ఏలూరు, కాకినాడ, కోనసీమ జిల్లాల్లో 50 మందిని అరెస్టు చేశాం. వీరిలో స్పెషల్ జోనల్ కమిటీ మెంబర్లు ముగ్గురు, ప్లాటూన్ మెంబర్లు 23 మంది, డివిజనల్ కమిటీ మెంబర్స్ 5, ఏరియా కమిటీ మెంబర్స్ 19 మంది ఉన్నారు. ప్రజలకు ఎక్కడా హానీ జరగకుండా ఈ అరెస్టులు చేశాం. దొరికిన మావోయిస్టుల నుంచి భారీగా ఆయుధాలు, పేలుడు పదార్థాలు కూడా స్వాధీనం చేసుకున్నాం. మంగళవారం మారేడుమిల్లి ఎన్ కౌంటర్ తర్వాత కొందరు మావోయిస్టులు పారిపోయారు. వారిని కూడా పట్టుకునేందుకు బృందాలు రంగంలోకి దిగాయని ఏడీజీ తెలిపారు. ఛత్తీస్గఢ్, తెలంగాణ నుంచి ఏపీకి రావడానికి మావోయిస్టులు ప్రయత్నిస్తున్నారు. పటిష్ఠ నిఘా ఏర్పాటు చేసి కదలికలను గమనిస్తున్నాం. నవంబరు 17న ఒక ఆపరేషన్ లాంచ్ చేశాం. 18న ఉదయం అల్లూరి సీతారామరాజు జిల్లాలో ఎదురుకాల్పులు జరిగాయి. సెంట్రల్ కమిటీ మెంబర్ హిడ్మాతో పాటు మరో ఐదుగురు మావోయిస్టులు హతమయ్యారు. మరోవైపు ఎన్టీఆర్, కృష్ణా, ఏలూరు, కాకినాడ, కోనసీమ జిల్లాల్లో 50 మందిని అరెస్టు చేశాం. వీరిలో స్పెషల్ జోనల్ కమిటీ మెంబర్లు ముగ్గురు, ప్లాటూన్ మెంబర్లు 23 మంది, డివిజనల్ కమిటీ మెంబర్స్ 5, ఏరియా కమిటీ మెంబర్స్ 19 మంది ఉన్నారని తెలిపారు.ప్రజలకు ఎక్కడా హానీ జరగకుండా ఈ అరెస్టులు చేశామని, దొరికిన మావోయిస్టుల నుంచి భారీగా ఆయుధాలు, పేలుడు పదార్థాలు కూడా స్వాధీనం చేసుకున్నాం. మంగళవారం మారేడుమిల్లి ఎన్ కౌంటర్ తర్వాత కొందరు మావోయిస్టులు పారిపోయారు. వారిని కూడా పట్టుకునేందుకు బృందాలు రంగంలోకి దిగాయని ఏడీజీ తెలిపారు.

# రైళ్లలో చోరీలకు పాల్పడుతున్న...ఇద్దరు అరెస్టు

### నిందితులు తెనాలి, డోన్ వాసులుగా గుర్తింపు

### రూ.6 లక్షలు విలువైన 26 సెల్ఫోన్లు స్వాధీనం



గుడివాడ, నవంబర్ 19 ( అజయ్ నారగాని – నేటి శుభోదయ ) రైళ్లలో చోరీలకు పాల్పడుతున్న ఇద్దరు వ్యక్తులను రైల్వే పోలీసులు అరెస్టు చేశారు.వారి వద్ద నుంచి రూ.6 లక్షలు విలువైన 26 సెల్ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. స్థానిక రైల్వే స్టేషన్లో విజయవాడ రైల్వే ఎస్పీ జి.రత్నరాజు కేసు వివరాలను మీడియాకు వెల్లడించారు. మచిలీపట్నం–ధర్మవరం రైలులో తమ సెల్ఫోన్లు చోరీకి గురైనట్లు రైల్వే పోలీసులకు ఫిర్యాదు అందాయి. రైల్వే డీఐజీ ఆధ్వర్యంలో ప్రత్యేక బృందాలుగా ఏర్పడి విచారణ చేపట్టారు. గుడివాడలోని సీసీ కెమెరాల పరిశీలన ద్వారా వచ్చిన సమాచారం మేరకు ఏరియా ప్రభుత్వాస్పత్రి వద్ద ఉన్న తెనాలికి చెందిన ధర్మవరం రైలుబండిలో బెడ్ రోలర్ షేక్ కరీముల్లా, అనంతపురం జిల్లా, డోన్ కు చెందిన ఆంథోని చిన్నప్పలను అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుంచి రూ.6 లక్షలు విలువైన 26 సెల్ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. కేసును ఛేదించడంలో ప్రతిభచూపిన రైల్వే సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎం.వి.దుర్గారావు, ఎస్ఐ మహబూబ్ షరీఫ్, ఏఎస్ఐ షేక్ అక్బర్, ఆర్పీఎఫ్ ఇన్స్పెక్టర్ ఫతే అలీబేగ్, ఎస్ఐ పి.రామకృష్ణను ఉన్నతాధికారులు అభినందించారు.

# బహిరంగ ప్రదేశాల్లో.... బుక్ కీపర్ సరిహద్దు రాజు...



వి.ఆర్.పురం,నవంబర్18(నేటి శుభోదయ ప్రతినిధి)బహిరంగ ప్రదేశాల్లో బహిర్భుమికి వెళ్లడం అనేక సమస్యలు,ఇబ్బందులు గురిచేస్తాయని బుక్ కీపర్ సరిహద్దు రాజు,సూచించారు. బుధవారం, ప్రపంచ మరుగుదొడ్లు దినోత్సవం సందర్భంగా పురస్కరించుకుని,గ్రూప్ మహిళలు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టాయిలెట్ వాడకం అనేది కేవలం సౌకర్యం మాత్రమే కాదని,పారిశుద్ధ్యం సంక్షోభాన్ని పరిష్కరించడంలో,వనరులను పరిరక్షించేందుకు కీలకంగా ఉంటుందని తెలిపారు.అందరికీ పరిశుభ్రమైన టాయిలెట్స్ అందుబాటులో ఉండేలా చూడటం తో పాటు,శుస్థిర అభివృద్ధి సాధించాలని విజ్ఞప్తి చేశారు.చేతులు ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలని అప్పుడే చెడు వైరస్ దరి చేరదని సూచించారు.ఈసమావేశంలో గ్రూప్ సభ్యులు పాల్గొన్నారు.

# 'భారతీయ సంస్కృతి సంప్రదాయాలతో పాటుగా హిందూ ధర్మ పరిరక్షణకు నిరంతరం కృషి చేస్తా....'

### కోరుకొండ శివాలయం అన్న సమారాధన కార్యక్రమంలో పాల్గొన్న 'కంబాల శ్రీనివాసరావు'..

### అన్న సమారాధన కార్యక్రమానికి లక్ష రూపాయలు విరాళం..



కోరుకొండ, నేటి శుభోదయ ప్రతినిధి(ఏ.కె): భారతీయ సంస్కృతి, సంప్రదాయాలతో పాటుగా హిందూ ధర్మ పరిరక్షణకు నిరంతరం కృషి చేస్తానని, విశ్వహిందూ ధర్మపరిరక్షణ 'రామసేన' అధ్యక్షులు, బీజేపీ నాయకులు కంబాల శ్రీనివాసరావు అన్నారు. తూర్పుగోదావరి జిల్లా మండల కేంద్రమైన కోరుకొండ శ్రీ అన్నపూర్ణ విశ్వేశ్వర స్వామి శివాలయం వద్ద బుధవారం నిర్వహించిన అన్న సమారాధన కార్యక్రమంలో రామసేన అధ్యక్షులు, బీజేపీ నాయకులు కంబాల శ్రీనివాసరావు ముఖ్య అతిధిగా హాజరైయ్యారు. తొలిత ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్తులు బాణాసంచా కాల్పులతో, పూలు జల్లుతూ ఘన స్వాగతం పలికారు. ఆలయంలో స్వామి వారిని దర్శించుకొని, ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు శాలువాలు కప్పి, పూలమాలలతో ఘనంగా సత్కరించారు. ఈ అన్న సమారాధన కార్యక్రమానికి కంబాల శ్రీనివాసరావు లక్ష రూపాయలు విరాళం అందజేశారు.



ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మనమందరం భారతీయులమని, కులమతాలకు అతీతంగా అన్నాదమ్ముల్లాగా కలిసికట్టుగా జీవించాలని సూచించారు. ఆలయాల అభివృద్ధికి, హిందూ ధర్మ పరిరక్షణకు నిరంతరం కృషి చేస్తూ ఉంటానని తెలిపారు. రంపచోడవరం, రాజానగరం,



జగ్గంపేట మూడు నియోజకవర్గాల్లో ప్రజలకు కోట్లాది రూపాయలు సొంత నిధులు ఖర్చు చేసి సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు సర్పంచ్ జాజుల రాము, ఎంపీటీసీ సభ్యుడు కలచర్ల నాగు, చిన్నారావు, కటకం చలం, దుర్గాచారి, హరిబాబు, రామసేన సభ్యులు, బీజేపీ నాయకులు బత్తుల నానాజీ, పెద్దాడ వెంకన్న దొర, నాగ రమేష్, బత్తిన వీరాంజనేయులు, చింతల కన్నారావు, పలకం శెట్టి శ్రీను, దేశాల నరేష్, తాటికొండ సురేష్, నందూరి దుర్గారావు, కాకర దుర్గారావు మందపాటి సతీష్, రాంబాబు, తదితరులు పాల్గొన్నారు...

# దేశాభివృద్ధిలో ఇందిరమ్మ సేవలు మరువలేనివి

### ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి క్యాంప్ కార్యాలయంలో ఘనంగా ఇందిరా గాంధీ జయంతి వేడుకలు

### పాలేరు, మధిర నియోజకవర్గ ఆటో డ్రైవర్లకు ఖాకీ చొక్కాల పంపిణీ

### కాంగ్రెస్ జిల్లా కార్యాలయంలో వేడుకలకు ఎంపీ హాజరు, పాత మున్సిపల్ కార్యాలయం వద్ద ఇందిరమ్మ విగ్రహానికి ఘన నివాళులు

### పాల్గొన్న మాజీ ఎమ్మెల్సీ బాలసాని, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి స్వర్ణ కుమారి, మాజీ ఏఎంసీ చైర్మన్లు మానుకొండ, మద్ది, కాంగ్రెస్ రాష్ట్ర నేత బొర్రా రాజా, జిల్లా నేత కొప్పుల చంద్రశేఖర్ తదితరులు




ఖమ్మం, నేటి శుభోదయ ::: మాజీ ప్రధానమంత్రి ఇందిరాగాంధీ దేశాభివృద్ధికి చేసిన సేవలు మరువలేనివని ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి అన్నారు. ఇందిరా గాంధీ జయంతిని పురస్కరించుకుని బుధవారం ఖమ్మంలోని గట్టయ్య సెంటర్ లో గల క్యాంపు కార్యాలయంలో ఇందిరాగాంధీ చిత్రపటానికి మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి మద్దినేని స్వర్ణకుమారి, మాజీ మార్కెట్ చైర్మన్లు మానుకొండ రాధా కిషోర్, మద్ది మల్లారెడ్డి, కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు బొర్రా రాజశేఖర్, జిల్లా నాయకులు కొప్పుల చంద్రశేఖర్ లతో కలిసి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. అంతకుముందు కాంగ్రెస్ జిల్లా కార్యాలయంలో వేడుకలకు హాజరయ్యారు. నగరంలోని పాత మున్సిపల్ కార్యాలయం వద్ద గల ఇందిరాగాంధీ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా క్యాంపు కార్యాలయంలో జరిగిన వేడుకల్లో ఎంపీ రఘురాం రెడ్డి మాట్లాడుతూ తొలి మహిళా ప్రధానిగా ఎంతో ధైర్య సాహసాలతో పరిపాలన అందించారని, బ్యాంకుల జాతీయకరణ, పేదలకు ఇందిరమ్మ పక్కా ఇళ్లు మంజూరు చేశారని తెలిపారు. ఇందిరమ్మ ఆశయాల స్ఫూర్తితో తెలంగాణలో కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ పాలన అందిస్తోందని తెలిపారు. మహిళా సాధికారతకు అధిక ప్రాధాన్యం ఇస్తుందని వివరించారు.

### ఖమ్మం, మధిర నియోజకవర్గాల ఆటో డ్రైవర్లకు ఖాకీ చొక్కాల పంపిణీ




ఇందిరా గాంధీ జయంతిని పురస్కరించుకొని ఖమ్మంలోని క్యాంపు కార్యాలయంలో మధిర, ఖమ్మం నియోజకవర్గాల పరిధిలోని ఆటో డ్రైవర్లకు ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి ఖాకీ చొక్కాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాల్లో మాజీ కార్పొరేటర్లు దీపక్ చౌదరి, వడ్డే బోయిన నరసింహారావు, టీపీసిసి సభ్యులు ఉమ్మినేని కృష్ణ, ఇమామ్ భాయ్, మచ్చా రామారావు, కాంగ్రెస్ మండల అధ్యక్షులు బెల్లం శ్రీను, మాజీ ఎంపీపీ బోడా మంగీలాల్, అంబేద్కర్ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు లింగాల రవికుమార్, యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యడ్లపల్లి సంతోష్, రాష్ట్ర ఓబీసీ సెల్ వైస్ చైర్ పర్సన్ హారికా నాయుడు, నాయకులు మద్ది వీరారెడ్డి, కిరణ్, కాంపాటి వెంకన్న, శ్రీ కళా రెడ్డి, మాజీద్ భాయ్, ఉమర్, గౌస్, కేకేసి జిల్లా అధ్యక్షులు సిహెచ్. విప్లవ కుమార్, పలువురు ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# కోటి మంది మహిళలకు రెండు దఫాల్లో ఇందిరమ్మ చీరల పంపిణీ

### గ్రామీణ ప్రాంతాలలో నవంబర్ 19 నుంచి డిసెంబర్ 9 వరకు 65 లక్షల చీరల పంపిణీ

### మార్చి 1 నుంచి మార్చి 8 వరకు పట్టణ ప్రాంతాలలో 35 లక్షల చీరల పంపిణీ

### 2034 నాటికి కోటీ మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే ప్రభుత్వ సంకల్పం

### ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమంపై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి దిశానిర్దేశం చేసిన సీఎం




ఖమ్మం, నేటి శుభోదయ ::: కోటి మంది మహిళలకు రెండు దఫాల్లో ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమం చేపట్టినట్లు సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. బుధవారం ఇందిరా గాంధీ జయంతి సందర్భంగా ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమం లాంఛనంగా ప్రారంభించి సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం మల్లు భట్టి




విక్రమార్క, మంత్రులు సీతక్క, పొన్నం ప్రభాకర్, వాకాటి శ్రీహరి, పొంగులేటి శ్రీనివాస రెడ్డి , కోమటిరెడ్డి వెంకటరెడ్డి సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణా రావు లతో కలిసి వీడియో సమావేశం నిర్వహించగా, ఈ వీసీలో మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వర రావు, జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టితో కలిసి



జిల్లా కలెక్టరేట్ నుంచి పాల్గొన్నారు. సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ భారతరత్న దేశ మాజీ ప్రధానమంత్రి స్వర్గీయ ఇందిరాగాంధీ 108వ జయంతి సందర్భంగా కోటి మంది మహిళలకు కోటి చీరలు పంపిణీ చేసే కార్యక్రమాన్ని ప్రభుత్వం ప్రారంభించిందని అన్నారు. మహిళలకు సోదరుడిగా పుట్టింటి నుంచి సారె అందిస్తున్నట్లు ఇందిరమ్మ చీరలు పంపిణీ చేస్తున్నామని అన్నారు. గ్రామం నుంచి జిల్లా మహిళా సమాఖ్య వరకు ఎటువంటి డ్రెస్ కోడ్ లేని కారణంగా వారికి గుర్తింపు లేకుండా పోయిందని, గత ప్రభుత్వ హయాంలో మహిళలకు ప్రాధాన్యం కల్పించకపోవడం, వడ్డీ లేని రుణాల పంపిణీలో నిర్లక్ష్యం వహించారని అన్నారు. ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమాన్ని పండుగ వాతావరణంలో నిర్వహించాలని, మండల కేంద్రాలలో స్థానిక ఎమ్మెల్యే, ప్రజా ప్రతినిధులను ఆహ్వానించి చీరల పంపిణీ చేయాలని అన్నారు. మహిళల ఉన్నతి తెలంగాణ ప్రగతి పేరుతో ఈ కార్యక్రమం అమలు చేయాలని అన్నారు. మహిళా సంఘాలకు 27 వేల కోట్ల రూపాయల వడ్డీ లేని రుణాలను ప్రభుత్వం అందించిందని అన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించడంతో పాటు బస్సులకు యజమానులుగా చేసేందుకు కార్యాచరణ అమలు చేస్తున్నామని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో పిల్లలకు ఏకరూప దుస్తులు కుట్టే బాధ్యత కూడా మహిళా సంఘాలకు అప్పగించామని అన్నారు. 554 కోట్ల రూపాయలతో ప్రభుత్వ పాఠశాలల్లో మౌళిక సదుపాయాల కల్పనకు అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ద్వారా మహిళా సంఘాలతో చేపట్టామని అన్నారు. పెట్రోల్ బంక్, సోలార్ పవర్ ప్లాంట్ వంటి అనేక ఆదాయ మార్గాలు మహిళలకు చేర్చాలని ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. శిల్పారామం దగ్గర మహిళా సంఘాల ఉత్పత్తులను విక్రయించేందుకు 150 షాపులను ఇందిరా మహిళా శక్తి బజారు పేరిట ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. మహిళా సంఘాల ఉత్పత్తులను ఆన్ లైన్ ద్వారా విక్రయించేందుకు అమెజాన్ సంస్థతో చర్చలు జరుపుతున్నామని, అంతర్జాతీయ స్థాయిలో మహిళలు తయారు చేసే ఉత్పత్తులకు గుర్తింపు తీసుకుని వచ్చేందుకు కృషి చేస్తున్నామని అన్నారు. 2034 నాటికి కోటి మంది






మహిళలను కోటీశ్వరులుగా తీర్చిదిద్దాలని ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు. చీరల పంపిణీ సమయంలో ఎఫ్.ఆర్.ఎస్. ద్వారా ప్రతి మహిళ ఫోటో, ఆధార్ కార్డు వివరాలు సేకరించాలని అన్నారు. గ్రామీణ ప్రాంతంలో 18 సంవత్సరాలు వయస్సు నిండిన 65 లక్షల మంది మహిళలకు మొదటి విడతగా ఇందిరమ్మ చీరలు పంపిణీ చేస్తున్నామని, వచ్చే సంవత్సరం మార్చి 1 నుంచి మార్చి 8 వరకు పట్టణ ప్రాంతాలలో 35 లక్షల చీరల పంపిణీ జరుగుతుందని అన్నారు. నవంబర్ 19 నుంచి డిసెంబర్ 9 వరకు పక్కా కార్యాచరణతో గ్రామీణ ప్రాంతాలలో చీరల పంపిణీ కార్యక్రమం పూర్తి చేయాలని అన్నారు. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గానికి ఒక ప్రత్యేక అధికారిని నియమించాలని అన్నారు. పారదర్శకంగా చీరల పంపిణీ కార్యక్రమం పూర్తి చేయాలని, ఎక్కడ ఎటువంటి వివాదాలకు ఆస్కారం లేకుండా విజయవంతంగా చీరల పంపిణీ పూర్తి చేయాలని అన్నారు. డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ మహిళా సంఘాల సభ్యులకే కాకుండా రాష్ట్రంలోని తెల్ల రేషన్ కార్డు ఉన్న 18 సంవత్సరాల నిండిన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ చీర పంపిణీ చేసేందుకు చర్యలు చేపట్టినట్లు అన్నారు. గత పాలకులు నిర్లక్ష్యం చేసిన వడ్డీలేని రుణాల కార్యక్రమాన్ని ప్రజా ప్రభుత్వం పున:రుద్ధరించిందని అన్నారు. మహిళా సంఘాలు ఆర్థికంగా ఎదిగేందుకు వారికి పెట్రోల్ బంక్, ఆర్టీసీకి బస్సులు అద్దెకు ఇవ్వడం, సోలార్ పవర్ ప్లాంట్ వంటి వివిధ వ్యాపారాల స్థాపనకు ప్రభుత్వం ప్రణాళికలు తయారు చేసిందని అన్నారు. గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రివర్యులు ధనసరి అనసూయ (సీతక్క ) మాట్లాడుతూ దేశానికి ప్రధాన మంత్రిగా అద్భుతంగా పరిపాలించిన మహా నాయకురాలు ఇందిరా గాంధీ జయంతి సందర్భంగా ఆమె స్ఫూర్తితో మహిళలంతా ఎదగాలని ఆకాంక్షిస్తూ సీఎం రేవంత్ రెడ్డి ఇందిరా మహిళా శక్తి సంఘాల సభ్యులకు చీరలు పంపిణీ కార్యక్రమం చేపట్టారని అన్నారు. సెర్ప్ అనే సంస్థ ద్వారా పేదరికం నిర్మూలనకు కృషి చేస్తుందని, ప్రైవేటు వడ్డీ వ్యాపారస్తుల వద్దకు వెళ్లే అవసరం లేకుండా మహిళా సంఘాలకు నేడు 20 లక్షల రూపాయల వరకు బ్యాంకు లింకేజీ రుణాలు పంపిణీ చేస్తున్నామని అన్నారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలనే సంకల్పంతో 27 వేల కోట్ల రూపాయల వడ్డీ లేని రుణాలు అందించామని అన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు డాక్టర్ పి. శ్రీజ, పి. శ్రీనివాస రెడ్డి, ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ కమీషనర్ అభిషేక్ అగస్త్య, డిఆర్డిఓ సన్యాసయ్య, డిపిఓ ఆశాలత, మున్సిపల్ కమీషనర్లు, ఏపీఎం లు, మండల సమాఖ్య అధ్యక్షులు, కార్యదర్శులు, సంబంధిత శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## పోలవరం ప్యాకేజీ ఇవ్వాలని ఐ పి డిఏ పి ఓ ఆఫీస్ లో ముల్లూరు గ్రామస్తులు వినతి పత్రం ఇవ్వడంజరిగింది....



కూనవరం: నవంబర్ 19: (నేటి శుభోదయం) మండలం కూటూరు గ్రామపంచాయతీ ముల్లూరు గ్రామ పోలవరం నిర్వాసితులు ఈరోజు చింతూరు ఐటీడీఏ ఆఫీస్కు ర్యాలీగా వెళ్లి మా గ్రామంలో 2008 2009 మధ్యలో మాభూమికి ఎగరానికి 1,15,000 ఇవ్వటం జరిగింది. అప్పటి నుండి ఇప్పటివరకు మాకు



గవర్నమెంట్ నుంచి వచ్చే రాయితీలు గాని లోన్లు గాని వ్యవసాయ పనిముట్లు నష్టపరిహారం ఎరువులు విత్తనాలు ఇవ్వడం లేదు ఏంటి అని అధికారిని అడగ్గా మీకు భూమికి పోలవరం ప్యాకేజీ ఇవ్వడం జరిగింది. కనుక మీకు ఇవ్వటం కుదరదు అని చెబుతున్నారు. ఈ విషయం గతంలో కలెక్టర్ కి కొంతమంది గ్రామస్తులు వెళ్లి చెప్పడం జరిగింది కానీ అధికారులు ఏమి పట్టించుకోలేదు అందుకు బుధవారం గ్రామస్తులు అందరం కలిసి చింతూరు ఐటిడిఏ ఆఫీస్ కి ర్యాలీగా వెళ్లి మాకు పోలవరం స్ట్రక్చర్ వాల్యుయేషన్ ఆర్ అండ్ ఆర్ పునరావాసం మినహాయింపు భూమికి భూమి ఇవ్వాలని ఐ టి డి ఏ ఆఫీసులో ఎ పి ఓ మేడం కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది మేడం వెంటనే స్పందించి పై అధికారులకు తెలియజేస్తామని చెప్పడం జరిగింది ఈ కార్యక్రమంలో ముల్లూరు గ్రామపంచాయతీ సర్పంచి ఎంపీటీసీ ముల్లూరు గ్రామ పోలవరం నిర్వాసితులు ప్రజలు పాల్గొనడం జరిగింది.

## దెబ్బతిన్న రోడ్లకు తక్షణ మరమ్మతులు చేపట్టాలని బీఆర్ఎస్ ఆందోళన



దమ్మపేట ప్రతి నిది నేటి శుభోదయ-: భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రేగ కాంతారావు పిలుపు మేరకు, అశ్వారావుపేట నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ ఇంచార్జ్ మెచ్చా నాగేశ్వరరావు ఆదేశాలపై మండల వ్యాప్తంగా బీఆర్ఎస్ శ్రేణులు రహదారి సమస్యలపై ఆందోళన చేపట్టారు.మండల అధ్యక్షులు దొడ్డా రమేష్ ఆధ్వర్యంలో ఎంపీడీఓ కార్యాలయం వద్ద బీఆర్ఎస్ కార్యకర్తలు కాంగ్రెస్ ప్రభుత్వంపై నినాదాలతో నిరసన తెలిపారు. అనంతరం ఎంపీడీఓకు వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా అధ్యక్షుడు దొడ్డా రమేష్ మాట్లాడుతూ, మండలంలోని దెబ్బతిన్న రహదారులకు తక్షణమే మరమ్మతులు చేయాలని డిమాండ్ చేశారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం కాలంలో మంజూరైన పనులు 70% పూర్తయ్యాయని, అయితే కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లు గడిచినా మిగిలిన పనులపై పట్టించుకోవడం లేదని ఆరోపించారు. వెంటనే ఆ పనులను పూర్తి చేయడంతో పాటు గ్రామ పంచాయతీల్లో పేరుకుపోతున్న అనేక సమస్యలను పరిష్కరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ దారా మల్లిఖార్జునరావు, మండల ఉపాధ్యక్షుడు గాజుబోయిన యేసుబాబు, మాజీ సర్పంచ్ ఉయ్యాల చిన వెంకటేశ్వరరావు, యువజన విభాగ నియోజకవర్గ అధ్యక్షులు యార్లగడ్డ శ్రీనివాసరావు, నాయకపోడు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు రావుల శ్రీనివాసరావు, మహేష్, మాజీ ఎంపీటీసీ కాసిని శ్రీను, బీసీ సంఘం నాయకులు తాళ్ల వెంకటేశ్వరరావు, మండల నాయకులు సోడెం గంగరాజు, కుకలకుంట రవి, అబ్దుల్ జిన్న, కోర్స వెంకటేశ్వరరావు, ఎస్సీ సెల్ నాయకులు మద్దెల పుల్లారావు, తోలేం మల్లేశ్వరావు, వల్లెపు నాగేశ్వరావు, కేసిన మధు, వాడపల్లి ఆనంద్రావు, మిడత లక్ష్మీనారాయణ, గణేష్, నూతి అజయ్, మడిపల్లి పోలయ్య తదితరులు పాల్గొన్నారు.

## ‘ప్రతిపాదిత విలీన గ్రామాల్లో ఎన్నికలు నిర్వహించాలి..’

**మున్సిపల్ శాఖ మంత్రి పొంగూరు నారాయణతో**
**రాజానగరం ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ..!!**
**విలీన గ్రామాల సమస్యను పరిష్కరించాలి**
**ప్రత్యేక అధికారులు పాలనలోని గ్రామాల్లో**
**కనీస సదుపాయాల కల్పనలపై దృష్టి సారించాలి.**
**స్థానిక ప్రధాన అంశాలను మంత్రి దృష్టిలో పెట్టిన ఎమ్మెల్యే బలరామకృష్ణ**




రాజమహేంద్రవరం, నేటి శుభోదయ ప్రతినిధి(ఏ.కె): ప్రజా పరిపాలన సజావుగా కొనసాగాలంటే ప్రతిపాదిత విలీన గ్రామాల్లో కూడా ఎన్నికలు నిర్వహించాలని, అప్పుడే ఆయా ప్రాంతాలు అభివృద్ధి



చెందుతాయని రాజానగరం నియోజకవర్గ ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ అన్నారు. తూర్పుగోదావరి జిల్లా రాజానగరం నియోజకవర్గం లోని రాజమహేంద్రవరం మున్సిపల్కార్పొరేషన్ లో ప్రతిపాదిత గ్రామపంచాయతీలు అభివృద్ధి కి నోచుకోవడం లేదని స్థానిక ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ తెలిపారు. రాజమహేంద్రవరం నగరపాలక సంస్థ కార్యాలయంలో జరిగిన సమీక్ష సమావేశానికి మంత్రి పి. నారాయణ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బలరామకృష్ణ మంత్రి నారాయణతో కొద్దిసేపు మాట్లాడారు. ఈ గ్రామాల్లో ఎన్నికలు జరగక పోవడంతో కేంద్ర నిధులు విడుదల కావడం లేదని మంత్రి నారాయణతో చెప్పారు. ఆర్థిక పరిపుష్టి లేక ఆ గ్రామాలు అభివృద్ధి కి నోచుకోవడం లేదన్నారు. జిల్లా ఉన్నతాధికారులు ప్రత్యేక అధికారుల కావడంతో గ్రామాల సమస్యల పరిష్కారం కావడంలో జాప్యం జరుగుతోందని వివరించారు. కనీస సదుపాయాలు కల్పించేలా ప్రత్యేక అధికారులు దృష్టి పెట్టాలని కోరారు. రాజానగరం నియోజకవర్గం లోని ప్రతిపాదిత విలీన గ్రామాల్లో ఎన్నికలు నిర్వహించాలని కోరారు. పుష్కరాల దృష్ట్యా రాజానగరం నియోజకవర్గం చాలా కీలక ప్రాంతమని అందుకు అనుగుణంగా నియోజకవర్గానికి పుష్కర నిధులు విడుదలలో ప్రాధాన్యత ఇవ్వాలని బలరామకృష్ణ కోరారు.

# గుడివాడ నియోజకవర్గం అభివృద్ధికి నిరంతరం శ్రమిస్తా

**ఎమ్మెల్యే వెనిగండ్ల రాము**
**పుట్టగుంట గ్రామంలో ప్రజా దర్బార్ నిర్వహించిన ఎమ్మెల్యే**
**ప్రజల నుండి 128 సమస్య అర్జీలను స్వీకరించిన ఎమ్మెల్యే...ఇళ్ల స్థలాలు,గృహ నిర్మాణ సమస్యలపై అత్యధిక అర్జీలు**
**సంబంధిత శాఖల అధికారులతో మాట్లాడి....**
**సమస్యల పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకున్న ఎమ్మెల్యే రాములి**
**గ్రామాల అభ్యున్నతి...ప్రజా సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నా:ఎమ్మెల్యే రాము**



నందివాడ, అక్టోబర్ 19 ( అజయ్ నారగాని - నేటి శుభోదయ ) గుడివాడ నియోజకవర్గ అభివృద్ధికి నిరంతరం శక్తి వంచన లేకుండా



శ్రమిస్తానని గుడివాడ ఎమ్మెల్యే రాము వెనిగండ్ల పేర్కొన్నారు. నందివాడ మండలం పుట్టగుంట సచివాలయం వద్ద బుధవారం ఎమ్మెల్యే రాము ప్రజా దర్బార్ నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు, కూటమి నేతలతో కలిసి ఎమ్మెల్యే రాము ప్రజల నుంచి అర్జీలను స్వీకరించి...సమస్యలు తెలుసుకున్నారు.ప్రజల నుండి 128 సమస్యల అర్జీలను ఎమ్మెల్యే రాము అందుకున్నారు. ఇళ్ల స్థలాలు, గృహ నిర్మాణ సమస్యలపై అత్యధికంగా అర్జీలు రావడంతో రెవెన్యూ అధికారులతో మాట్లాడిన ఎమ్మెల్యే వాటి పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకున్నారు. గ్రామంలో ఆర్టీసీ బస్సులు అగడం లేదని ఫిర్యాదులు చేయడంతో, గుడివాడ డిపో అధికారులతో మాట్లాడన ఎమ్మెల్యే రాము సమస్యను పరిష్కరించారు. ఇతర సమస్యలపై సంబంధిత శాఖల అధికారులతో మాట్లాడిన ఎమ్మెల్యే రాము అత్యధిక సమస్యల పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకున్నారు.సాంకేతిక , ఆర్థికపరమైన సమస్యల పరిష్కారానికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని ప్రజాదర్బార్ లో పాల్గొన్న ప్రజలకు ఎమ్మెల్యే రాము భరోసా ఇచ్చారు.అనంతరం ఎమ్మెల్యే రాము మాట్లాడుతూ ప్రజల్లో ఒకడిగా ఉంటూ వారి సమస్యలను పరిస్కరించడం తన బాధ్యతగా భావిస్తున్నానని పేర్కొన్నారు. అందుకే నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలో ప్రజా సమస్యల.. పరిష్కార వేదిక నిర్వహిస్తున్నట్లు చెప్పారు. నందివాడ మండలంలో తాగునీటి సమస్యలు తగ్గించామని, కోట్లాది రూపాయలతో అనేక గ్రామాల్లో రోడ్లు వేసామని, విద్యుత్ సమస్యలు పరిష్కరించామని ఆయన చెప్పారు. గ్రామాల అభివృద్ధి, ప్రజా సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నట్లు తెలిపారు. ఆర్థికపరమైన అంశాల పరిష్కారంలో కొంత ఆలస్యం ఉన్నా వాటిని పరిష్కరించడం మాత్రం పక్కా అని ఎమ్మెల్యే రాము స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో గుడివాడ జనసేన ఇన్చార్జి బూరగడ్డ శ్రీకాంత్, గుడివాడ మార్కెట్ యార్డ్ చైర్మన్ చాట్రగడ్డ రవికుమార్, మండల టిడిపి అధ్యక్షుడు దానేటి సన్యాసిరావు, టిడిపి నాయకులు చేకూరు



జగన్మోహన్రావు, నందివాడ తాసిల్దార్ గురుమూర్తి రెడ్డి, ఎంపీడీఓ మల్లేశ్వరి, పంచాయతీ కార్యదర్శి సందీప్, అగ్రికల్చర్ భాను ప్రకాష్, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ రూపేష్, హౌసింగ్ ఎ. ఇ. సూరిబాబు,ఎం. ఇ. ఓ డేవిడ్ రాజ్,ఆర్. ఐ. గణేష్, స్పెషలిస్ట్ డిపార్ట్మెంట్ ఎ. డి. ప్రసాద్, డ్రైనేజ్ డి. ఇ. నాగేంద్ర, ఏపీ కళింగ కార్పొరేషన్ డైరెక్టర్ మజ్జాడ నాగరాజు, టిడిపి నాయకులు సాంబశివరావు, యేసుపాదం, కుంటం రాజు,రామకూరి సాల్మన్ రాజ్, యార్లగడ్డ రవిబాబు, డొక్కు మాల శ్రీకాంత్, పుట్టగుంట గ్రామ నాయకులులి మద్దాలి ఇస్సాక్, ప్రదీప్ కుమార్, ప్రసాద్,గ్రామ సర్పంచ్ భాస్కర్ రెడ్డి, సచివాలయ ఉద్యోగులు, పెద్ద సంఖ్యలో గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఏ.ఎస్.డి.ఎస్.సంస్థ కార్యక్రమాలకు కోలమనం లేదు...

**ఏజెన్సీలో అందరివాడిగా అనేక సేవా కార్యక్రమాలు...**
**పట్టువదలని విక్రమార్కుడు గాంధీ బాబు...**
**వీరనారిమణి ఝాన్సీ లక్ష్మీ బాయ్,జన్మదిన సందర్భంగా!బాలల దినోత్సవ వేడుకలో...**
**తహసీల్దార్ సరస్వతీ...**
**ఎస్సై సంతోష్ కుమార్...**
**ఐ.సి.డి.ఎస్,అధికారిని...**
**విద్యాశాఖ అధికారి లక్ష్మీ నారాయణ...**



వి.ఆర్.పురం,నవంబర్18(నేటి శుభోదయ ప్రతినిధి)పట్టువదలని విక్రమార్కుడు మన ఏ.ఎస్.డి.ఎస్,సంస్థ చైర్మన్ జాతీయ అవార్డు గ్రహీత ఉండవల్లి గాంధీబాబుని,తహశీల్దార్ సరస్వతీ,ఎం.ఈ.ఓ,లక్ష్మీ నారాయణ,స్పష్టంచేశారు. బుధవారం, వీరనారీమణి ఝాన్సీలక్ష్మీ బాయ్,జన్మదినం,బాలల దినోత్సవం




ఈసందర్భంగా,ఏ.ఎస్.డి.ఎస్,సంస్థ ప్రాంగణంలో,జాతీయ అవార్డు గ్రహీత,సంస్థ అధినేత,ఉండవల్లి గాంధీబాబు,పర్యవేక్షణలో!జ్యోతి



ప్రజ్వలనచేసి కార్యక్రమాలు ప్రారంభించారు.తహశీల్దార్ సరస్వతీ,ఐ.సి.డి.ఎస్,అధికారిని,వరరామచంద్రాపురం,ఎస్సై సంతోష్ కుమార్, జడ్పీ.టి.సి,వాళ్ళ రంగారెడ్డి, మాజీ,జడ్పీ.టి.సి,ముత్యాల రామారావు, ఆశీనులైన!ఈవేదికపై, తహశీల్దార్ సరస్వతీ,ఏం.ఈ.ఓ, (విద్యాశాఖ అధికారి),లక్ష్మీ నారాయణ,మాట్లాడుతూ నవంబర్14.న బాలల దినోత్సవం సందర్భంగా నిర్వహించాల్సిన కార్యక్రమాన్ని వీరనారీమణి ఝాన్సీ లక్ష్మీబాయి,పుట్టినరోజు సందర్భంగాఈవేడుకల్ని జరుపుకోవడం ఆయన కమిట్మెంట్ ని తెలియజేస్తుందన్నారు.ఝాన్సీ లక్ష్మీ బాయ్ 1828 నవంబర్19 న జరుపుకోవడం,ఈకార్యక్రమానికి ఏ.ఎస్.డి.ఎస్.సంస్థ వేదిక కావడం అతిరథమహారధుల నడుమ మాట్లాడటం,అద్భుతమైన అవకాశంగా భావిస్తున్నానని తెలిపారు.జాతీయస్థాయి అవార్డు గ్రహీత,ఏ.ఎస్.డి.ఎస్.సంస్థ అధినేత ఉండవల్లి గాంధీ బాబు,సేవలు చెప్పుకుంటూపోతే



సాయంత్రం వరకు,చెప్పొచ్చన్నారు. గోదావరి వరదలు సంభవిస్తే వర్షానికి తడవకుండా,బరకాలు, చిన్న పిల్లలకు పాలు,బ్రెడ్డు,వరద బాధిత కుటుంబాలకు బియ్యం, నూనె,కందిపప్పు,దోమ తెరలు, ఇలాఎన్నోకార్యక్రమాలకు నిలయంగా ఈసంస్థ నిలిచిందని చెప్పారు. ఏది ఏమైనా ఏజెన్సీ ప్రాంతసమస్యలు,జీవనశైలీ ప్రతీ ఒక్కకార్యక్రమాన్ని అంకుటిత పట్టుదలతో చేయడం ఆయన కమిట్మెంట్ కు నిదర్శనమని వివరించారు. ఏ.ఎస్.డి.ఎస్,సంస్థ కార్యకలాపాలకు కొలమానం లేదని చెప్పారు.వర్షాకాలంలో ప్రతీ ఒక్కరికీ వైద్య సేవలు అందించేందుకు ఆయన సేవలు చేసేందుకు ఎన్నోమెడికల్ క్యాంపులుఏర్పాటుచేసి, ఎంతో మందికి వైద్య సేవలు అందించారని, ఎంతోమంది ప్రాణాలు కాపాడిన ప్రాణదాతని ఆయన అభివర్ణించారు. పిల్లల మనోవికాశం పెంపొందించే విధంగా4 మండలాల విద్యార్థినీలు ఆటలు నృత్యాలు ఆకట్టుకున్నాయని వివరించారు.పెద్దార్కుర్ పాఠశాల ఉపాధ్యాయురాలు అపర్ణ, మాట్లాడుతూ!విద్యారంగంలో పెనుమార్పులుచెందాయని,విద్యా వ్యవస్థ పునాదులు,ప్రస్తుతం బలంగా పడ్డాయని,ప్రతీ విద్యార్థినీ ఒక ఝాన్సీలక్ష్మీబాయిలా సహాసోపేతంగా విద్యను అభ్యశించి ఉన్నతమైన స్థానాన్ని పొందాలని సూచించారు.మనం ఇక్కడ ఇంత స్వేచ్ఛగా మాట్లాడుతున్నా!స్వేచ్ఛగా తిరుగుతున్నా,స్వేచ్ఛగా నిద్రపోతున్నా,అంత సోల్జర్స్ వల్లనేనని ప్రతీఒక్కరు గుర్తించాలని,ఆదిశగా సన్నద్ధం కావాలని కోరారు.భారత ప్రధాని తీసుకుంటున్న ప్రతీఒక్క చర్యల్లో భాగంగా! నేడు ఈ కార్యక్రమంఇక్కడ నిర్వహించడం మనఅందరికీ ఏ.ఎస్.డి.ఎస్,

ఈప్లాట్ ఫాం ఏర్పాటుఅద్భుతంమని ఆమె చెప్పారు. జడ్పీ.టి.సి,వాళ్ళ రంగారెడ్డి,మాట్లాడుతూ సేవా కార్యక్రమాలతో పాటు,ఎన్నో కార్యక్రమాలు చేస్తున్నారని అన్నారు. గిరిజానాభివృద్ధి కోసం, గ్రామాల్లో ప్రత్యేకమైన షెడ్డు వసతి ఏర్పాటు చేసుకొని,గ్రామ సమస్యలు మాట్లాడుకోవడం సంస్థ ద్వారా అధికారులు దృష్టి తీసుకువెళ్లడం ఆ ప్రాంతంలో నైతికంగా అభివృద్ధి సాధించేందుకు కావాల్సిన ఏర్పాట్లు తోడ్పాటు అందించడం కోసం ఏ.ఎస్.డి.ఎస్, సంస్థకృషిఅద్భుతంగా ఉందన్నారు.ఈ కార్యక్రమాన్ని, ఆట పాటల





మధ్య ఎక్కడా కన్ఫ్యూజ్ కాకుండా అద్భుతమైన కార్యక్రమం నిర్వహించడం సంస్థ చైర్మన్ ఉండవల్లి గాంధీబాబు,కు మాత్రమే సాధ్యమన్నారు .సి.డి.పి.వో,వి మల్లిక, మాట్లాడుతూ! నేను ఉద్యోగ నిర్వహణలో భాగంగా ఎన్నో పట్టణాలు,మండలాలు, గ్రామాలు,ఉద్యోగ బాధ్యతల్లో భాగంగా తిరిగి పనిచేశానని,సేవా కార్యక్రమాలు నిర్వహించే! ఏ.ఎస్.డి.ఎస్,సంస్థ సేవలుఅద్భుతంగా ఉన్నాయని, బాలలదినోత్సవం ప్రతీ ఒక్కరిని ఆకట్టుకుందని, చైర్మన్ గాంధీబాబు, ప్రయత్నం అద్భుతమని అన్నారు.కస్తూరి బాయి,పాఠశాల విద్యార్థినీలు పల్లె గీతాలతో అద్భుతమైన ప్రదర్శన చేశారు. మినీగురుకుల పాఠశాల విద్యార్థినిలు వినూత్నమైన ప్రదర్శన చేసి ఔరా అనిపించారు. మంచిగా పెర్ఫార్మెన్స్ చేసిన విద్యార్థినీలకు బహుమతులు అందజేశారు.పౌష్టికాహారం సంబంధించి స్టాల్ ఏర్పాటు చేశారు.ఈస్టాల్ పలువురిని ఆకట్టుకుంది.కార్యక్రమ ప్రాంగణంలో మెడికల్ క్యాంపు ఏర్పాటు చేశారు.ఈకార్యక్రమంలో సంస్థ సిబ్బంది,రెండు మండలాల్లో వివిధ పాఠశాలల!నుండి విద్యార్థినిలు ఉపాధ్యాయులు, విచ్చేసి కార్యక్రమాలు తిలకించారు. తెలుగుదేశంపార్టీ అధ్యక్షులు బొర్రా నరేష్ కుమార్,సొసైటీ చైర్మన్ గొంది చంద్రయ్య,సూపర్ వైజర్ పద్మావతి, వనజాక్షి,సత్యవతి,వెలుగు సిబ్బంది,తదితర కార్యాలయాల సిబ్బంది తదితరులు హాజరయ్యారు.

# అభివృద్ధి,సంక్షేమ కార్యక్రమాలతో రాష్ట్రం పచ్చగా ఉంది

**గుడివాడ ఎమ్మెల్యే వేనిగండ్ల రాము**
**నియోజకవర్గ పరిధిలోనీ రైతాంగానికి మంజూరైన...**
**అన్నదాత సుఖీభవ చెక్కును ఆవిష్కరించిన ఎమ్మెల్యే**
**మంచి చేస్తే ప్రజలు గుర్తుపెట్టుకుంటారు....**
**చెడు చేస్తే పాతాళానికి తొక్కేస్తారు**

గుడివాడ, నవంబర్ 19 ( అజయ్ నారగాని- నేటి శుభోదయ ) ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వ పాలనలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలతో రాష్ట్రం పచ్చగా ఉందని గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము అన్నారు. రైతాంగ సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆయన పునరుద్ఘాటించారు. గుడివాడ నియోజకవర్గ పరిధిలో అన్నదాత సుఖీభవ - పీఎం కిసాన్ పథకం రెండో విడత నిధుల పంపిణీ కార్యక్రమం గుడివాడ మార్కెట్ యార్డ్ ప్రాంగణంలో బుధవారం మధ్యాహ్నం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా కడప జిల్లా చినదాసరిపల్లిలో సీఎం చంద్రబాబు పాల్గొన్న అన్నదాత సుఖీభవ కార్యక్రమాన్ని రైతులు మరియు కూటమినేతలతో కలిసి ఎమ్మెల్యే రాము ప్రత్యక్ష ప్రసారం ద్వారా తిలకించారు. అనంతరం గుడివాడ నియోజకవర్గ పరిధిలోని 11వేల 168 మంది రైతులకు మంజూరైన రూ.7.44 కోట్ల జంబో చెక్కును రైతులు మరియు కూటమినేతలతో కలిసి ఎమ్మెల్యే రాము ఆవిష్కరించారు. కార్యక్రమంలో భాగంగా జరిగిన సభలో ఎమ్మెల్యే రాము మాట్లాడారు. రైతే రాజన్నది మొదటి నుండి టిడిపి సిద్ధాంతమన్నారు.విజన్ ఉన్న చంద్రబాబు నాయకత్వంలో, ఇచ్చిన ప్రతి హామీని కూటమి ప్రభుత్వం అమలు చేస్తుందన్నారు. సూపర్ సిక్స్ సూపర్ హిట్ అయిందనడానికి మరో నిదర్శనమే రైతాంగానికి రెండో విడత అన్నదాత సుఖీభవ - పీ.ఎం కిసాన్ నిధులు విడుదల చేయడమేనన్నారు.గత ప్రభుత్వంలో రైతాంగ అనుబంధ వ్యవస్థలను సర్వ నాశనం చేశారని, కనీసం పండించిన




ధాన్యాన్ని అమ్ముకోవడానికి రైతులు అష్ట కష్టాలు పడేవారని, కొద్దిపాటి వర్షాలకే కాలువలు పొంగి రైతాంగం ఎంతో నష్టపోయారని నాటి రోజులను ఎమ్మెల్యే రాము గుర్తు చేసుకున్నారు. కూటమి ప్రభుత్వ పాలనలో కాలువలను ఆధునికరించడం, రైతాంగ సమస్యలను పరిష్కరించడంతో పాటుగా, అనుబంధ వ్యవస్థలన్నిటిని గాడిలో పెట్టిన సీఎం చంద్రబాబు తమది రైతు ప్రభుత్వం అని నిరూపించుకున్నారని ఎమ్మెల్యే రాము అన్నారు.తుఫాన్ సమయంలో స్ఫూర్తి దాయకంగా పనిచేసిన కూటమి నాయకులను ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాము అభినందించారు. మంచి చేస్తే ప్రజలు గుర్తుపెట్టుకుంటారని, చెడు చేస్తే పాతాళానికి తొక్కేస్తారని ఆయన అన్నారు. ప్రధాని మోడీ - సీఎం చంద్రబాబు - డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ నాయకత్వంలో రాష్ట్రం అన్ని రంగాల్లో సమగ్రంగా అభివృద్ధి చెందుతుందని పేర్కొన్న ఎమ్మెల్యే రాము గుడివాడ అభివృద్ధికి సహకరిస్తున్న కూటమి నాయకత్వానికి ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో జనసేన ఇన్చార్జి బూరగడ్డ శ్రీకాంత్, గుడివాడ టిడిపి అబ్జర్వర్ నూకాలమ్మ యాదవ్, గుడివాడ ,గుడ్లవల్లేరు మార్కెట్ యార్డుల చైర్మన్లు చాట్రగడ్డ రవికుమార్, పొట్లూరి రవి, గుడివాడ బిజెపి కన్వీనర్ దావులూరి సురేంద్రబాబు, గుడివాడ,రూరల్ నందివాడ మండలాల టిడిపి అధ్యక్షులు దింట్యాల రాంబాబు, వాసే మురళి, దానేటి సన్యాసిరావు, సీనియర్ టిడిపి నాయకులు డాక్టర్ గోర్జి సత్యనారాయణ, చేకూరు జగన్మోహన్రావు, పంద్రాజు సాంబయ్య, కళింగా కార్పొరేషన్ డైరెక్టర్ మజ్జాడ నాగరాజు, తెలుగు మహిళా అధ్యక్షురాలు యార్లగడ్డ సుధారాణి, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ గోరిపర్తి సుబ్బారావు, కొండలమ్మ అమ్మవారి దేవస్థానం చైర్మన్ ఈడే మోహన్,గోకవరపు సునీల్, వ్యవసాయ శాఖ ఏడిఏ కరుణ, డి.సిలు కుటుంబరావు, ఆంజనేయులు, బొమ్మనబోయిన ఏసుబాబు, గుడివాడ నియోజకవర్గ పరిధిలోని రైతు సంఘ నాయకులు, నీటి సంఘాల కమిటీ సభ్యులు, కూటమి నాయకులు, వ్యవసాయ శాఖ అధికారులు పాల్గొన్నారు.

# ఇందిరా గాంధీ సేవలు చిరాస్మరణీయం

### జిల్లా మహిళా అధ్యక్షురాలు జ్యోతి భీమ్ భరత్




కేశంపేట ప్రతినిధి (నేటి శుభోదయ):దివంగత మాజీ ప్రధాని ఇందిరాగాంధీ దేశానికి చేసిన సేవలు తిరస్మరణియమని జిల్లా మహిళ అధ్యక్షురాలు జ్యోతి బీమ్ భరత్ అన్నారు.బుధవారంమండల కేంద్రంలో మహిళా అధ్యక్షురాలు గుండె రాణి ఆధ్వర్యంలో ఇందిరాగాంధీ జయంతి సందర్భంగా ఆమె చిత్రపటానికి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వీరేష్ తో పాటు జ్యోతి బీమ్ భారతి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ..దేశ ప్రధానిగా బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం అనేక సంక్షేమ పథకాలు అమలు చేశారన్నారు.సామాజిక, రాజకీయ సాంస్కృతిక,ఆర్థిక రంగాలలో రాణించిన ఇందిరా గాంధీ భారత దేశ ఖ్యాతిని ప్రపంచానికి చాటి చెప్పారని కొనియాడారు. ఆమె స్ఫూర్తితో యువత ముందుకు సాగాలన్నారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్లు భాస్కర్ గౌడ్, కర్ణాకర్, తాలూకా మహిళా అధ్యక్షురాలు పిట్టల రజిత, అనసూయమ్మ, కాంగ్రెస్ నాయకులు లక్ష్మయ్య, నర్సింలు,కోడూరి రాములు,తుమ్మల గోపాల్, గ్యార సురేష్, ప్రకాష్ గౌడ్, రావుల పెంటయ్య, ఎండి,ఆమేర్,నాగిళ్ల భాస్కర్, కోడూరి నరసింహ, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## కోరుకొండ శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారి ఆలయంలో కార్తీక మహా అన్న సమారాధన, అఖండ దీపారాధనకు మూడు లక్షల రూపాయలు విరాళం అందించిన 'రుడా' చైర్మన్ బొడ్డు వెంకటరమణ చౌదరి..

### ఆలయంలో ప్రత్యేక పూజలు, దీపారాధనలు నిర్వహించిన బొడ్డు వెంకటరమణ చౌదరి దంపతులు..

కోరుకొండ, నేటి శుభోదయ ప్రతినిధి (ఏ.కె): తూర్పుగోదావరి జిల్లా కోరుకొండలో ప్రసిద్ధి చెందిన శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి ఆలయంలో కార్తీకమాసం నెల పొడవునా ఎంతో వైభవోపేతంగా





అఖండ దీపారాధన, మహా అన్న సమారాధన విజయవంతంగా కొనసాగుతున్నాయి. దాతలు, భక్తుల, గ్రామస్తుల సహాయ సహకారాలతో నిరాటంకంగా కొనసాగుతున్న ఈ ఆధ్యాత్మిక కార్యక్రమానికి రాజమహేంద్రవరం 'రుడా' చైర్మన్, రాజానగరం నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ బొడ్డు వెంకటరమణ చౌదరి మూడు లక్షల రూపాయలు విరాళాన్ని అందించారు. ఆలయ అభివృద్ధి కమిటీ, గ్రామస్తుల సారథ్యంలో కొనసాగుతున్న కార్తీక మహా అన్న సమారాధనలో వేలాదిమంది భక్తులు పాల్గొని అన్నప్రసాదాలు స్వీకరిస్తున్నారు. కార్తీక మాసం నెల పొడవున జరుగుతున్న ఈ మహాక్రతువుకు బొడ్డు వెంకటరమణ చౌదరి తన వంతుగా మూడు లక్షల రూపాయలు విరాళాన్ని అందివ్వడంతో అపార్టీ నాయకులు, కూటమి శ్రేణులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. అంతేకాకుండా కుటుంబ సభ్యులతో విచ్చేసి ఆయన ఆలయంలోను, స్వామివారి కొండ మెట్ల మీద ప్రత్యేక పూజలు, దీపారాధనలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, కూటమి శ్రేణులు, భక్తులు పాల్గొన్నారు





# ఎట్టకేలకు వారధి పూర్తి...




వి.ఆర్.పురం,నవంబర్18(నేటి శుభోదయ ప్రతినిధి): ఏదొరకంగా ఎట్టకేలకు అన్నవరం తాత్కాలిక వారధి పూర్తిస్థాయిలో రాకపోకలకు అందుబాటులోకి వచ్చింది.సుమారు50 గ్రామాల ప్రజలు ఒక్కసారిగా సంతోషం వ్యక్తం చేస్తున్నారు. స్వాతంత్ర్యం వచ్చి 78 ఏళ్ళు వచ్చినా నేటికీ ఏజెన్సీలో ఆర్-బి,రోడ్లు పంచాయతీ రోడ్లు అస్తవ్యస్తంగానే ఉన్నాయి.చిన్న,చిన్న,చప్టలు బలహీనంగా ఉండి బస్సు రాకపోకలకు అంతరాయం కలుగిస్తున్నాయి.అంతర్గత దార్లు ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుతున్నారు. ఏది ఏమైనా అన్నవరం తాత్కాలిక వారధి ప్రజలకు కొంత ఉపశమనం కలిగించింది.

## నాణ్యమైన పంట సత్వరమే కొనుగోలు చేయాలి

## తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత జౌళి శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వర రావు

### ధాన్యం, పత్తి పంటల కొనుగోలుపై సంబంధిత అధికారులతో సమీక్షించిన మంత్రి తుమ్మల




ఖమ్మం, నేటి శుభోదయ ::: నాణ్యమైన పంట సత్వరమే కొనుగోలు చేయాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత జౌళి శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వర రావు తెలిపారు. మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వర రావు బుధవారం కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తో కలిసి ధాన్యం, పత్తి పంటల కొనుగోలుపై సంబంధిత అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాలలో నాణ్యత పరిశీలించి కొనుగోలు చేసిన తర్వాత రైస్ మిల్లుల వద్ద ఎటువంటి కోతలు విధించడానికి వీలు లేదని స్పష్టం చేశారు. గన్ని బ్యాగులు, టార్పాలిన్ కవర్లు అందుబాటులో పెట్టుకోవాలని, ధాన్యం తేమ శాతం రాగానే వెంటనే కొనుగోలు పూర్తి చేసి రైస్ మిల్లులకు తరలించాలని అన్నారు. కౌలు రైతు వద్ద నుంచి కూడా పత్తి పంట మద్దతు ధరకు కొనుగోలు చేయాలని, ధాన్యం కొనుగోలు అనుసరిస్తున్న విధానాన్ని పత్తి పంట కొనుగోలుకు పాటించాలని అన్నారు. తేమ శాతం గ్రామాలలోనే చెక్ చేసుకునేలా చూడాలని అన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు డాక్టర్ పి. శ్రీజ, పి. శ్రీనివాస రెడ్డి, ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ కమీషనర్ అభిషేక్ అగస్త్య, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి డి. పుల్లయ్య, డిఎస్ఓ చందన్ కుమార్, డిసిఓ గంగాధర్, సివిల్ సప్లైస్ డి ఎం శ్రీలత, సంబంధిత శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.







# బాలల హక్కుల పరిరక్షణలో సమాజంలోని ప్రతి ఒక్కరి పాత్ర కీలకం...

### ఘనంగా బాలల దినోత్సవ వారోత్స వేడుకలు...

### బాలలో సృజనాత్మక పెంచుట మరియు అభివృద్ధి అందరి బాధ్యత!ధ్యేయం...

### ఏ.ఎస్.డి.ఎస్.సంస్థ చైర్మన్ ఉండవల్లి గాంధీ బాబు..




వి.ఆర్.పురం,నవంబర్18(నేటి శుభోదయ ప్రతినిధి): అల్లూరి సీతారామరాజు జిల్లా,వరరామచంద్రాపురం, మండలం,రేఖపల్లి ఏ.ఎస్.డి.ఎస్,సంస్థ ఆధ్వర్యంలో 2025 నవంబర్19న ఘనంగా బాలల దినోత్సవ వారోత్సవాలు నిర్వహించబడ్డాయి.బాలల హక్కుల సంరక్షణలో ప్రభుత్వం మాత్రమే కాదు, ప్రతి పౌరుడూ తన వంతు బాధ్యతగా పాల్గొనాలని,సంస్థ చైర్మన్ ఉండవల్లి గాందిబాబు, పిలుపునిచ్చారు.బుధవారం,ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,



పిల్లలుసమగ్రంగాఅభివృద్ధి చెందాలంటే కుటుంబం, పాఠశాలలు,ప్రభుత్వం ఇలా అన్నీ రంగాలు సమన్వయంతో ముందుకు రావాల్సిన అవసరం ఉందని వివరించారు.పిల్లలు విద్య, ఆరోగ్యం,రక్షణ వంటిఅంశాల్లో పూర్తి అవకాశాలు పొందేలా సామాజిక అవగాహన పెంపొందించడమే కాదు, కార్యాచరణలో క్రమబద్ధత అవసరమని ఆయన సూచించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "పిల్లల భవిష్యత్తు దేశ భవిష్యత్తు.అందువల్ల వారిని సురక్షితంగా,ఆరోగ్యవంతంగా మరియు విద్యావంతులుగా తీర్చిదిద్దడం మన అందరి సంయుక్త కర్తవ్యంఅన్నారు. అన్ని శాఖలు ఒకే వేదికపైకి వచ్చి సమన్వయంతో పనిచేస్తే మాత్రమే బాలల హక్కుల రక్షణ,అభివృద్ధి మరియు సంక్షేమం సాధ్యమవుతుందని ఆయన పేర్కొన్నారు.ప్రభుత్వ పథకాల అమలుతోపాటు గ్రామస్థాయి అవగాహనకార్యక్రమాలు, పాఠశాలలలో బాలల హక్కులపై చర్చలు,తల్లిదండ్రులలో విద్య ప్రాధాన్యతపై స్పష్టత రావడం వల్లనే పిల్లల భవిష్యత్తు బలపడుతుందని తెలిపారు. బాలల సంక్షేమాన్ని కాపాడేందుకు స్థానికసంస్థలు,ఉపాధ్యాయులు, అధికారయంత్రాంగం కలిసికృషి చేయాలని గాందిబాబు పిలుపునిచ్చారు.పిల్లల హక్కులు కేవలం చట్టపరమైన అంశం మాత్రమే కాకుండా నైతిక భాధ్యతగా కూడా ప్రతి ఒక్కరూ భావించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వి.ఆర్.పురం మండల తహశీల్దార్ సరస్వతి పాల్గొని పిల్లల మనోవికాసంపై తన అభిప్రాయాలను పంచుకున్నారు. కార్యక్రమంలోపాల్గొన్న నాలుగు మండలాల పిల్లల డాన్సులు ప్రత్యేక ఆకర్షణ అయ్యాయి.పిల్లల మనోవికాసాన్ని ప్రోత్సహించే విధంగాజరిగిన ఈవారోత్సవాల్లో ఉత్తమ డాక్టర్, ఉత్తమ టీచర్, ఉత్తమ ఐ.సి.డి.ఎస్ సిబ్బంది, ఉత్తమ విద్యార్థులు తదితర







రంగాలలో సేవలందించిన 61 మందికి మెమెంటోలు,అభినందన పత్రాలు అందజేయగా, ఏ.ఎస్.డి.ఎస్ అధినేత వి. గాంధీబాబు, అందరినీ అభినందించారు.జడ్.పి.టి.సి.వాళ్ళ రంగారెడ్డి,సర్వీస్ అందిస్తున్న వారిని సన్మానించడం మరియు పిల్లలలో బాధ్యత, కట్టుబాటు పెంపొందించే విధంగా మంచి కార్యక్రమాలు నిర్వహిస్తున్న ఏ.ఎస్.డి.ఎస్ సంస్థ పట్లతన ప్రశంసలను తెలిపారు. కార్యక్రమంలో ముత్యాల రామ రావు,సబ్ ఇన్స్పెక్టర్ సంతోష్ కుమార్,కూనవరం ఐ.సి.డి.ఎస్ సి.డి.పి.ఓ! వి మల్లిక,సూపర్వైజర్ పద్మావతి, నాయోమిరాణి, వనజా, చింతూరు ఐ.సి.డి.ఎస్ సూపర్వైజర్ వి సత్యవతి,మండల విద్యాధికారి లక్ష్మీనారాయణ, వెలుగు సిబ్బంది, ఏ.ఎస్.డి.ఎస్ సంస్థ సిబ్బంది, అంగన్వాడీ టీచర్లు ముఖ్యంగా పాల్గొనగా, పిల్లలకోసం ప్రత్యేక పౌష్టికాహారం స్టాల్ ఏర్పాటు చేయడంతో పాటు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం,రేఖపల్లి హెల్త్ క్యాంప్ కూడా ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమం ద్వారా పిల్లలలో సామాజిక బాధ్యత,ఆరోగ్యం, పోషణ మరియు విద్య పెంపొందించే అంశాలకు స్ఫూర్తి లభించింది.మండలంలో ఇలాంటి కార్యకలాపాలు ఆవశ్యకతను కలుగజేసేవిధంగా మంచి సంకేతాలు ఇస్తున్నాయని అధికారులు,అభిప్రాయపడుతున్నారు.

# ప్రజలఆశీస్సులే నాకు శ్రీరామరక్ష!

### ప్రజాశ్రేయస్సుకోసం సైనికునిలా పనిచేస్తా! బందాలకు తావు లేదు అంకితభావంతో పని చేయడమే లక్ష్యంగా...

### తెలుగుదేశంపార్టీ అధ్యక్షులు బొర్రా నరేష్ కుమార్...



వి.ఆర్.పురం(నేటి శుభోదయ ప్రతినిధి): ప్రజల ఆశీస్సులే శ్రీరామరక్షగా!ప్రజల శ్రేయస్సు కోసం సైనికునిగా పనిచేస్తానని మండలంలోని తెలుగుదేశం పార్టీ పెద్దలను,నందమూరి తారకరామారావు అభిమానులను,కూటమి నాయకులను కలుపుకొని రాబోవు స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధం మౌతామని తెలుగుదేశం పార్టీ యువ అధ్యక్షులు బొర్రా నరేష్ కుమార్,స్పష్టంగా వివరించారు. బుధవారం మీడియా ప్రతినిదితో మాట్లాడుతూ,ఓటుఅడిగే హొక్కుకూటమికే ఉందని తెలిపారు.పోరాడితే ఫలితాలు అద్భుతంగావస్తాయని, మా ఐదేళ్ల పోరాటం మళ్లీ అధికారంలోకి వచ్చామని గుర్తు చేశారు.ఎన్నో రకాల ఇబ్బందులు పడ్డామని ఆయన గుర్తుచేసుకున్నారు.ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, అధికారంలోకి వచ్చే నాటికి రాష్ట్రం నిధులులేక,జీతాలు ఇవ్వలేని పరిస్థితి నుండి,నేడు పెట్టుబడి దారులు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం వైపు ఆకర్షించేవిధంగా పాలన చేస్తున్నారని,ఇది కథా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు,విజన్ అని ఆయన చెప్పారు.ముఖ్యంగా! ఈప్రాంత ప్రజలకోసం పోలవరం ముంపు మండలాల ప్రజలకోసం నిర్వాసితులకు పూర్తి న్యాయం చేసేందుకు కూటమి ప్రభుత్వం సిద్ధంగా ఉందని తెలిపారు. భూసేకరణ చేస్తున్నారని,ఇంటి టక్చర్ డబ్బులు బ్యాంకు ఎకౌంట్ లో పడుతున్నాని,ప్రజలు గమనించాలని ఆయన కోరారు.మాటలు చెప్పడం అబద్దాలతో కాలంగడిపేయడం కూటమి పార్టీ నేతకు తెలుయదని ఆయన అన్నారు.మండలంలో ప్రజలు సున్నితంగా అన్నీ గమనిస్తున్నారని, మండలంలో కొద్దీ రోజుల్లోఅద్భుతం జరగబోతుందని జోస్యం చెప్పారు. చిన్నా, చితక, సమస్యల అన్నీ సరిచేసుకోని విక్టరీవిజయాలు నమోదు కోసం ప్రజల్లోకి వెళ్తామని చేసిన అభివృద్ధి,చేస్తున్నపనులే మావిజయానికి తోడ్పాటు అందిస్తాయని సూచన ప్రాయంగా చెప్పారు.ఇకనుండి అన్నీశుభ వార్తలే వింటారని అశుభ వార్తల కోసం స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి పార్టీ ని ఆశీర్వదించాలని విజ్ఞప్తి చేశారు.పోలవరం నిర్వాసితుల కోసం కూటమి ప్రభుత్వం మాటమార్చే ప్రశక్తిలేదని అనుకున్న సమయానికి అన్నీ పనులు నిర్వాసితుల సమస్యలు పరిష్కరించాలని,ప్రభుత్వం యోసిస్తుందని ఆయన చెప్పారు. పనులు జాప్యం,మాయమాటలు,మంది మార్బలంవెంట వేసుకొని తిరిగే అలవాటు కూటమి పార్టీకి లేదని, సునాయాసంగా పనులు చేస్తూ పోవడం,అభివృద్ధికి పెద్దపీట వేయడం,నిరుద్యోగసమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవడం, వ్యాపార వేత్తలను ఆకర్షించడం, నిరుద్యోగ సమస్యకు పరిస్కారం,ఇలా ఎన్నో అద్భుతమైన కార్యక్రమాలు కూటమి ప్రభుత్వ లక్ష్యంగా ముందు కెళ్తున్నామని వివరించారు. సౌకబారు మాటలు, చేతకాని వాగ్దానాలు, చేయడం కూటమి పార్టీచరిత్రలోనే లేదని ఆయన పేర్కొన్నారు.గుగుల్ అతిపెద్ద ఇంటర్నేషనల్ సంస్థని ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఏర్పాటు చేసినఘనత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకే, దక్కిందని ఆయన అభిప్రాయపడ్డారు.ఇది చరిత్ర చెప్పిన సత్యంమని ఆయన తెలిపారు.ఇంకో10ఏళ్లలో అందరి చూపు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంవైపు ఉంటుందని ఆయన తెలిపారు. నిరుద్యోగులకు,ఉపాధి, ఉద్యోగ, అవకాశాలు పెరుగుతాయని, రాష్ట్రచరిత్రలోనే అద్భుతం జరిగే అవకాశాలు ఉన్నాయని అన్నారు.ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం స్వచ్ఛఆంధ్రా!స్వర్ణాంధ్ర కు అద్దం పడుతోంది ఆయన తెలిపారు.



# ఇందిరా గాంధీ సేవలు మరవలేనివి




నేలకొండపల్లి, నేటి శుభోదయ : భారత మాజీ ప్రధాని ఇందిరాగాంధీ సేవలు మరవలేనివి అని జిల్లా కాంగ్రెస్ ఎస్సీ సెల్ అధ్యక్షుడు బొడ్డు బొందయ్య పేర్కొన్నారు. మండల కేంద్రంలో పార్టీ కార్యాలయంలో బుధవారం ఇందిరా గాంధీ జయంతి ని నిర్వహించారు. ఆమె చిత్ర పటం కు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు... దేశానికి ఆమె చేసిన సేవలను కొనియాడారు. ఆమె స్ఫూర్తి తో నేడు రాష్ట్రంలో పాలన సాగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో రాంచంద్రాపురం సొసైటీ అధ్యక్షులు గూడవల్లి రాంబ్రహ్మం, నాయకులు జెర్రిపోతుల సత్యనారాయణ, వెంకన్న, వంగవీటి నాగేశ్వరరావు, రెడ్డిమళ్ల బాబురెడ్డి, లక్కం ఏడుకొండలు, గుడిబోయిన వెంకటేశ్వర్లు. కడియాల నరేష్, మైశా శంకర్. కొండబాల రాంబాబు, గుడిపాటి ముక్కంటి, కొడిరెక్కల వినోద్, రాయపూడి నారాయణరావు, సుభాన్ తదితరులు పాల్గొన్నారు.



# చెరుకూరి నాగార్జునపై మధిర టౌన్ పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు

### అనుమోలు భాస్కరరావు ఇచ్చిన ఫిర్యాదు పై స్పందించిన టౌన్ సిఐ రమేష్

### నాగార్జునపై క్రైమ్ నెంబర్ 224/25 అండర్ సెక్షన్ 329(3) 259(బి)351(2) పిఎన్ఎస్ యాక్ట్ కింద ఎఫ్ఐఆర్ నమోదు




మధిర, నేటి శుభోదయ ::: మధిర నియోజకవర్గ కేంద్రంలో సంచలనం కలిగించిన భూవివాదంపై ఎట్టకేలకు మధిర టౌన్ పోలీసు విచారణ చేపట్టి కేసు నమోదు చేసిన సంఘటన చోటు చేసుకుంది. మధిర మున్సిపాలిటీకి చెందిన రిటైర్డ్ ఎంఈఓ అనుమోలు భాస్కరరావు మధిర, విజయవాడ రోడ్ లోని 221 సర్వే నెంబర్లు 254.8 చదరపు గజాలు కొనుగోలు చేసి రిజిస్ట్రేషన్ చేసుకున్నానని, నా స్థలం వద్దకు నేను సెప్టెంబర్ 10వ తారీఖున వెళ్లి అక్కడ నా స్థలంలో ఉన్న పిచ్చి మొక్కలు పీకిస్తుంటే అక్కడికి పట్టణానికి చెందిన చెరుకూరి నాగార్జున అనే వ్యక్తి వచ్చి నా స్థలంలో నువ్వెవరివి మొక్కలు పెరగటానికి అని నన్ను బెదిరించి ఇది నా స్థలం దీంట్లోకి వస్తే నీ సంగతి చూస్తా..? నీ అంతు తేలుస్తా..? నీకు దిక్కున్న కాడ చెప్పుకో అని నన్ను బెదిరించాడని రిటైర్డ్ ఎంఈఓ అనుమోలు భాస్కరరావు మధిర టౌన్ పోలీస్ స్టేషన్లో లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేసినట్లు పేర్కొన్నారు. అనుమోలు భాస్కరరావు ఫిర్యాదు మేరకు టౌన్ సిఐ రమేష్ విచారణ చేపట్టి అతనిపై క్రైమ్ నెంబర్ 224/5 అండర్ సెక్షన్ 329(3)259(బి)351(2) బిఎస్ఎన్ యాక్ట్ కింద కేసు నమోదు చేయడం జరిగినట్లు అనుమోలు భాస్కరరావు పేర్కొన్నారు. ఈ కేస్ కు సంబంధించిన ఎఫ్ఐఆర్ కాపీ కూడా అనుమోలు భాస్కరరావుకి పోలీసులు ఇచ్చినట్లు మీడియాకు తెలియజేశారు. ఇప్పుడు మధిరలో ఈ కేసు విషయం చర్చనీయంగా మారింది. ఎవరైనా ఎలాంటి ఆధారాలు లేకుండా ఇలాంటి అక్రమాలకు పాల్పడితే అట్టివారిపై ఈ విధంగానే చర్యలు ఉంటాయనేది పోలీసుల కేసు నమోదు చేయడంతో తేటతెల్లమైంది. ఈ భూ వివాదం మధిరలో గత రెండు సంవత్సరాల నుంచి నలుగుతున్న పరిష్కారం కాలేదు. అనేకమంది మధ్యవర్తిత్వం చేసినప్పటికీ పట్టు వదలని విక్రమార్కుడిలా నేను తప్పు చేయనిది ఎవరికి లొంగను భయపడను ఎవరికీ డబ్బులు ఇవ్వను అని ధైర్యంగా పోరాడి చట్టపరంగా అన్యాయానికి పాల్పడిన వారిపై కేసు నమోదు చేయించిన భాస్కరరావు గురించి మధిర పట్టణ ప్రజలు చెప్పుకుంటున్న వైనం.

# ప్రభుత్వ హస్పిటల్ లో ప్రసవాల సంఖ్య ను పెంచాలి

## పీహెచ్సీ ని చెరువుమాధారం తరలింపు కు చర్యల

## ఆసుపత్రి ని ఆకస్మింగా తనిఖీ చేసిన అదనపు కలెక్టర్ శ్రీజ.

నేలకొండపల్లి, నేటి శుభోదయ : ప్రభుత్వ హస్పిటల్ లో ప్రసవాల సంఖ్య ను పెంచాలని జిల్లా అదనపు కలెక్టర్ డాక్టర్.పి.శ్రీజ సూచించారు. బుధవారం స్థానిక ప్రభుత్వ . హస్పిటల్ ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. హస్పిటల్ మొత్తం కలియతిరిగారు. రోగుల ను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ల్యాబ్, కాన్పుల గది, ఆపరేషన్ లు చేసే గదులను పరిశీలించారు. చెరువుమాధారం లోని పల్లె దవాఖాను ను పరిశీలించారు. పీహెచ్సీ ఏర్పాటు కు అవసరమైన చర్యలు గురించి చర్చించారు. అనంతరం సీహెచ్సీ లో వైద్యాధికారులతో ప్రత్యేక సమావేశం ను నిర్వహించారు. ప్రభుత్వ హస్పిటల్ ప్రసవాల సంఖ్య ను పెంచేందుకు అవసరమైన సౌకర్యాలు గురించి అడిగి తెలుసుకున్నారు. అందుకు అవసరమైన వాటిని వెంటనే అంచనాలు వేయాలని పంచాయతీరాజ్ అధికారులను ఆదేశించారు. సీహెచ్సీ కి రోగుల సంఖ్య ఎక్కువైతున్నందున్న నేలకొండపల్లి ప్రాధమిక ఆరోగ్య కేంద్రం ను చెరువుమాధారం కు తరలించాలని ఆదేశించారు. చెరువుమాధారం పల్లె దవాఖానా లో ఏర్పాటు చేయనున్న పీహెచ్సీ కి కనీస సౌకర్యాలు కల్పించేందుకు రూ.10 లక్షలతో అంచనాలు సిద్ధం చేయాలని సూచించారు. ఈ నెలాఖారు లోపు పీహెచ్సీ ని చెరువుమాదారం పంపించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.ప్రసవాలు పెంచేందుకు వైద్యాధికారులు సమన్వయంతో ముందుకు సాగాలని సూచించారు. హస్పిటల్ లో సౌకర్యాలు కల్పిస్తామని పేర్కొన్నారు. నేలకొండపల్లి సామాజిక ఆరోగ్య కేంద్రంలో మెరుగైన "వైద్య సేవలు అందించేందుకు అవసరమైన వాటి కోసం అంచనాలు సిద్ధం చేయాలని పీఆర్ అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా హస్పిటల్ ఆక్రమణ కు గురైందని విలువైన స్థలం ను స్వాధీనం చేసుకోవాలని సామాజిక కార్యకర్త పసుమర్తి శ్రీనివాస్ వినతి పత్రం అందించారు. తమకు పెండింగ్ వేతనాలు అందించాలని స్వీపర్లు వినతి పత్రం అందించారు. వివిధ సమస్యల పై స్థానిక కాంగ్రెస్ నాయుకురాలు మామిడి సుభద్ర వినతి పత్రం అందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆసుపత్రుల సమన్వయ అధికారి డాక్టర్.కె.రాజశేఖర్, ఎంపీడీఓ యం.యర్రయ్య, మండల పంచాయతీ అధికారి సి.హెచ్.శివ, పంచాయతీరాజ్ డీఈఈ వంశీ, ఏఈ ప్రసాద్. వైద్యాధికారులు మంగళ. కె.రాజేష్. శ్రావణ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఆంధ్ర టు తెలంగాణ ఇసుక అక్రమ రవాణా

## ఇసుక అక్రమ రవాణా చేస్తున్న నాలుగు లారీలు సీజ్..

## ఇసుక రవాణాకు పాల్పడితే కఠిన చర్యలు - ఎస్సై సంతోష్



నేలకొండపల్లి, నేటి శుభోదయ : ఆంధ్రా నుంచి తెలంగాణ కు రవాణా చేస్తున్న 4 ఇసుక లారీలను నేలకొండపల్లి పోలీసులు బుధవారం మండల పరిధిలోని చెరువుమాదారం వద్ద పట్టుకొని స్థానిక పోలీస్ స్టేషన్ కి తరలించారు. ఈ సందర్భంగా నేలకొండపల్లి ఎస్సై పి సంతోష్ మాట్లాడుతూ ఇసుక అక్రమ రవాణాకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం, ఎన్టీఆర్ కృష్ణా జిల్లా, నందిగామ నుంచి హైదరాబాద్ ఇసుక తరలిస్తున్న నాలుగు ఇసుక లారీలను సీజ్ చేసినట్లు తెలిపారు. సదరు వ్యక్తులపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు. అక్రమ రవాణాపై నిఘా పెట్టినట్లు తెలిపారు.

# షాద్ నగర్ జర్నలిస్టుల ఛలో కలెక్టరేట్

## జర్నలిస్టుల అక్రిడిటేషన్ కార్డులు, ప్రయివేటు విద్యాసంస్థల్లో ఫీజు రాయితీ కోసం..






షాద్నగర్ నియోజకవర్గం నేటి శుభోదయ ప్రతినిధి నవంబర్ 20: జర్నలిస్టుల అక్రిడిటేషన్ కార్డుల కాలం చెల్లి దాదాపు రెండు సంవత్సరాలు గడుస్తోందనీ.. ప్రతీ మూడు నెలలకు ఒక్కసారి రెన్యూవల్ చేస్తూ స్టిక్కరింగ్ పద్ధతి కొనసాగిస్తూ వస్తున్న తీరుపై రంగారెడ్డి జిల్లా జర్నలిస్టులు ప్రభుత్వ తీరును ప్రశ్నిస్తూ బుధవారం రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్ కార్యాలయాన్ని ముట్టడించే కార్యక్రమానికి సంసిద్ధులయ్యారు. ఇందులో భాగంగా షాద్ నగర్ డివిజన్ జర్నలిస్టులు పెద్ద ఎత్తున చలో కలెక్టరేట్ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు తరలి వెళ్లారు. తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (టిడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ఎండి ఖాజాపాషా (కేపీ), షాద్ నగర్ డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు జె రాఘవేందర్ గౌడ్, నరేష్, జిల్లా కార్యదర్శి లక్కాకుల రమేష్ కుమార్, ప్రచార కార్యదర్శి నరసింహ రెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు శ్రీశైలం, ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్ తదితరులు ఆధ్వర్యంలో డివిజన్ జర్నలిస్టులు పెద్ద ఎత్తున కార్యక్రమానికి తరలి వెళ్లారు. జర్నలిస్టుల అక్రిడిటేషన్ కార్డుల కాలం చెల్లి దాదాపు రెండు సంవత్సరాలు గడుస్తోందనీ.. ప్రతీ మూడు నెలలకు ఒక్కసారి రెన్యూవల్ చేస్తూ స్టిక్కరింగ్ పద్ధతి కొనసాగిస్తూ వస్తున్నందున వృత్తిలో నుంచి వెళ్లిపోయిన వారికి అక్రిడిటేషన్ కొనసాగుతున్నదనీ ఫీల్డ్ లో ఉండి జర్నలిస్టు వృత్తిలో కొనసాగుతున్న వారికి కొత్తగా అక్రిడిటేషన్ ఇచ్చే పరిస్థితి లేదనీ ప్రభుత్వం ఇప్పటికైనా జర్నలిస్టుల పక్షాన ఆలోచన చేసి త్వరితగతి స్టిక్కరింగ్ పద్ధతికి స్వస్తి చెప్పి.. కొత్త అక్రిడిటేషన్ కార్డులు జారీ చేయాలనీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ఎండి ఖాజాపాషా కేపీ, డివిజన్ అధ్యక్షులు రాఘవేందర్ గౌడ్, జిల్లా కార్యదర్శి రమేష్ కుమార్, జిల్లా కార్యవర్గ సభ్యులు శ్రీశైలం, నరేష్ లు డిమాండ్ చేశారు. అదేవిధంగా ప్రయివేటు విద్యాసంస్థలో చదువుతున్న జర్నలిస్టు పిల్లలకు జర్నలిస్టుల కోటాలో 50 శాతం ఫీజు రాయితీ కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలనీ డీఈవో ఇచ్చే లెటర్ ను విద్యాసంస్థల యాజమాన్యాలు కొన్ని పరిగణలోకి తీసుకోవడం లేదనీ దీనిపై ప్రత్యేక చొరవ తీసుకుని అర్హులైన జర్నలిస్టుల పిల్లలకు ప్రయివేటు విద్యాసంస్థలో ఫీజు రాయితీ కల్పించాలని డిమాండ్ చేస్తూ రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్ కార్యాలయాన్ని జర్నలిస్టులు ముట్టడించారు. ఈ కార్యక్రమంలో షాద్ నగర్ జర్నలిస్టులు జర్నలిస్టులు ఆంజనేయులు గౌడ్, శ్రీశైలం, సలీం, మన్సూర్ అలీ ఖాన్, నరసింహారెడ్డి, ఖాజా సోహెల్, రాకేష్, షకీల్, నరేష్, మన్సూర్ అలీ, కృష్ణ, జగన్, నరేందర్, శ్రీనివాస్, రామక్రిష్ణ తదితరులు పాల్గొన్నారు

# పోలు శంకర్ మరణం పట్ల దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన తోట రామారావు



ఖమ్మం, నేటి శుభోదయ ::: ఖమ్మం కార్పొరేషన్ పరిధిలోని 47 వ డివిజన్ బొక్కల గడ్డ ప్రాంతం నివాసితుడైన పోలు శంకర్ గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ బుధవారం వారి ఇంటి వద్ద మృతి చెందారు. వారి మరణ వార్త తెలిసిన వెంటనే ఖమ్మం జిల్లా బిఆర్ ఎస్ నాయకులు తోటరామారావు



వారి ఇంటికి వెళ్లి తనతో ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసుకుంటూ తను నాతో అత్యంత ఆత్మీయ మిత్రుడుగా ఉండేవాడని అటువంటి మిత్రుడు మృతి చెందటం చాలా బాధాకరమైనదని కన్నీటి పర్యంతమై ఇంటి పెద్ద దిక్కును కోల్పోయి రోదిస్తున్న కుటుంబ సభ్యులను ఓదార్చి వారిలో మనో ధైర్యాన్ని కల్పిస్తూ మృతుని పార్థివ దేహం పై పుష్పగుచ్చం ఉంచి నివాళులర్పించారు. తదనంతరం కుటుంబ సభ్యులకు తన వంతు బాధ్యతగా దహన సంస్కరణ నిమిత్తం 10,000 రూపాయల ఆర్థిక సహాయం అందించారు. పార్థివదేహానికి నివాళులర్పించిన కార్యక్రమంలో తోట రమేష్ ఈగ తిరుపతి రెడ్డి ,శివ, ఈగ ఉపేందర్ రెడ్డి ,చిక్కుడు శంకర్, వీరేందర్, మధు, రవీందర్, కృష్ణ, మహేష్, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా జర్నలిస్ట్స్ అసోసియేషన్ అఫ్ ఆంధ్రప్రదేశ్ 33వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు




యాడికి నవంబర్ 19 అనంతపురం జిల్లా రిపోర్టర్ బందారు బాలకృష్ణ ( నేటి శుభోదయ తెలుగు దినపత్రిక ) జర్నలిస్ట్ లు కూడా స్వచ్ఛంద సేవకులే అని జాప్ యూనియన్ 33వ వార్షికోత్సవ వేడుకల్లో పలువురు వక్తలు పేర్కొన్నారు. యాడికి మండల కేంద్రంలో బుధవారం జర్నలిస్ట్స్ అసోసియేషన్ అఫ్ ఆంధ్రప్రదేశ్ 33వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు జిల్లా ప్రధాన కార్యదర్శి జోగిరెడ్డి అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర ఉపాధ్యక్షులు రామచంద్రారెడ్డి, జిల్లా అధ్యక్షులు నాగేంద్ర యాదవ్, యాడికి సిఐ వీరన్న, సత్యసాయి జిల్లా అధ్యక్షులు వైష్ణవ శ్రీనివాసులు, ఉపాధ్యక్షుడు దొడ్డప్ప, లయన్స్ క్లబ్ సభ్యుడు కులశేఖర్ నాయుడులు హాజరయ్యారు. ముందుగా ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా కేక్ కట్ చేసి సంబరాలు ఘనంగా నిర్వహించారు. అనంతరం ముఖ్య అతిథులుగా విచ్చేసినటువంటి వక్తలు మాట్లాడుతూ జర్నలిస్ట్



అసోసియేషన్ అఫ్ ఆంధ్రప్రదేశ్ యూనియన్ ఆధ్వర్యంలో పాత్రికేయులు సేవాగుణంతో రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడం అభినందనీయం అన్నారు. పాత్రికేయులు కూడా స్వచ్ఛంద సేవకులని నిరూపించారన్నారు. ప్రజల సమస్యలపై నిస్వార్థంగా వార్తలు రాసి ప్రజా సమస్యల పరిష్కారానికి తమ వంతు కృషి చేస్తారన్నారు. సేవాభావంతో ప్రజల సమస్యలను అధికారులకు, రాజకీయ నాయకులకు తెలుపుతూ ప్రజా సమస్యల పరిష్కరించడం కూడా స్వచ్ఛంద సేవే అని అన్నారు. దాంతో పాటు ప్రత్యక్షంగా ఇలాంటి సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమన్నారు. ఇప్పటి వరకు 21 రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేసి ఎంతో మందికి ప్రాణదానం చేసిన జాప్ జిల్లా ప్రధాన కార్యదర్శి జోగిరెడ్డిని ప్రత్యేకంగా అభినందించారు. అనంతరం ఈ శిబిరంలో స్వచ్ఛందంగా రక్తదానం చేసిన 58 మంది రక్తదాతలను ప్రశంసిస్తూ వారికి సర్టిఫికెట్ లు అందజేశారు. ఈ కార్యక్రమంలో కులశేఖర్ నాయుడు మాట్లాడుతూ ఉమ్మడి అనంతపురం జిల్లాలో ధర్మవరం తర్వాత యాడికి లో రైతులు, చేనేతలు అధికంగా ఉన్నారని వేరే వ్యాపారాలు కొనసాగించాలంటే ధర్మవరం నుంచి విజయవాడ వెళ్లే రైలు ను, గుత్తి నుండి తిరుపతి వెళ్లే రైళ్లను రాయలచెరువు రైల్వే స్టేషన్ లో ఆపేలా చేస్తే వ్యాపారాలు చేసుకునే వారికి అనుకూలంగా ఉంటుందన్నారు. దాంతో పాటు కరువు ప్రాంతంలో నీరులేక రైతులు ఇబ్బందులు ఎదురుకుంటున్నారని అవుకు రిజర్వాయర్ నుండి ప్యాపిలి మండలం మీదుగా యాడికి మండలానికి నీటిని అందివ్వగలిగితే రైతులకు మేలు జరుగుంతుందని ఆ సమస్యల పరిష్కార దిశగా జాప్ రాష్ట్ర పెద్దలు కృషి చేయాలని కోరారు. ఆందుకు జాప్ రాష్ట్ర ఉపాధ్యక్షులు రామచంద్రారెడ్డి తప్పకుండా మీ ప్రతిపాదనను సంబంధిత మంత్రుల దృష్టికి తీసుకెళ్లి



పరిష్కరించేందుకు ప్రయత్నిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జాప్ జిల్లా ట్రెజరర్ రాజన్న, జిల్లా కార్యవర్గ సభ్యులు ఆలూరు చంద్రశేఖర్ రెడ్డి, బందారు బాలకృష్ణ, వెంకటేష్, యాడికి మండల సభ్యులు ధనుంజయ, పల్ల శ్రీరంగ, వడ్డెర కార్మిక సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు దేరంగుల నాగశేఖర్, ఉపాధ్యక్షులు మధురాజు, మే ఐ హెల్ప్ యు ఫౌండేషన్ సభ్యులు శంకరప్ప, శ్రీనివాసులు ఆర్డిటి సంస్థ వైద్యులు శ్రీనివాసులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నేటి శుభోదయ న్యూస్ ఎఫెక్ట్

## పిన్నేపల్లి గ్రామంలో కాలువలను శుభ్రం చేసిన పంచాయతీ సిబ్బంది



యాడికి నవంబర్ 19 అనంతపురం జిల్లా రిపోర్టర్ బందారు



బాలకృష్ణ ( నేటి శుభోదయ తెలుగు దినపత్రిక ) : మండలంలోని పిన్నేపల్లి గ్రామంలో కాలువల శుభ్రం చేయక మురికి నీరు రోడ్డు మీదకు వచ్చి ప్రజలు పడుతున్న ఇబ్బందుల మీద మంగళవారం నేటి శుభోదయం దినపత్రికలో వచ్చిన వార్తను చూసిన అధికారులు బుధవారం కాలువలను శుభ్రం చేసి మురికి నీరు లేకుండా దారి వెళ్లడానికి మన్ను తోలడం జరిగింది. ఈ సందర్భంగా ఆ వీధిలోని గ్రామస్తులు పంచాయతీ వారికి ధన్యవాదాలు తెలిపారు. అలాగే తాత్కాలిక పరిష్కారం కాకుండా శాశ్వత పరిష్కారంగా సిమెంట్ రోడ్డును నిర్మించి ప్రజలకు మేలు జరిగేలాగా చేయాలని ఎమ్మార్పీఎస్ నియోజకవర్గ కన్వీనర్ దేవరాజ్, గ్రామస్తులు వంశీకృష్ణ , డి.రవి , రాజశేఖర్ , గణేష్, విజయ్ ల తరుపున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు...


నేటి శుభోదయ
కాలువలు శుభ్రపరచండి మహాప్రభో అంటున్న పిన్నేపల్లి వాసులు
www.netishubhodaya.com
19 Nov 2025 - Page 6

# అధికారం ఉన్నా...లేకున్నా...

## మృతుని కుటుంబానికి ఓదార్పు

## సరిహద్దు గ్రామంలో మాజీ ఎమ్మెల్యే పర్యటన



మంథని/పలిమెల, నవంబర్-19 నేటి శుభోదయ : అధికారం ఉన్నప్పుడు ఒకలా అధికారం కోల్పోయాక మరోలా ఉండే నైజం కాదు ఆయనది అధికారంలో ఉన్నా లేకున్నా పేదవాడికి సాయం చేయాలన్న మంచి మనస్సున్న నాయకుడే మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్.సాధారణంగా ఓ రాజకీయ నాయకుడు తమ కార్యకర్త, నాయకుడి ఇంట్లో జరిగే శుభ కార్యమో లేక అశుభ కార్యం ఉంటే వెళ్లడం సహజం కానీ ఇక్కడ మాత్రం అందుకు బిన్నంగా ఓ సాధారణ వ్యక్తి చనిపోతే ఆ వ్యక్తి దశదిన కర్మకు వందల కిలోమీటర్లు వెళ్లి ఆ కుటుంబాన్ని పరామర్శించారు. చత్తీస్ఘడ్ రాష్ట్ర సరిహద్దుల్లోని పలిమెల మండలం బూర్గుగూడెంకు చెందిన మట్టి శ్రావణ్ అనే వ్యక్తి ఇటీవల మృతి చెందాడు. ఆయన దశదిన కర్మ బుధవారం నిర్వహించగా విషయం తెలుసుకున్న మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ మట్టి శ్రావణ్ ఇంటికి వెళ్లి ఆ కుటుంబాన్ని పరామర్శించి



ఓదార్చారు. ముందుగా మృతుడు శ్రావణ్ చిత్రపటానికి పూలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం గ్రామంలో పలు కుటుంబాలను పరామర్శించారు.ఇలా రాష్ట్ర సరిహద్దులో పర్యటించి మృతుడి కుటుంబాన్ని పరామర్శించడంపై సర్వత్రా హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# ఈనెల 22 వ తేదీ శనివారం నుండి చౌడమ్మ గుట్ట హనుమాన్ దేవాలయంలో అయ్యప్ప స్వాములకు అన్న దాన కార్యక్రమం ప్రారంభం

## స్తానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ చేతుల మీదగా మొదటి రోజు భిక్ష ప్రారంభం



### అయ్యప్ప సేవా సమితి షాద్ నగర్

షాద్నగర్ నియోజకవర్గం నేటి శుభోదయ ప్రతినిధి నవంబర్ 20 : రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ పట్టణం లో గల చౌడమ్మ గుట్ట హనుమాన్ దేవాలయంలో ఈనెల నవంబర్ 22 వ తేదీ నుండి జనవరి 01 వ తేదీ వరకు నిత్యం 41 రోజులు అయ్యప్ప స్వాములకు మధ్యాహ్నం అన్న ప్రసాద వితరణను నిర్వహిస్తున్నట్లు అయ్యప్ప సేవా సమితి సభ్యులు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. 2016 వ సంవత్సరం నుండి చౌడమ్మ గుట్ట హనుమాన్ దేవాలయంలో అయ్యప్ప స్వాములకు మధ్యాహ్నం అన్న ప్రసాద వితరణను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ నెల 22 శనివారం మొదటి భిక్ష ను స్తానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ చేతుల మీదగా ప్రారంభిస్తారని తెలిపారు. నేటికి తొమ్మిది సంవత్సరాలుగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు , అనేకమంది దాతల సహకారంతో నిర్విరామంగా ఎలాంటి ఆటంకాలు లేకుండా అయ్యప్ప సేవలో సేవా సమితి సభ్యులు కృషి చేస్తున్నారని అన్నారు. ఈ యొక్క అన్నదాన కార్యక్రమానికి సహకరించే భక్తులు యొక్క ఫోన్ నెంబర్లు, 9346652525, 9395160066, 9396311873, 9949450594 మరియు 9985558855

# ముఫ్తీ జావిద్ హుస్సేన్ ఖాస్మి మృతి యావత్ ప్రజలకు తీరని లోటు : మహమ్మద్ అసద్

## హాఫిజ్ మొహమ్మద్ జవ్వాద్ అహ్మద్





నల్గొండ, ఖమ్మం, నేటి శుభోదయ ::: మృదు స్వభావి , శాంత చిత్తం, నగుమోము , సాదాసీదా నడవడిక , ఎంతో ఎదిగిన , ప్రచారానికి దూరంగా తన జీవితాన్ని కుల మతాలకు అతీతంగా సామాజిక సేవలో అంకితం మొనర్చిన ముఫ్తీ జావిద్ హుస్సేన్ ఖాస్మి ఆకస్మిక మృతి యావత్ ప్రజలకు తీరని లోటని ప్రముఖ విద్యావేత్త మహమ్మద్ అసద్ , హాఫిజ్ మొహమ్మద్ జవ్వాద్ అహ్మద్ లు బుధవారం ఒక ప్రకటనలో సంతాపం ప్రకటిస్తూ పేర్కొన్నారు. నల్లగొండ జిల్లా దేవరకొండ కు చెందిన ముఫ్తీ జావిద్ హుస్సేన్ ఖాస్మి ఒక ఇస్లామిక్ స్కాలర్ మాత్రమే కాకుండా దేవరకొండలో అతిపెద్ద మదర్సా ను నెలకొల్పి , వేలాదిమంది కీ విద్యా బోధన గావించారని తెలిపారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్





రాష్ట్రాలలో మాత్రమే కాకుండా ఇతర రాష్ట్రాలలో కూడా ఆయన సేవలు విస్తరించుకుంటూ పోయాయని , మూర్తి భవించిన మానవత్వానికి ప్రతీకగా ప్రజల మనసులలో నిలిచిపోయారని కొనియాడారు. జమియత్ ఒలేమా ఏ హింద్ దేవరకొండ అధ్యక్షులుగా , నల్లగొండ ఉపాధ్యక్షులుగా పనిచేస్తూనే , దేశవ్యాప్తంగా సుమారు 7 వందల మసీదులు , మదర్సాల నిర్మాణాల వెనుక ముఫ్తీ జావిద్ హుస్సేన్ ఖాస్మి నిలబడ్డారని చెప్పారు. ఇహ లోకంలో ఎలాంటి పేరు ప్రఖ్యాతలను ఆశించకుండా , ప్రచారాన్నికీ దూరంగా జీవితాన్ని గడిపిన ఆయన మృతి ఈనెల 16వ తేదీన దేవరకొండలో 17వ తేదీన దేవరకొండ లోనే ఆయన



అంతిమ సంస్కారం జరిగింది. ఆంధ్రప్రదేశ్ తెలంగాణ రాష్ట్రాలలోని వేదాదిమంది ప్రజలు అంతిమయాత్రలలో పాల్గొన్నారు. ఆయన మరణ వార్త వినగానే ఖమ్మం జిల్లా కేంద్రం నుండి ఖమ్మం జిల్లా జమియత్ ఉలేమా ఏ హింద్ అధ్యక్షులు మౌలానా మొహమ్మద్ సయీద్ అహమద్ ఖాస్మి , మౌలానా ఇనాయతుల , మౌలానా ఆరిఫ్ , షఫీ లు తమతో పాటు బయల్దేరి , దేవరకొండలోని మక్కా మసీదులో జరిగిన ఆయన అంతిమ వేడుకోలు కార్యక్రమంలో పాల్గొనడం జరిగిందని అసద్ , హాఫిజ్ జవ్వాద్ లు తెలిపారు. ముఫ్తీ జావిద్ హుస్సేన్ ఖాస్మి కుటుంబ సభ్యులకు సంతాపం తో పాటు సానుభూతి ప్రకటించారు. ఆయన గురించి ప్రార్థించారు. తెలంగాణ రాష్ట్ర శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి , దేవరకొండ ఎమ్మెల్యే బాలు నాయక్ , దేవరకొండ మాజీ ఎమ్మెల్యే రవీందర్ నాయక్ , టిఆర్ఎస్ నాయకుడు బిల్య నాయక్ , కాంగ్రెస్ నాయకులు మహమ్మద్ యూనుస్ , మహమ్మద్ సిరాజ్ , మహమ్మద్ అక్బర్ తదితర ప్రముఖులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# మిషన్ భగీరథ కాంట్రాక్ట్ డబ్బులు ఇప్పించండి




నిజామాబాద్ జిల్లా ప్రతినిధి:చిలుక విజయకుమార్:నవంబర్ 19(నేటి శు భోదయ): మిషన్ భగీరథ కాంట్రాక్ట్ డబ్బులు రాక తీవ్ర ఇబ్బందులు పడుతున్నానని బాధితుడు బత్తుల శ్రీనివాస్ ఆవేదన వ్యక్తం చేశారు.బుధవారం నిజామాబాద్ ప్రెస్ క్లబ్ లో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు.గత నాలుగు సంవత్సరాల క్రితం ఇండియన్ హెూం పైప్స్ కంపెనీ ద్వారా మిషన్ భగీరథకు సంబంధించిన సుమారు రూ.4 కోట్ల విలువ గల కాంట్రాక్ట్ పనులు సకాలంలో పూర్తి చేయడం జరిగిందన్నారు.కంపెనీ నుండి ఇంకా రూ.1 కోటి 50 లక్షల బిల్లులు రావాల్సి ఉందన్నారు.సదరు కంపెనీ వారిని సంప్రదించగా బిల్లులు చెల్లించడం లేదన్నారు.ఇప్పటికైనా తనకు రావలసిన బిల్లులు చెల్లించి న్యాయం చేయాలన్నారు.గౌరవ ముఖ్యమంత్రి వెంటనే స్పందించి తనకు న్యాయం చేయాలని ఆయన కోరారు.తన కూతురు వివాహం చేయలేని స్థితిలో తాను ప్రస్తుతం ఉన్నానని ప్రభుత్వ మాదుకోకపోతే తమ కుటుంబానికి ఆత్మహత్యే శరణ్యమని ఆయన ఆవేదన వ్యక్తం చేశాడు.

# అంగరంగ వైభవంగా చౌడేశ్వరి దేవి నవ జ్యోతుల కార్యక్రమం



యాడికి నవంబర్ 19 అనంతపురం జిల్లా రిపోర్టర్ బందారు బాలకృష్ణ ( నేటి శుభోదయ తెలుగు దినపత్రిక ) శ్రీశ్రీశ్రీ చౌడేశ్వరి దేవికి కార్తీక జ్యోతుల మహెూత్సవం కన్నుల పండుగ జరిగింది.సంత మార్కెట్లో వెలసిన చౌడమ్మ తల్లి ఆలయానికి పెద్ద ఎత్తున భక్తులు దర్శించుకోవడం జరిగింది. బుధవారం తెల్లవారుజామున రెండు గంటల కు దేవర ఇంటి నుండి జ్యోతులు తయారు చేసుకుని శోభాయాత్రగా బయలుదేరారు. మేళ తాళాల మధ్య జ్యోతుల నాట్యం చేస్తూ, ఆనందం ఆడుతూ ప్రధాన రహదారి,పెద్దమ్మ గుడి, ఆర్యవైశ్య వీధి నుండి సంత మార్కెట్లోని చౌడమ్మ తల్లి ఆలయం వరకు జ్యోతుల ప్రదర్శన చేసినారు. చాగల్లు చౌడమ్మ పల్లకిని ఊరంతా తిప్పుతూ భక్తులలో ధైర్యాన్ని నింపినారు. చిన్న పెద్దలకు ఉత్సాహం నింపినారు. పెద్ద ఎత్తున వచ్చిన భక్తాదులకు తీర్థ ప్రసాదాలు పంపిణీ చేసి జ్యోతి పిండి పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమం అంతా తోగటవీర క్షత్రియ సంఘం ఆధ్వర్యంలో కార్యక్రమాలన్నీ ఘనంగా నిర్వహించారు..



## వికారాబాద్ జిల్లాలో 'నెంబర్ ప్లేట్' నిబంధనల ఉల్లంఘనపై స్పెషల్ డ్రైవ్: 3,325 వాహనాలు సీజ్

### – జిల్లా ఎస్పీ కె. నారాయణ రెడ్డి, ఐపీఎస్.




వికారాబాద్ జిల్లా, నవంబర్ 19(నేటి శుభోదయ): వికారాబాద్ జిల్లాలో సరైన నెంబర్ ప్లేట్లు లేని, టాంపరింగ్ చేయబడిన లేదా అక్రమ నెంబర్ ప్లేట్లతో తిరుగుతున్న వాహనాలపై పోలీసులు చేపట్టిన ప్రత్యేక డ్రైవ్‌లో భాగంగా 2025 అక్టోబర్ నెలలో మొత్తం 3,325 వాహనాలను సీజ్ చేసినట్లు జిల్లా ఎస్పీ శ్రీ కె. నారాయణ రెడ్డి వెల్లడించారు. రోడ్డు భద్రత, నేరాల నియంత్రణ మరియు శాంతి భద్రతల పరిరక్షణ లక్ష్యంగా ఈ తనిఖీలు నిర్వహించినట్లు ఆయన తెలిపారు. నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటున్నామని ఎస్పీ స్పష్టం చేశారు. జిల్లాలోని మూడు సబ్-డివిజన్ల పరిధిలో నమోదైన కేసుల వివరాలను పరిశీలిస్తే, పరిగి సబ్-డివిజన్‌లో అత్యధికంగా 1,843 వాహనాలను సీజ్ చేశారు. ఇందులో పరిగి పోలీస్ స్టేషన్ పరిధిలో 575 వాహనాలు, చేన్నుముల్‌లో 512, కుల్కచర్లలో 204, దోమలో 189, బొంరాస్‌పేటలో 158, దౌల్తాబాద్‌లో 69, దుద్యాల్‌లో 73 వాహనాలు ఉన్నాయి. వికారాబాద్ సబ్-డివిజన్‌లో మొత్తం 1,085 వాహనాలు సీజ్ అయ్యాయి. వీటిలో వికారాబాద్ పోలీస్ స్టేషన్‌లో 639 వాహనాలు, కోట్పల్లిలో 84, బంట్వారంలో 87, ధారూర్‌లో 69, నవాబ్‌పేట్‌లో 67, మార్పల్లిలో 65, మరియు మోమిన్‌పేట్‌లో 74 వాహనాలు ఉన్నాయి. ఇక తాండూర్ సబ్-డివిజన్‌లో 397 వాహనాలు సీజ్ చేయడం జరిగింది. వీటిలో కారన్‌కోట్‌లో 130, తాండూర్‌లో 119, బషీరాబాద్‌లో 99, పెద్దేముల్‌లో 44, మరియు యాలాల్‌లో 5 వాహనాలు ఉన్నాయి. ఎస్పీ శ్రీ కె. నారాయణ రెడ్డి గారు మాట్లాడుతూ, ప్రతి వాహనదారుడు ప్రభుత్వం నిర్దేశించిన ప్రమాణాలకు అనుగుణంగా సరైన నెంబర్ ప్లేట్‌ను తప్పనిసరిగా కలిగి ఉండాలని సూచించారు. నిబంధనలు ఉల్లంఘిస్తే, ప్రత్యేక తనిఖీలు నిర్వహించి వాహనాలు సీజ్ చేయడం జరుగుతుందని ఆయన హెచ్చరించారు. ఈ ప్రత్యేక డ్రైవ్‌లు ప్రతి నెలా అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో కొనసాగుతాయని తెలిపారు. ప్రజలందరూ పోలీసులకు సహకరించి, చట్టాలను గౌరవించాలని ఎస్పీ తెలిపినారు.

## పోలవరం ప్రాజెక్టు ముంపులో ఉన్నగ్రామాలు కు కాంటూరు లెక్కలతో సంబంధం లేకుండా ప్రభుత్వం ఆర్ అండ్ ఆర్ గ్రామాలుగా గుర్తించి పునరావాస ప్యాకేజీ ఇవ్వాలి



కూనవరం : నవంబర్ 19: (నేటి శుభోదయం) పోలవరం ప్రాజెక్టు ముంపులో ఉన్నగ్రామాలు కు కాంటూరు లెక్కలతో సంబంధం లేకుండా ప్రభుత్వం ఆర్ అండ్ ఆర్ గ్రామాలుగా గుర్తించి పునరావాస ప్యాకేజీ ఇవ్వాలి.పోలవరం ప్రాజెక్టు ముంపులో ఉన్న భూములకు నష్ట పరిహారం ఇవ్వాలి. అని అభిచర్ల, ముల్లు రు, నర్సింగపేట, కూ టూరు, రేపాక గ్రామాల ప్రజలు ప్రజా ప్రతినిధులు ఆదివారంలో బుధవారం ర్యాలీగా వెళ్లి ఐ టి డి ఏ ఆఫీసు ముందు అర్ధగంట పాటు ధర్నా చేయడం జరిగింది. ప్రజా ప్రతినిధులు మాట్లాడుతూ మా గ్రామం లో 2008 2009 మధ్యలో మాభూమికి ఎగరానికి 1,15,000 ఇవ్వటం జరిగింది. అప్పటి నుండి ఇప్పటివరకు మాకు గవర్నమెంట్ నుంచి వచ్చే రాయితీలు గాని లోన్లు గాని వ్యవసాయ పనిముట్లు నష్టపరిహారం ఎరువులు విత్తనాలు ఇవ్వడం లేదు ఏంటి అని అధికారిని



అడగ్గా మీకు భూమికి పోలవరం ప్యాకేజీ ఇవ్వడం జరిగింది. కనుక మీకు ఇవ్వటం కుదరదు అని చెబుతున్నారు. ఈ విషయం గతంలో కలెక్టర్ కి కొంతమంది గ్రామస్తులు వెళ్లి చెప్పడం జరిగింది కానీ అధికారులు ఏమి పట్టించుకోలేదు తక్షణమే ఆర్ అండ్ ఆర్ గ్రామాలను గుర్తించి పునరావాసం కల్పించాలని భూమికి నష్టపరిహారం చెల్లించాలని లేనిపక్షంలో ప్రజలను కూడగట్టి పెద్ద ఎత్తున ఉద్యమం చేస్తామని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు పాయం సీతారామయ్య ప్రజాప్రతినిధులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## మినీ మహాభారతమే వీరుల మహొత్సవం..!

### పల్నాడు వైభవాన్ని ప్రపంచానికి చాటేలా ఉత్సవాలు..!



నేటి శుభోదయ 19 నవంబర్ పల్నాడు జిల్లా కారంపూడి : పల్నాడు జిల్లా కారంపూడి: మినీ మహాభారతమే కారంపూడి వీరుల మహొత్సవమని మాచర్ల శాసన సభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి స్పష్టం చేశారు. బుధవారం కారంపూడి వీరుల మహొత్సవ తొలిరోజు ఉత్సవాలకు ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని, ప్రారంభించారు. ఉత్సవాలకు విచ్చేసిన ఎమ్మెల్యే జూలకంటి, ఆయన తనయుడు సాయి వివేకానంద రెడ్డికి తెలుగుదేశం పార్టీ శ్రేణులు బ్రహ్మరథం పట్టాయి. స్థానిక అంకాలమ్మ దేవాలయం వద్ద గజమాలతో ఘన స్వాగతం పలికి, ద్విచక్ర వాహన ర్యాలీ తీశారు, అనంతరం శ్రీ వీర్ల అంకమ్మ తల్లి ఆలయం, శ్రీ చెన్నకేశవ స్వామి ఆలయ్యాలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం కారంపూడి రైతు సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రెండు తెలుగు రాష్ట్రాల స్థాయి ఎడ్ల పందేలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. మహనీయులు నడిగాడిన నేల పలనాడు అని, ఈ గడ్డ పౌరుషాలకే కాదు.. త్యాగాలకు, ఆధ్యాత్మిక కేంద్రాలకు నెలవు అని కొనియాడారు.



## అతి భయంకరంగా ట్రాను పారము

### చెట్ల పొదలతో నిండిపోయిన ట్రాన్సపరము

### పట్టించుకోని విద్యుత్ శాఖ అధికారులు మరియు గ్రామపంచాయతీ సిబ్బంది



షాద్నగర్ నియోజకవర్గం నేటి శుభోదయ ప్రతినిధి నవంబర్ 19: రంగారెడ్డి జిల్లా కొత్తూరు మండలంలోని గూడూరు గ్రామములో ట్రాన్సపారము మొత్తం చెట్ల పొదలలో నిండిపోయింది కంటికి కనిపిచకుండా అతి భయంకరంగా చెట్లల్లో నిండిపోయి ఉంది స్థానికులు భయభ్రాంతులకు గురవుతున్నారు చెట్లలో ఉన్నట్టు ట్రాన్సపరము బయటకు కనిపించకపోవడంతో పశు వులు మేకలు చెట్లల్లోకి వెళ్లి మేతకు వెళ్లినప్పుడు ప్రమాదం జరగవచ్చును అక్కడ విద్యుత్ షాక్ తగిలే అవకాశం ఉందని స్థానికులు ఆరోపిస్తున్నారు కనుక ఇప్పటికైనా ట్రాన్సపారం దగ్గర ఉన్న చెట్లను తీసి శుభ్రంగా ఉంచాలని గూడూరు గ్రామస్తులు కోరుతున్నారు

# అమ్మ మాట వింటే హిడ్మా బతికి ఉండేవాడు

### – నవంబర్ 11న ఏం జరిగిందో తెలుసా?

ఖమ్మం, చింతూరు, నేటి శుభోదయ ::: ఆంధ్ర-ఒడిశా-ఛత్తీస్‌గఢ్ సరిహద్దులో జరిగిన ఎన్‌కౌంటర్ లో ఇండియాలోనే పేరుమోసిన నక్సలైట్ మద్వి హిడ్మా హతమయ్యాడు. మంగళవారం భద్రతా దళాలు హిడ్మా, అతని భార్య, మరో ఆరుగురు నక్సలైట్లను హతమార్చాయి. ఛత్తీస్‌ఘడ్ ఉప ముఖ్యమంత్రి విజయ్ శర్మ, హిడ్మా తల్లి కలిసిన రోజే హిడ్మా మరణానికి సంబంధించిన స్క్రిప్ట్ రాశారు. హిడ్మా తన తల్లి మాట విని ఉంటే, అతను ఈరోజే చనిపోయేవాడు



కాదు. గత వారం ఛత్తీస్‌గఢ్( చత్తీస్గడ్ నక్సల్ ఎటాక్) ఉప ముఖ్యమంత్రి విజయ్ శర్మ హిడ్మా తల్లి మద్వి పుంజీని కలిశారు. హిడ్మా తల్లి మద్వి పుంజీతో ఓ వీడియో రికార్డ్ చేయించారు. అందులో ఆమె తన కొడుకుతో, "నువ్వు ఎక్కడ ఉన్నావు కొడకా? ఇంటికి తిరిగి రా. లొంగిపో" అని చెప్పింది. ఆ రోజు ఉప ముఖ్యమంత్రి హిడ్మా తల్లితో కలిసి విందు కూడా చేశారు. నవంబర్ 11న హిడ్మా తల్లి మాట విని లొంగిపోయి ఉంటే ఈరోజు బతికి ఉండేవాడు. ఆయుధాలతో మడక్ అడవుల్లో తిరగాలనే అతని పట్టుదల అతని ప్రాణాలను బలిగొంది. హిడ్మా తన తల్లి మాట కూడా వినకపోవడంతో భద్రతా దళాలు అతన్ని చంపాలని నిర్ణయించుకున్నాయి. భద్రతా దళాలు హిడ్మాని మరణంలా వెంబడించాయి. మావోయిస్టుల ఉనికి గురించి సమాచారం అందిన తర్వాత ఛత్తీస్‌గఢ్, ఆంధ్రప్రదేశ్, ఒడిశా పోలీసులు కేంద్ర పారామిలిటరీ దళాలతో కలిసి శోధిస్తున్నప్పుడు మారేడుమిల్లి అటవీ ప్రాంతంలో ఈ ఎన్‌కౌంటర్ జరిగిందని వర్గాలు చెబుతున్నాయి. హిడ్మా హత్యకు గురైనప్పుడు అతని భార్యతో పాటు ఉన్నాడు. పోలీసులు, పారామిలిటరీ దళాలపై 26 సాయుధ దాడుల వెనుక హిడ్మా ఉన్నాడు. ఆంధ్రప్రదేశ్, ఒడిశా, ఛత్తీస్‌గఢ్ సరిహద్దులోని అల్లూరి సీతారామరాజు జిల్లాలో మంగళవారం భద్రతా దళాలతో జరిగిన ఎన్‌కౌంటర్‌లో నక్సలైట్ల అగ్రనాయకుడు మాద్వి హిడ్మా మరణించాడు. నక్సలైట్ కమాండర్ మద్వి హిడ్మాతో సహా ఆరుగురు నక్సలైట్లు హతమయ్యారు. హిడ్మా భార్య కూడా అతనితో పాటు మరణించింది. హిడ్మా భారతదేశంలో మోస్ట్ వాంటెడ్ మావోయిస్టు కమాండర్. 43 ఏళ్ల ఈ వ్యక్తి పీపుల్స్ లిబరేషన్ గెరిల్లా ఆర్మీ ( పి ఎల్ జి ఏ )లోని బెటాలియన్ నంబర్ వన్‌కు నాయకత్వం వహించాడు.



ఇది అత్యంత ప్రాణాంతకమైన మావోయిస్టు స్ట్రైక్ యూనిట్‌గా పరిగణించబడుతుంది. రూ.50 లక్షల బహుమతిని కలిగి ఉన్న హిడ్మా, సిపిఐ (మావోయిస్ట్) సెంట్రల్ కమిటీలో ఛత్తీస్‌గఢ్‌లోని బస్తర్ ప్రాంతం నుండి వచ్చిన ఏకైక గిరిజనుడు. 2010లో దంతెవాడలో 76 మంది సెంట్రల్ రిజర్వ్ పోలీస్ ఫోర్స్ (సి ఆర్ పి యఫ్)




సిబ్బందిని ఊచకోత కోసిన సంఘటనకు అతను ప్రధాన సూత్రధారి అని చెప్పబడింది. భారతదేశంలో భద్రతా దళాలపై మావోయిస్టులు చేసిన అత్యంత ఘోరమైన దాడి ఇది. 2021లో ఛత్తీస్‌గఢ్‌లోని సుక్మాలో 22 మంది కేంద్ర పారామిలిటరీ సిబ్బంది హత్య వెనుక హిడ్మా ప్రధాన సూత్రధారి అని కూడా భావిస్తున్నారు. యాభై ఇళ్ళు కూడా లేని పువ్వర్తి (హిడ్మా సొంతూరు) నుండి దాదాపూగా తొంభై మంది యువకులు మావోయిస్టు ఉద్యమంలోకి వెళ్ళారంటేనే అర్ధం చేసుకోవచ్చు హిడ్మా ప్రభావం ఆ యువకులపై ఎంత ఉంటుందో ఆ యాభై ఇళ్ళను, ఆ యువకుల్ని కట్టడి చేయడానికి 3000 మందితో పువ్వర్తి లోనే బేస్ క్యాంపును ఏర్పాటు చేసింది ఛత్తీస్ ఘడ్ ప్రభుత్వం.

హిడ్మా గ్రామాన్ని తమ అధీనంలోకి తీసుకున్నామని చాటడానికి కట్టుదిట్టమైన భద్రతల నడుమ జాతీయ జెండాను ఎగురవేసి గర్వంగా చెప్పుకున్నారు. ఎన్నికల కూడా నిర్వహించి తమ సత్తాను నిరూపించుకుంటామని గత లోక్ సభ ఎన్నికలో శత విధాలుగా




ప్రయత్నించినా ఆ పోలింగ్ (పువ్వర్తి)బూత్ పరిధిలో 547 మంది ఓటర్లలో ఓటు వేసిన వాళ్లు కేవలం 31 మంది మాత్రమే. ఆ 31 మందిలో ఒక్కరు కూడా ఆ గ్రామానికి చెందిన వాళ్ళు లేరంటేనే అర్థం చేసుకోవచ్చు హిడ్మా పై ఆ ప్రజలకున్న నమ్మకం. అందుకే ప్రభుత్వాలకు హిడ్మా అంటే కంటగింపు.

## ఆకాశమే హద్దుగా ఎదిగేందుకు మహిళలకు ప్రభుత్వ తోడ్పాటు

### రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత జౌళి శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వర రావు రఘునాథపాలెం మండల కేంద్రంలో చిల్డ్రన్ హోమ్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసి, మహిళలకు ఇందిరమ్మ చీరలను పంపిణీ చేసిన మంత్రి తుమ్మల

ఖమ్మం, రఘునాథపాలెం, నేటి శుభోదయ ::: ఆకాశమే హద్దుగా ఎదిగేందుకు మహిళలకు ప్రభుత్వం తోడ్పాటు అందిస్తుందని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత జౌళి శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వర రావు తెలిపారు. మంత్రివర్యులు





తుమ్మల నాగేశ్వర రావు బుధవారం రఘునాథపాలెం మండల కేంద్రంలో ఎంపిడిఓ కార్యాలయం వద్ద కోటి 35 లక్షల రూపాయలతో చేపట్టనున్న బాల సదనం భవన నిర్మాణ పనులకు జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టితో కలిసి శంకుస్థాపన చేశారు. అనంతరం ఇందిరా గాంధీ జయంతి సందర్భంగా వారి చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ గరీబీ హఠావో నినాదంతో పేదల అభ్యున్నతి కోసం నిరంతరం శ్రమించిన మహా నాయకురాలు ఇందిరా గాంధీ 108వ జయంతి సందర్భంగా మహిళలకు చీరల పంపిణీ కార్యక్రమం ప్రారంభించడం సంతోషంగా ఉందని అన్నారు. సామాన్యులు, శ్రమ జీవులకు మేలు చేస్తూ ఇందిరా గాంధీ పరిపాలన పద్ధతుల్లో అనేక సంస్కరణలు అమలు చేశారని, ఇందిరమ్మ పాలన అంటే పేద ప్రజల పాలన అనే కీర్తి సంపాదించుకున్నారని మంత్రి తెలిపారు. ఆర్థికపరమైన సమస్యలు ఉన్నప్పటికి మహిళా సంక్షేమానికి కట్టుబడి అనేక కార్యక్రమాలను సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం అమలు చేస్తుందని అన్నారు. రాష్ట్రంలోని మహిళలకు పుట్టింటి నుంచి అందించే సారే లాగా భావిస్తూ ప్రభుత్వం ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమం




చేపట్టిందని, కోటి మంది మహిళలకు కోటి చీరలు పంపిణీ చేయడం జరుగుతుందని అన్నారు. మహిళా సంఘాల్లోని వారికి ప్రత్యేకంగా గుర్తింపు లభించే విధంగా మహిళలకు ఇష్టమైన డిజైన్ తో కూడిన చీరను పంపిణీ చేస్తున్నామని అన్నారు. మహిళలు ఆకాశమే హద్దుగా ఎదగాలని లక్ష్యంతో నీలం రంగు చీరలను పంపిణీ చేయాలని నిర్ణయించామని అన్నారు. ఆర్టీసీ బస్సులు, పెట్రోల్ బంకు, సోలార్ విద్యుత్ ప్లాంట్ వంటి అనేక రంగాలలో మహిళలు ఆర్థికంగా ఎదిగేందుకు ప్రభుత్వం తోడ్పాటు అందిస్తుందని అన్నారు. సిరిసిల్లలోని చేనేత కార్మికులు తయారు చేసిన ఇందిరమ్మ చీరలను నవంబర్ 19 నుంచి డిసెంబర్ 9 వరకు మొదటి విడత గ్రామీణ ప్రాంతాల్లో 18 సంవత్సరాలు నిండిన ప్రతి మహిళకు అందించాలని ప్రభుత్వం నిర్ణయించిందని అన్నారు. కులగణన సర్వే ప్రకారం వచ్చిన సమాచారంలో 18 సంవత్సరాలు నిండిన ప్రతి మహిళకు ఇందిరమ్మ



చీర పంపిణీ చేయాలని మంత్రి అన్నారు. మహిళా సంఘాలు ఆర్థికంగా ఎదిగేందుకు పాఠశాల ఏక రూప దుస్తులు కుట్టే బాధ్యతలు అప్పగించడం జరిగిందని అన్నారు. జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమాన్ని నేడు ముఖ్యమంత్రి ప్రారంభించారని అన్నారు. ఖమ్మం జిల్లాలోని గ్రామీణ ప్రాంతాలలో 18 సంవత్సరాలు నిండిన మహిళలకు ఇందిరమ్మ చీరలు పంపిణీ చేయడం జరుగుతుందని అన్నారు. జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో చదివే లక్షా 27 వేల మంది విద్యార్థులకు ఏకరూప దుస్తులు మహిళా సంఘాల ద్వారా కుట్టించి, కోటి 27 లక్షల రూపాయల ఆదాయం పొందారని అన్నారు. ఖమ్మం జిల్లాలో 5.8 మెగా వాట్ల సామర్థ్యంతో 2 సోలార్ విద్యుత్ ప్లాంట్ లను మహిళా



సంఘాల ద్వారా ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ ద్వారా మహిళా సంఘాలచే 35 కోట్లు ఖర్చు పెట్టి ప్రభుత్వ పాఠశాలలను బాగు చేసుకున్నామని అన్నారు. ప్రతి ఒక మహిళకు తప్పని సరిగా చీర అందుతుందని ఎటువంటి కంగారు పడాల్సిన అవసరం లేదని అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ఎటువంటి ఫిర్యాదులు రాకుండా విజయవంతంగా చీరల పంపిణీ పూర్తి చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. మహిళా సంఘాల సభ్యులు మాట్లాడుతూ వడ్డీ లేని రుణాలు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, షీ రాక్స్ సెంటర్, స్ట్రీట్ టీ స్టాల్స్, మహిళా మార్ట్ ఏర్పాటు వంటి అనేక మహిళా సంక్షేమ కార్యక్రమాలను రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయడం సంతోషంగా ఉందని అన్నారు. పుట్టింటి చీర అందినట్లుగా ప్రభుత్వం నుంచి అందే ఇందిరమ్మ చీరను పరిగణించాలని అన్నారు. అనంతరం మంత్రి మహిళలకు ఇందిరమ్మ చీరలను పంపిణీ చేశారు. 54 కోట్ల 13 లక్షల బ్యాంక్ లింకేజ్ రుణాల చెక్కు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, ఖమ్మం మార్కెట్ కమిటీ చైర్మన్ హన్మంత రావు, మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, ఖమ్మం నగర కార్పొరేటర్లు, డీఆర్డీఓ సన్యాసయ్య, డి.డబ్ల్యు.ఓ. రాంగోపాల్ రెడ్డి, ఆర్ అండ్ బి ఎస్‌ఈ యాకోబు, ఖమ్మం ఆర్డీఓ నరసింహా రావు, పంచాయతీ రాజ్ ఎస్ఇ వెంకట్ రెడ్డి, ఆర్ డబ్ల్యు ఎస్ ఇ ఇ లు పుష్పలత, మండల తహసీల్దార్ శ్వేత, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

### షాద్ నగర్ ఎమ్మెల్యే "వీర్లపల్లి శంకర్" ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఇందిరా గాంధీ జయంతి నివాళి

## పేదవాడి ఆకలి తీర్చిన ఇందిరాగాంధీ

షాద్నగర్ నియోజకవర్గం నేటి శుభోదయ ప్రతినిధి నవంబర్ 20 : గరిబీ హఠావో నినాదంతో దేశంలోని పేదల ఆకలి తీర్చిన ఘనత స్వర్గీయ మాజీ ప్రధాని ఇందిరా గాంధీకే దక్కుతుందని షాద్ నగర్






ఎమ్మెల్యే, రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ "వీర్లపల్లి శంకర్" అన్నారు. భారతదేశ ప్రథమ మహిళా ప్రధానమంత్రి, ఉక్కు మహిళ, దేశ సేవకై తన జీవితాన్ని అంకితం చేసిన మహనీయురాలు స్వర్గీయ ఇందిరా గాంధీ జయంతి సందర్భంగా షాద్ నగర్ పట్టణంలో ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఆమె చిత్ర పటానికి పూలమాలలు వేసి ఎమ్మెల్యే తో పాటు పలువురు కాంగ్రెస్ నాయకులు నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు కొంకళ్ళ చెన్నయ్య ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బాబర్ అలీ ఖాన్, సీనియర్ నాయకుడు అగ్గనూర్ బస్వం, మహ్మద్ ఇబ్రహీం,చెంది తిరుపతి రెడ్డి, గిరిజన ఆదివాసీ రాష్ట్ర కో ఆర్డినేటర్ రఘు నాయక్,కొందుర్గ్ మండల పార్టీ అధ్యక్షుడు కృష్ణా రెడ్డి,, ఫరూఖ్ నగర్ మండల పార్టీ అధ్యక్షుడు శ్రీకాంత్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బాలరాజ్ గౌడ్,ఖదీర్, ఇసాక్,ముబారక్ అలీ ఖాన్, పాషా, మాధవలు యాదవ్, బచ్చలి నరేష్, అశోక్, మహబూబ్ తదితరులు పాల్గొన్నారు..

Printed Published and owned by Gongura Srinivas Rao, Printed at M R Publications, # 6-3-1880, Vanasthalipuram, Ranga Reddy (Dist), Telangana 500070. at H.No 8-7-12/671, Sai Colony, Madhubun Colony, Rajendranagar, Ranga Reddy District, Telangana-500077, Editor: Gongura Srinivas Rao RNI Title Code :- RNI TELTEL/2024/89620

# ఘనంగా ఇందిరా గాంధీ జయంతి వేడుకలు

### దేశానికి ఇందిరాగాంధీ చేసిన సేవలు చిరస్మరణీయం

### మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దొడ్డ బాలాజీ



ముత్తారం:నేటి శుభోదయం-19: భారతదేశ తొలి మహిళా ప్రధాని ఇందిరా గాంధీ జయంతి ముత్తారం మండల కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు,టీపీసీసీ ప్రధాన కార్యదర్శి దుద్దిళ్ల శ్రీను బాబు సూచనలతో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దొడ్డ బాలాజీ ఆధ్వర్యంలో కేకు కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా బాలాజీ మాట్లాడుతూ ఇందిరా గాంధీ దేశ అభివృద్ధికి చేసిన సేవలు చిరస్మరణీయమని,బ్యాంకుల జాతీయాకరణ,భూ సంస్కరణలు, పేదరిక నిర్మూలనలో వారూ చూపిన దూరదృష్టి దేశ దిశను మార్చిందని అన్నారు.ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం, సన్నబియ్యం పంపిణీ వంటి సంక్షేమ కార్యక్రమాలు వారి ఆశయాలకే నిదర్శనం అని కొనియాడారు.ఈ కార్యక్రమంలో బుచ్చం రావు,వాజిద్ పాషా,వినీత్, శంకర్,సమ్మయ్య,అనుము ప్రశాంత్,అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరా గాంధీ కీ ఘనంగా నివాళులర్పించిన

### కాంగ్రెస్ నాయకులు



మంథని, నవంబర్-19 నేటి శుభోదయ :: ఇందిరాగాంధీ జయంతి సందర్భంగా మంథని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అయిలి ప్రసాద్ ఆధ్వర్యంలో మంత్రి దుదిల్ల శ్రీధర్ బాబు క్యాంపు కార్యాలయంలో ఇందిరాగాంధీ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించిన కాంగ్రెస్ నాయకులు. ఈ సందర్భంగా అయిలి ప్రసాద్ మాట్లాడుతూ... ఇందిరా గాంధీ దేశ తొలి మహిళా ప్రధానిగా, పార్లమెంటరీ ప్రతిపక్ష నాయకురాలుగా, అఖిల భారత కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు ఇందిరాగాంధీ భారత దేశ ప్రజలకు అనేక సేవలను అందించారని కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి ఎంతగానో కృషి చేయడం జరిగిందని అన్నారు.గరీబి హఠావో నినాదంతోటి ఈ దేశంలో ఉన్నటువంటి పేదరిక నిర్మూలన కోసం ప్రతి ఒక్కరికి కూడు గూడు గుడ్డ అందించడం కోసం వారు ఎంతగానో తోడ్పడటం జరిగిందని అన్నారు.శ్రీధర్ బాబు , శ్రీను బాబు నాయకత్వంలో ఇందిరా గాంధీ ఆశయ సాధన కోసం కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం మంథని నియోజకవర్గం అభివృద్ధి కోసం పని చేస్తామని ఈ సందర్భంగా వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, సీనియర్ నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, అనుబంధ సంఘాల నాయకులు, అన్ని విభాగాల నాయకులు, కాంగ్రెస్ పార్టీ అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

# కారంపూడిలో రాచగావుతో ప్రారంభమైన పలనాటి వీరుల ఆరాధన ఉత్సవాలు



నేటి శుభోదయ 19 నవంబర్ పల్నాడు జిల్లా కారంపూడి : గత ఎనిమిది వందల సంవత్సరాలకు పైగా జరుగుతున్న పలనాటి వీరుల ఆరాధన ఉత్సవాలు మండల కేంద్రమైన కారంపూడి లో బుధవారం ఎంతో ఉత్సాహంగా రాచగావుతో ప్రారంభమయ్యాయి. పలనాడు రాజ్యానికి మాచర్లను రాజధానిగా చేసుకొని అనుగురాజు పరిపాలించేవాడు. అనుగు రాజుకు ఇద్దరు భార్యలు.ఒక భార్య కొడుకు మలి దేవుడు రెండవ భార్య కొడుకు నలగామ రాజు వీరు ఇరువురు రాజ్యాధికారం కొరకు పోటీలు పడటం చూసిన అనుగురాజు పలనాటి రాజ్యాన్ని రెండుగా విడగొట్టి ఇరువురు కుమారులకు రెండు రాజ్యాలను అప్పగించటం జరిగిందని,వారిలో ఒకరికి మాచర్లను, ఒకరికి గురజాలను పంచే ఇవ్వటం జరిగిందని,గురజాలను రాజధానిగా చేసుకొని నలగామ రాజు , మాచర్లను రాజధానిగా చేసుకొని మలిదేవుడు, మాచర్ల రాజ్యానికి బ్రహ్మనాయుడు మహామంత్రిగాను, గురజాల రాజ్యానికి నాగమ్మ మహామంత్రిగాను పరిపాలన సాగిస్తూ, మహాభారతంలో పాండవ,కౌరవులు రాజ్యం కోసం యుద్ధం చేసి ఇరు వర్గాల వారు ఆనవాళ్లు లేకుండా పోయినట్లుగా మనం మహాభారతంలో చదువుకున్నాం. అలాగే పలనాటి చరిత్రలో కూడా దాయాదుల పోరులోనే రాజ్యాలను కోల్పోయి, ఎంతోమంది సైనికులను ఇరురాజ్యాలు కోల్పోయారు. యుద్ధానంతరం బ్రహ్మనాయుడు వైరాగ్యంతో కారంపూడి రుణభూమికి దగ్గరలో ఉన్న గుత్తికొండ బిలంలో తపస్సు చేసుకొనుటకు వెళ్ళిపోయాడని, ఇప్పటికీ బ్రహ్మనాయుడు తో పాటు ఋషులు ఈ బిలం గుహలలో తపస్సులో నిమగ్నమై ఉన్నారని పల్నాటి ప్రజలు నమ్మకం. ఇక ప్రస్తుతంలోకి వస్తే బుధవారం రాచగావుతో పలనాటి వీరుల ఆరాధన ఉత్సవాలు మొదలయ్యాయి. రాచగావు అనగా పలనాటి చరిత్ర ప్రకారం పోతురాజుకు సైనికులు రక్షణ వలయంగా ఉండి యుద్ధానికి ఆహ్వానించటం. గావు అంటే రక్షణగా ఉన్నామన్నట్లుగా చూసే చూపు అని చూపు అర్థం. ఇప్పుడు ఈ ఉత్సవాలలో రాచగావు అంటే వీరుల గుడి పీఠాధిపతి, ఆచారవంతులతో యుద్ధంలో మరణించిన వారి ఆయుధాలతో తమ శరీరంపై రక్తం చిందేలా కొట్టుకుంటూ చేసేదే సేవ. అలా సేవా చేసుకుంటూ వచ్చి పోతురాజును ఉత్సవాలకు ఆహ్వానించటమే రాచగావు. బుధవారం సాంప్రదాయబద్ధంగా పీఠాధిపతి పిడుగు తరుణ్ చెన్నకేశవ ఆచారవంతుతో రాచగావు కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధల నిర్వహించారు. వీరుల గుడిని సందర్శించిన స్థానిక శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మానంద రెడ్డి గురజాల డి.ఎస్.పి జగదీష్. పల్నాటి వీరుల ఆరాధన ఉత్సవాలు ప్రారంభమైన రోజు స్థానిక శాసనసభ్యులు బ్రహ్మానంద రెడ్డి గురజాల డిఎస్పి జగదీష్ గుడిలోని ఆయుధాలను దర్శించుకుని పీఠాధిపతి తరుణ్ చెన్నకేశవ చే ఆశీర్వచనం తో పాటు సత్కారాన్ని పొందారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకుడు విజయకుమార్ ఆచారవంతులు పాల్గొన్నారు.

# అతి భయంకరంగా ట్రాను పారము

### చెట్ల పొదలతో నిండిపోయిన ట్రాన్సపరము

### పట్టించుకోని విద్యుత్ శాఖ అధికారులు మరియు గ్రామపంచాయతీ సిబ్బంది

**షాద్నగర్ నియోజకవర్గం నేటి శుభోదయ ప్రతినిధి నవంబర్ 19: రంగారెడ్డి జిల్లా కొత్తూరు మండలంలోని గూడూరు గ్రామములో ట్రాన్సపారము మొత్తం చెట్ల పొదలలో నిండిపోయింది కంటికి కనిపిచకుండా అతి భయంకరంగా చెట్లల్లో నిండిపోయి ఉంది స్థానికులు భయభ్రాంతులకు గురవుతున్నారు చెట్లలో ఉన్నట్టు ట్రాన్సపరము బయటకు కనిపించకపోవడంతో పశువులు మేకలు చెట్లల్లోకి వెళ్లి మేతకు వెళ్లినప్పుడు ప్రమాదం జరగవచ్చును అక్కడ విద్యుత్ షాక్ తగిలే అవకాశం ఉందని స్థానికులు ఆరోపిస్తున్నారు కనుక ఇప్పటికైనా ట్రాన్సపారం దగ్గర ఉన్న చెట్లను తీసి శుభ్రంగా ఉంచాలని గూడూరు గ్రామస్తులు కోరుతున్నారు**

# కారంపూడిలో రాచగావుతో ప్రారంభమైన పలనాటి వీరుల ఆరాధన ఉత్సవాలు

నేటి శుభోదయ 19 నవంబర్ పల్నాడు జిల్లా కారంపూడి : గత ఎనిమిది వందల సంవత్సరాలకు పైగా జరుగుతున్న పలనాటి వీరుల ఆరాధన ఉత్సవాలు మండల కేంద్రమైన కారంపూడి లో బుధవారం ఎంతో ఉత్సాహంగా రాచగావుతో ప్రారంభమయ్యాయి. పలనాడు రాజ్యానికి మాచర్లను రాజధానిగా చేసుకొని అనుగురాజు పరిపాలించేవాడు. అనుగు రాజుకు ఇద్దరు భార్యలు.ఒక భార్య కొడుకు మలి దేవుడు రెండవ భార్య కొడుకు నలగామ రాజు వీరు ఇరువురు రాజ్యాధికారం కొరకు పోటీలు పడటం చూసిన అనుగురాజు పలనాటి రాజ్యాన్ని రెండుగా విడగొట్టి ఇరువురు కుమారులకు రెండు రాజ్యాలను అప్పగించటం జరిగిందని,వారిలో ఒకరికి మాచర్లను, ఒకరికి గురజాలను పంచే ఇవ్వటం జరిగిందని,గురజాలను రాజధానిగా చేసుకొని నలగామ రాజు , మాచర్లను రాజధానిగా చేసుకొని మలిదేవుడు, మాచర్ల రాజ్యానికి బ్రహ్మనాయుడు మహామంత్రిగాను, గురజాల రాజ్యానికి నాగమ్మ మహామంత్రిగాను పరిపాలన సాగిస్తూ, మహాభారతంలో



పాండవ,కౌరవులు రాజ్యం కోసం యుద్ధం చేసి ఇరు వర్గాల వారు ఆనవాళ్లు లేకుండా పోయినట్లుగా మనం మహాభారతంలో చదువుకున్నాం. అలాగే పలనాటి చరిత్రలో కూడా దాయాదుల పోరులోనే రాజ్యాలను కోల్పోయి, ఎంతోమంది సైనికులను ఇరురాజ్యాలు కోల్పోయారు. యుద్ధానంతరం బ్రహ్మనాయుడు వైరాగ్యంతో కారంపూడి రుణభూమికి దగ్గరలో ఉన్న గుత్తికొండ బిలంలో తపస్సు చేసుకొనుటకు వెళ్ళిపోయాడని, ఇప్పటికీ బ్రహ్మనాయుడు తో పాటు ఋషులు ఈ బిలం గుహలలో తపస్సులో నిమగ్నమై ఉన్నారని పల్నాటి ప్రజలు నమ్మకం. ఇక ప్రస్తుతంలోకి వస్తే బుధవారం రాచగావుతో పలనాటి వీరుల ఆరాధన ఉత్సవాలు మొదలయ్యాయి. రాచగావు అనగా పలనాటి చరిత్ర ప్రకారం పోతురాజుకు సైనికులు రక్షణ వలయంగా ఉండి యుద్ధానికి ఆహ్వానించటం. గావు అంటే రక్షణగా ఉన్నామన్నట్లుగా చూసే చూపు అని చూపు అర్థం. ఇప్పుడు ఈ ఉత్సవాలలో రాచగావు అంటే వీరుల గుడి పీఠాధిపతి, ఆచారవంతులతో యుద్ధంలో మరణించిన వారి ఆయుధాలతో తమ శరీరంపై రక్తం చిందేలా కొట్టుకుంటూ చేసేదే సేవ. అలా సేవా చేసుకుంటూ వచ్చి పోతురాజును ఉత్సవాలకు ఆహ్వానించటమే రాచగావు. బుధవారం సాంప్రదాయబద్ధంగా పీఠాధిపతి పిడుగు తరుణ్ చెన్నకేశవ ఆచారవంతుతో రాచగావు





కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధల నిర్వహించారు. వీరుల గుడిని సందర్శించిన స్థానిక శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మానంద రెడ్డి గురజాల డి.ఎస్.పి జగదీష్. పల్నాటి వీరుల ఆరాధన ఉత్సవాలు ప్రారంభమైన రోజు స్థానిక శాసనసభ్యులు బ్రహ్మానంద రెడ్డి గురజాల డిఎస్పి జగదీష్ గుడిలోని ఆయుధాలను దర్శించుకుని పీఠాధిపతి తరుణ్ చెన్నకేశవ చే ఆశీర్వచనం తో పాటు సత్కారాన్ని పొందారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకుడు విజయకుమార్ ఆచారవంతులు పాల్గొన్నారు.

# 'సామినేని హత్య'పై దశలవారీ పోరాటాలు

### నిందితుల అరెస్ట్ కు 25న నిరసన దీక్ష
### ఇది ముమ్మాటికీ రాజకీయ హత్యే
### రాష్ట్రవ్యాప్త ఉద్యమాలకు పార్టీల నిర్ణయం
### సీపీఐ(ఎం) ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం
### హాజరైన బీఆర్ఎస్, సీపీఐ, సీపీఐ(ఎంఎల్) మాస్ లైన్, న్యూడెమోక్రసీ నేతలు

ఖమ్మం, నేటి శుభోదయ ::: చింతకాని మండలం పాతర్లపాడు గ్రామ మాజీ సర్పంచ్, సీపీఐ(ఎం) ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కమిటీ మాజీ సభ్యులు సామినేని రామారావు హత్యకేసు విచారణ పక్కదోవ పట్టేలా సాగుతోందని, ఘటన జరిగి 20 రోజులైనా నిందితులను అరెస్టు చేయటంలో పోలీసుల నిర్లక్ష్య వైఖరిని నిరసిస్తూ 25వ తేదీన



దీక్ష చేపట్టాలని వివిధ పార్టీలు, ప్రజాసంఘాల నేతలు పిలుపునిచ్చారు. సీపీఐ(ఎం) మధిర డివిజన్ కమిటీ కార్యదర్శి మడుపల్లి గోపాలరావు అధ్యక్షతన ఖమ్మంలోని సుందరయ్య భవనంలో బుధవారం ఏర్పాటు చేసిన రౌండ్ టేబుల్ సమావేశానికి (బీర్ఎస్, సీపీఐ, సీపీఐ(ఎంఎల్) మాస్ లైన్, న్యూడెమోక్రసీ, వివిధ ప్రజాసంఘాల నేతలు హాజరయ్యారు. రామారావు హత్యపై దశలవారీ పోరాటాలు చేపట్టాలని నిర్ణయించారు. రాష్ట్రవ్యాప్తంగా సమష్టి ఉద్యమానికి పిలుపునిచ్చారు.

### కుట్రపూరిత కోణంలో విచారణ : పోతినేని సుదర్శన్ రావు

కుట్రపూరిత కోణంలో రామారావు హత్యకేసు విచారణ సాగుతోందని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ రావు ఆరోపించారు. హత్య జరిగిన అక్టోబర్ 31వ తేదీన రామారావు సతీమణి స్వరాజ్యం ఫలానా వారు ఈ హత్యకు పాల్పడ్డారని పోలీసులకు ఫిర్యాదు చేసినా హంతకులను, కుట్రపన్ని హత్య చేయించిన వారిని ఇంతవరకూ అరెస్టు చేయలేదన్నారు. పోలీసు విచారణ హంతకులను, హత్యకు కుట్రదారులను పట్టుకునే పద్ధతిలో కాకుండా రామారావు కుటుంబం పైనో, ఆయన జీవితకాలం విశ్వసించిన పార్టీపైననో నేరం మోపే పద్ధతిలో సాగుతోందన్నారు. పిటిషన్ లో పేర్కొన్న నేరస్తులను ఇప్పటి వరకూ ఒక్కసారి కూడా విచారించలేదన్నారు. రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క ఒత్తిడి వల్ల నిందితుల నిర్ధారణలో జాప్యం జరుగుతోందన్నారు. నిందితులు అధికార పార్టీకి చెందిన వారు కావటంతో కేసు విచారణ సరిగా చేయకుండా పోలీసులు నీరుగార్చే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. రామారావు హంతకులను వెంటనే అరెస్టు చేయని పక్షంలో రాష్ట్రవ్యాప్త ఆందోళనలకు



పిలుపునిస్తామని, ఈ నిరసనలకు కలిసి రావాల్సిందిగా ఆయా పార్టీల నేతలకు పోతినేని విజ్ఞప్తి చేశారు.

### కిరాయి హత్యం సంస్కృతి ప్రమాదకరం : తాతా మధుసూదన్

కిరాయి హత్యల సంస్కృతిని ఆదిలోనే తుంచకపోతే మిగతాపార్టీల నాయకులకూ ప్రమాదమని ఎమ్మెల్సీ, బీఆర్ఎస్ ఖమ్మం



జిల్లా అధ్యక్షులు తాతా మధుసూదన్ ఆందోళన వ్యక్తం చేశారు. రామారావు హత్యను రాష్ట్ర సమస్యగా పరిగణించి తీవ్రంగా ఖండించాలని పిలుపునిచ్చారు. బీఆర్ఎస్ భావ ఘర్షణకు మాత్రమే ప్రాధాన్యం ఇస్తుంది తప్ప భౌతిక దాడులకు తమపార్టీ మద్దతు ఉండదన్నారు. హత్య జరిగి 20 రోజులైనా నిందితులను అరెస్టు చేయకపోగా పక్కదోవ పట్టేలా విచారణ సాగిస్తున్న పోలీసు అధికారులను బదిలీ చేయాలని డిమాండ్ చేశారు. మధిర, పాలేరు నియోజకవర్గంలో అక్రమ పద్ధతుల్లో కేసులు పెడుతున్నారని మండిపడ్డారు. ఉపముఖ్యమంత్రి సతీమణి మల్లు నందిని షాడో ఎమ్మెల్యేగా వ్యవహరిస్తున్నదన్నారు. విచారణలో జాప్యం ప్రభుత్వ, పోలీసుయంత్రాంగానికి సిగ్గు చేటన్నారు. జిల్లాలో ముగ్గురు మంత్రులుండి ఓ మంచి మనిషిని పొట్టన పెట్టుకున్న నిందితులను అరెస్టు చేయలేకపోతుండటాన్ని తప్పుబట్టారు. రామారావు హత్యోదంతంపై చేసే ఎలాంటి కార్యక్రమాలకైనా బీఆర్ఎస్ సంపూర్ణ మద్దతు ఉంటుందని ప్రకటించారు.

### ఇదీ ముమ్మాటికీ రాజకీయహత్యే : సండ్ర వెంకటవీరయ్య

రామారావుది ముమ్మాటికీ రాజకీయహత్యేనని మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య అన్నారు. కిరాయి హత్యల సంస్కృతిని ఖండించాల్సిందేనన్నారు. మధిర నియోజకవర్గంలోనే మరో హత్యోదంతం గోవిందాపురం కేసు విచారణ ట్రయల్ రన్ జరుగుతుంటే పబ్లిక్ ప్రాసిక్యూటర్ ను తప్పించటాన్ని బట్టి అధికారపార్టీ కేసుల విచారణను ఏరకంగా పక్కదోవ పట్టిస్తుందో అర్థం చేసుకోవచ్చన్నారు.

### న్యాయబద్ధ విచారణ చేయాలి : లింగాల కమలరాజ్

రాజకీయ హత్య కాదేమో..! అని ప్రజలను నమ్మించే ధోరణిలో కాంగ్రెస్ తీరు ఉందని జడ్పీ మాజీ చైర్మన్ లింగాల కమలరాజ్ ఆరోపించారు. ఈ కేసు విచారణ న్యాయబద్ధంగా సాగటం లేదన్నారు. తలైవీ (భట్టి సతీమణి) మెప్పు కోసం పోలీసు యంత్రాంగం పని చేస్తోందన్నారు. ఉన్నత రాజకీయ నాయకునిగా వేషం ఉంటే సరిపోదు. దాని వెనుక ఉన్న ద్వేషానికి నిదర్శనమే మధిర నియోజకవర్గంలో సాగుతున్న హత్యల పరంపర అని వ్యాఖ్యానించారు.

### పక్కదారి పట్టేలా విచారణ : దండి సురేష్

రామారావు హత్యకేసు పక్కదారి పట్టేలా విచారణ సాగుతోందని సీపీఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్ ఆరోపించారు. రామారావు హత్యను తమ పార్టీ తీవ్రంగా ఖండిస్తోందన్నారు. కేసు విచారణలో పోలీసు, ప్రభుత్వయంత్రాంగం తీరు అనుమానించేలా ఉందన్నారు.

### విచారణలో ఉద్దేశపూర్వక జాప్యం : గోకినేపల్లి వెంకటేశ్వర్లు

అధికారపార్టీ ఒత్తిడికి తలొగ్గి నిందితులను పట్టుకోవటంలో పోలీసులు ఉద్దేశపూర్వక జాప్యం చేస్తున్నట్టుగా కనిపిస్తోందని సీపీఐ(ఎంఎల్) మాస్ లైన్ జిల్లా కార్యదర్శి గోకినేపల్లి వెంకటేశ్వర్లు ఆరోపించారు. ఆధిపత్యం కోసం హత్యచేసినట్టు స్పష్టంగా కనిపిస్తున్నా.. ఇలా రాజకీయ హత్యకాదని అంటే మరి ఎలాంటి హత్యో నిరూపించాల్సిన బాధ్యత ఉపముఖ్యమంత్రి భట్టివిక్రమార్క పైనే ఉందన్నారు.

### హత్యలతో కమ్యూనిస్టుల వెనక్కు నెట్టలేరు : లక్ష్మీనారాయణ

రాజకీయ హత్యకాకపోతే మకేంటనేది? నిరూపించాల్సిన బాధ్యత పోలీసులపై ఉందని సీపీఐ(ఎంఎల్ ) న్యూ డెమోక్రసీ జిల్లా కార్యదర్శి



కోలా లక్ష్మీనారాయణ ప్రశ్నించారు. హత్యలతో కమ్యూనిస్టులను వెనక్కునెట్టలేదని అన్నారు. మధిర నియోజకవర్గంలో ఇరుగుతున్న హత్యలకు భట్టి సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ రౌండ్ టేబుల్ సమావేశంలో సామినేని రామారావు కుమారుడు విజయ్, టీడీపీ జిల్లా నాయకులు కేతినేని హరీశ్, సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మాచెర్ల భారతి, బండి రమేశ్, కళ్యాణం వెంకటేశ్వరరావు, వై.విక్రమ్, బొంతు రాంబాబు, మాదినేని రమేశ్. యర్రా శ్రీనివాస్, జిల్లా కమిటీ సభ్యులు మెరుగు సత్యనారాయణ, సీనియర్ నాయకులు ఎం. సుబ్బారావు. ఎన్డీ నేతలు పరకాల లక్ష్మి, ముత్యాలు, జాన్ రెడ్డి, బచ్చులకూర రఘాన్సీ, కొల్లేటి నాగేశ్వరరావు, పీడీఎస్ యు నాయకులు వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు.

# ట్యాబ్ ఎంట్రీలు వేగంగా చేయాలి

### కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి

### ఎస్.ఐ.ఆర్ ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించాలని ఆదేశం



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి:చిలుక విజయకు మార్:నవంబర్ 19(నేటి శుభోదయ): ధాన్యం విక్రయించిన రైతుల ఖాతాలలో సకాలంలో బిల్లులు జమ అయ్యేందుకు ట్యాబ్ ఎంట్రీలను వెంటవెంటనే చేయించాలని కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి అధికారులను ఆదేశించారు.ఏర్గట్ల,మోర్తాడ్ మండల కేంద్రాలలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను కలెక్టర్ బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు.తహసీల్దార్ కార్యాలయాలను సందర్శించి భూభారతి దరఖాస్తుల పరిష్కారం, స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ సన్నాహక ప్రక్రియ అమలు తీరుపై సమీక్షలు జరిపారు.కొనుగోలు కేంద్రాలు తనిఖీ చేసిన సందర్భంగా ఇప్పటి వరకు ఎంత పరిమాణంలో ధాన్యం సేకరించారు,ఎన్ని లారీల లోడ్ల ధాన్యం మిల్లులకు తరలించారు,ఇంకా ఎన్ని లోడ్ల ధాన్యం కేంద్రానికి వస్తుంది,వరి కోతలు పూర్తయ్యాయా తదితర



వివరాలను అడిగి తెలుసుకున్నారు.మిల్లులకు ధాన్యం పంపిన వెంటనే దిగుమతి చేసుకునేలా పర్యవేక్షణ జరపాలని,వెంటవెంటనే ట్రక్ షీట్లు తెప్పించుకుని ట్యాబ్ ఎంట్రీలు చేయించాలని ఆదేశించారు.పెండింగ్ లో ఉన్న ట్యాబ్ ఎంట్రీలన్నీ ఈ రోజే పూర్తి చేయాలని అన్నా

# బాపట్ల మండలం ఈస్ట్ బాపట్ల రైతు సేవ కేంద్రం వద్ద అన్నదాత సుఖీభవ - పీఎం కిసాన్ పథకం కింద రైతులకు రెండో విడత ఆర్థిక సహాయం పంపిణి కార్యక్రమంలో



బాపట్ల ప్రతినిధి నవంబర్ 19 (నేటి శుభోదయ): బాపట్ల మండలం ఈస్ట్ బాపట్ల రైతు సేవ కేంద్రం వద్ద అన్నదాత సుఖీభవ - పీఎం కిసాన్ పథకం కింద రైతులకు రెండో విడత ఆర్థిక సహాయం పంపిణి కార్యక్రమంలో జిల్లా ఇంచార్జి మంత్రి మరియు రాష్ట్ర గృహ నిర్మాణ సంస్థ మరియు సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రివర్యులు శ్రీ కొలుసు పార్థసారథి గారు, బాపట్ల జిల్లా కలెక్టర్ డాక్టర్ వాసుదేవ వినోద్ కుమార్ గార్లతో కలిసి బాపట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీ వేగేశన నరేంద్ర వర్మ రాజు గారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నరేంద్ర వర్మ రాజు గారు మాట్లాడుతూ :- రైతుల సంక్షేమమే కూటమి ప్రభుత్వం యొక్క ముఖ్య ఉద్దేశం అని అన్నారు. రాష్ట్రంలోని 46.86 లక్షలమంది రైతన్నలకు ఈ పథకం ద్వారా లబ్ధి చేకూరుతుందని అన్నారు. ఒక్కో రైతు బ్యాంక్ అకౌంట్ లో రెండో విడత రూ.7వేలు జమ అవుతాయని తెలిపారు. ఈ ఏడాది ఆగస్ట్ 2వతేదీన తొలి విడత నిధులు విడుదల కాగా, రెండో విడత నిధులను రైతన్నల ఖాతాలకు బదిలీ చేయడం జరుగుతుందని అన్నారు. రైతుల తలసరి ఆదాయం పెంచడమే కూటమి ప్రభుత్వం ముఖ్య ఉద్దేశమని అన్నారు. సాగు భూమి ఉన్న ప్రతి రైతుకు అన్నదాత సుఖీభవం పథకం ద్వారా రాష్ట్ర ప్రభుత్వం రూ.14 వేలు, కేంద్ర ప్రభుత్వం రూ.6 వేలు అందిస్తుందని తెలిపారు.

## బాపట్ల పురపాలక కమిషనర్ శ్రీ జి.రఘునాథ రెడ్డి గారు జి.బి.సి. రోడ్ మరియు వార్డుల నందు పర్యటన నిర్వహించారు



బాపట్ల పురపాలక సంఘం, బాపట్ల ప్రతినిధి నవంబర్ 19 (నేటి శుభోదయ): ఈ రోజు బాపట్ల పురపాలక కమిషనర్ శ్రీ జి.రఘునాథ రెడ్డి గారు జి.బి.సి. రోడ్ మరియు వార్డుల నందు పర్యటన నిర్వహించారు. ఈ పరిశీలనలో భాగంగా పారిశుద్ధ్య కార్మికుల తో ప్రత్యక్షంగా మాట్లాడి వార్డుల్లో ప్రతిరోజూ చేయాల్సిన పారిశుద్ధ్య పనులపై స్పష్టమైన సూచనలు ఇచ్చారు. చెత్త సేకరణ, రోడ్ల శుభ్రపరచడం, డ్రెయినేజ్ నిర్వహణ వంటి పనులను సమయానికి నిరంతరం చేయాలని కమిషనర్ గారు ఆదేశించారు. తరువాత కమిషనర్ గారు కృష్ణ మందిరం ప్రాంతం (34వ వార్డ్) నందు పర్యటించారు.అక్కడ ప్రజలు ఏళ్లుగా డ్రెయినేజ్ లేక ఇబ్బందులు పడుతున్న విషయం, మురుగునీరు పారుదల లేక పోవడం వల్ల సమస్యలు ఎక్కువగా ఉన్న విషయం ఆయన గమనించారు. వెంటనే డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ ను పిలిచి, ఆ ప్రాంతంలో డ్రెయినేజ్ వ్యవస్థ నిర్మాణానికి తక్షణమే సరైన అంచనా సిద్ధం చేసి, అత్యవసరంగా పనులను చేపట్టే విధంగా చర్యలు చేపట్టాలని సూచించారు. పట్టణ ప్రజల సమస్యలపై త్వరితంగా స్పందిస్తూ, ఎక్కడైనా శానిటేషన్ లేదా డ్రెయినేజ్ లోపాలు కనిపిస్తే వెంటనే చర్యలు తీసుకుంటామని కమిషనర్ గారు స్పష్టం చేశారు. ప్రజారోగ్య రక్షణ కోసం పురపాలక సంస్థ అన్ని చర్యలు కట్టుదిట్టంగా అమలు చేస్తుందని తెలిపారు. అనంతరం 3 వ వార్డు రాజీవ్ గాంధీ కాలనీ ఏరియా నందు మురుగు నీరు చెరువు పూడ్చు పనులను నేరుగా పరిశీలించారు. చెరువు ప్రక్కన ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా త్వరితగతిన చెరువును పూడ్చాలని ఆదేశించారు. ఈ పర్యటనలో వారి వెంట డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ యస్. యస్.ఆర్. కృష్ణా రెడ్డి మరియు పురపాలక సంఘ సిబ్బంది ఉన్నారు.

## డ్రగ్స్ వాడకం ఆరోగ్యనికి హానికరం



బాపట్ల ప్రతినిధి నవంబర్ 19 ( నేటి శుభోదయ) బాపట్ల పట్టణ సీఐ రాంబాబు: బాపట్ల పట్టణ సిఐ. రాంబాబు మరియు బాపట్ల శక్తి సబ్ డివిజన్ టీం, శక్తి యాప్ అవగాహన కార్యక్రమం ను బుధవారం బాపట్ల పట్టణం శ్రీ సరస్వతి గర్ల్స్ హై స్కూల్ నందు నిర్వహించినారు. ఈ సందర్భంగా బాపట్ల పట్టణ సిఐ రాంబాబు విద్యార్థులకు పర్సనాలిటీ డెవలప్మెంట్ మరియు క్రమశిక్షణ సమాజం పట్ల ఏ విధంగా అప్రమత్తంగా మెలగాలి అనే అంశాల పట్ల, విద్యార్థులకు భవిష్యత్తు పట్ల మోటివేషన్ ఇచ్చి, సమాజ శ్రేయస్సు కు విద్యార్థి దశలో ఏ విధంగా మెలగాలి విద్యార్థులు ఉన్నత స్థానానికి చేరాలంటే ఏ విధమైన విద్య నభ్యసించాలి, అభివృద్ధి చెందాలి, అనే అంశాలు మరియు డ్రగ్స్ వాడటం ఏ విధంగా ఆరోగ్యానికి,సమాజానికి ఇబ్బందులు ఏర్పడుతున్నాయి, మొదలగు అంశాల పట్ల విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగినది.



**ఈరోజు బాపట్ల మండలం నందిరాజుతోటలో జరగనున్న అన్నదాత కార్యక్రమానికి హాజరైనటువంటిమంత్రి కొలుసు పార్థసారధి కి మొక్కను అందజేసి స్వాగతం పలికిన బాపట్ల ఆర్డీఓ గ్లోరియా,తహసిల్దార్ షలీమా.**

## బొల్లి సూరమ్మకు నివాళులర్పించిన ఎమ్మెల్యే జారే



ఏన్కూర్, నవంబర్ 19, (నేటి శుభోదయం):: బొల్లి సూరమ్మ చిత్రపటానికి ఎమ్మెల్యే జారే ఆదినారాయణ నివాళులర్పించారు. మండల పరిధిలోని కాలనీ నాచారం గ్రామానికి చెందిన బొల్లి సూరమ్మ ఇటీవల అనారోగ్యంతో మరణించారు. విషయం తెలుసుకున్న అశ్వరావుపేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణ బుధవారం ఆమె దశదిన కార్యక్రమానికి హాజరయ్యారు. ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా సూరమ్మ కుటుంబ సభ్యులను ఓదార్చి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో వరస లక్ష్మణ్, కట్రం నరసింహారావు, ఆర్ఎం రామయ్య, మల్కం వినోద్ కుమార్, వరుస నాగరాజు, పూసం సుధీర్, వాసం నరేష్, పాయం వర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

## బాపట్ల జిల్లా ఎస్పీ ఉమామహేశ్వరరావు ఆదేశాలు మేరకు డీఎస్పీ రామాంజనేయులు నేతృత్వంలో సీఐ హరికృష్ణ ఆధ్వర్యంలో చందోలు ఎస్సై మర్రి వెంకట శివకుమార్ చందోల్ జాతీయ రహదారి పై వాహన తనిఖీలు నిర్వహించారూ.



బాపట్ల:ది:19-11-2025 నేటి శుభోదయ : చందోల్ ఎస్సై మర్రి వెంకట శివకుమార్ వాహన తనిఖీలో భాగంగా పత్రాలు లేని వంటి వాహనదారులకు ఫైన్లు విధిస్తూ మరియు వాహనదారులతో మాట్లాడుతూ చిన్నపిల్లలకి వాహనాలు ఇవ్వద్దు అంటూ, వాహనం నడిపేటప్పుడు ఓవర్ స్పీడ్ వెళ్లకుండా నిదానంగా ప్రయాణించమని చెప్పారు. వాహనదారులు వాహనం నడిపేటప్పుడు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలి , బండికి సంబంధించిన డాక్యుమెంట్స్ డ్రైవింగ్ లైసెన్స్ తప్పనిసరిగా వారి వెంట ఉంచుకోవాలి. మద్యం సేవించి వాహనాలు నడపరాదు, సెల్ఫోన్ మాట్లాడుతు వాహనం నడపరాదు అని చందోలు ఎస్సై మర్రి వెంకట శివకుమార్ వాహనదారులతో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో చందోలు ఎస్ఐ వారి సిబ్బంది పాల్గొన్నారు.

## అన్నదాత సాగుకు సుఖీభవ సాయం..!

### అన్నదాత సుఖీభవ కార్యక్రమంలో ఎమ్మెల్యే జూలకంటి..!



కారంపూడి నేటి శుభోదయ : రైతన్న సాగుకు కూటమి ప్రభుత్వం అన్నదాత సుఖీభవ - పీఎం కిసాన్ పథకాల ద్వారా పెట్టుబడి సాయం అందిస్తుందని మాచర్ల శాసన సభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి ఉద్ఘాటించారు. బుధవారం స్థానిక పాత బస్టాండ్ ప్రాంగణంలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్నదాత సుఖీభవ రెండో విడత నగదు పంపిణీ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ముందుగా వ్యవసాయ అనుబంధ స్టాల్స్ ను సందర్శించారు. అనంతరం ప్రకృతి వ్యవసాయం ప్రతినిధులు ఏర్పాటు చేసిన గో - ఆధారిత ప్రకృతి వ్యవసాయం మోడల్ ను సందర్శించారు. వేదికపై నియోజకవర్గ వ్యాప్తంగా 38 వేల 923 మంది రైతులకు రూ. 26 కోట్ల, 8 లక్షల నగదు చెక్కును రైతులకు అందజేశారు. టిడిపి వ్యవస్థాపకులు ఎన్టీఆర్, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చిత్రపటాలకు రైతులతో కలిసి పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ... గత ప్రభుత్వంలో రైతు సంక్షేమ పథకాలను గాలికొదిలేసి, రైతాంగాన్ని నిర్వీర్యం చేసిన ఘనుడు జగన్మోహన్ రెడ్డి అని ఆగ్రహం వ్యక్తం చేశారు. ధరల స్థిరీకరణ నిధి, ప్రకృతి విపత్తుల నిధులు అంటూ రైతులను మోసం చేసిన జగన్.. వారి ఆత్మహత్యలకు కారకులయ్యారని విమర్శించారు. ధాన్యం, ప్రతి కొనుగోలు విషయంలో జాగ్రత్తలు తీసుకుంటూ, తక్షణమే రైతు ఖాతాలో నగదు జమ చేస్తూ కూటమి ప్రభుత్వం రైతుకు అండగా నిలుస్తుందని గుర్తు చేశారు. దేశానికి అన్నం పెట్టే రైతులను ప్రధాని మోదీ, సీఎం చంద్రబాబు అన్ని విధాలుగా ఆదుకుంటున్నారని వివరించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గస్థాయి కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కోటి మంది మహిళలకు కోటి ఇందిరమ్మ చీరలు పంపిణీ

## వీడియో కాన్ఫరెన్స్ లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వివాదాలకు తావు లేకుండా పూర్తి చేయాలని ఆదేశం



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ నవంబర్ 19 (నేటి శుభోదయ): మాజీ ప్రధాని ఇందిరాగాంధీ జయంతి సందర్భంగా కోటి మంది మహిళలకు కోటి ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమానికి శ్రీకారం చుట్టామని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు.ఆడబిడ్డలకు సారె,చీర పెట్టడం తెలంగాణ సంప్రదాయం అని గుర్తు చేశారు.ఇందులో భాగంగా ఆడబిడ్డలకు ఇందిరమ్మ చీరలను పంపిణీ చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుందన్నారు.వివిధ జిల్లాల కలెక్టర్లు,మహిళా సమాఖ్య సభ్యులతో



ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బుధవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమావేశం నిర్వహించారు.ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క,మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి,సీతక్క,పొన్నం ప్రభాకర్,కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి,వాకాటి శ్రీహరి,సిఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి,ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు,ఇతర ఉన్నతాధికారులు సచివాలయం నుండి సీఎం తో కలిసి వీ.సీలో భాగస్వాములవగా,నిజామాబాద్ కలెక్టరేట్ నుంచి జిల్లా పాలనాధికారి టి.వినయ్ కృష్ణారెడ్డి,మహిళా సమాఖ్య ప్రతినిధులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ,ఇందిరమ్మ చీరల పంపిణీ ప్రక్రియకు సంబంధించి ప్రతీ నియోజకవర్గానికి ఒక ప్రత్యేక అధికారిని నియమించాలని,నియోజకవర్గాల్లోని అన్ని మండల కేంద్రాల్లో విడతల వారీగా ప్రజా ప్రతినిధుల ఆధ్వర్యంలో ఇందిరమ్మ చీరల పంపిణీ చేపట్టాలన్నారు.పండగ వాతావరణంలో ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమం జరగాలని,మహిళల ఉన్నతి - తెలంగాణ ప్రగతి కార్యక్రమం పేరుతో చీరల పంపిణీ చేపట్టాలని సూచించారు.పూర్తి వివరాలతో ప్రతీ మహిళకు ఇందిరమ్మ చీరలు అందేలా అధికారులు పారదర్శకంగా వ్యవహరించాలని,గ్రామీణ ప్రాంతాల్లో డిసెంబర్ 9 వరకు ఇందిరమ్మ చీరల పంపిణీ పూర్తి చేయాలని ఆదేశించారు.పట్టణ ప్రాంతాల్లో మార్చి1 నుంచి 8 వరకు ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమం ఉంటుందని తెలిపారు.వివాదాలకు తావు లేకుండా ఇందిరమ్మ చీరల పంపిణీ ప్రక్రియ పూర్తి చేయాలన్నారు.మహిళలకు ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణం కల్పించడమే కాకుండా,వాటికి మహిళలను యజమానులను చేశామని,స్కూల్ యూనిఫారంలు కుట్టే కుట్టుపని బాధ్యత మహిళా సంఘాలకే అప్పగించామని,ఇందిరమ్మ క్యాంటీన్లు,శిల్పారామంలో 3 ఎకరాల్లో ఇందిరా మహిళా శక్తి బజార్ ఏర్పాటు చేశామని గుర్తు చేశారు.ఆన్ లైన్ మార్కెట్ కోసం అమెజాన్ తో సంప్రదింపులు చేస్తున్నామని,జాతీయ,అంతర్జాతీయ స్థాయిలో మహిళలు తయారు చేసిన ఉత్పత్తులకు గుర్తింపు తెచ్చే ప్రయత్నం చేస్తున్నామని తెలిపారు.కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు వెళుతోందని అన్నారు.వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ అంకిత్,ట్రైనీ కలెక్టర్ కరోలిన్ చింగ్తియాన్ మావీ,డీఆర్డీఓ సాయాగౌడ్,డీపీఓ శ్రీనివాస్ రావు,మున్సిపల్ కమిషనర్లు,మహిళా సమాఖ్య ప్రతినిధులు పాల్గొన్నారు.

## తెల్లవారుజామున చందోలు ఎస్సై మర్రి వెంకట శివ కుమార్ రెడ్డిపాలెం టోల్ ప్లాజా వద్ద వాహన తనిఖీలు నిర్వహించారు



బాపట్ల ది :19-11-2025 నేటి శుభోదయ : బాపట్ల డిఎస్పి రామాంజనేయులు గారి ఆదేశాలు మేరకు సీఐ హరికృష్ణ ఆధ్వర్యంలో చందోల్ ఎస్సై మర్రి వెంకట శివ కుమార్ వారి విధుల్లో భాగంగా ఈరోజు తెల్లవారుజామున ఎన్హెచ్ హైవే 216 రెడ్డిపాలెం టోల్ ప్లాజా వద్ద వెహికల్ డ్రైవ్ నిర్వహించినారు అందులో భాగంగా వాహన పత్రాలు తనిఖీ చేశారు. ౦ వాహనదారులతో మాట్లాడి అర్ధరాత్రి సమయంలో నిద్ర వచ్చినప్పుడు సురక్షితమైన ప్రాంతంలో వాహనాన్ని పక్కకు ఆపుకొని విశ్రాంతి తీసుకోమని డబల్ డ్రైవర్ ని మెయింటైన్ చేస్తూ వారి గమ్య స్థానానికి క్షేమంగా చేరమని చెప్పారు. ౦ఎస్సై మర్రి వెంకట శివ కుమార్ వాటర్ బాటిల్ ఇచ్చి ఫేస్ వాష్ చేపించారు. ఈ కార్యక్రమంలో చందోలు ఎస్సై వారి సిబ్బంది పాల్గొన్నారు.

## ఆపత్కాలంలో అండ టీడీపీ సభ్యత్వం ..!



మాచర్ల ఆర్సి ఇంచార్జ్ నంబర్ 19:(నేటి శుభోదయ): ఆపత్కాలంలో కార్యకర్తలకు టీడీపీ రూ.100 సభ్యత్వం అండగా ఉంటుంది మాచర్ల శాసన సభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి స్పష్టం చేశారు. బుధవారం స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బొదిలవీడు గ్రామానికి చెందిన టీడీపీ కార్యకర్త బెల్లంకొండ శ్రీనివాసరావు ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందగా.., పార్టీ సభ్యత్వం ప్రమాదబీమా రూ. 5 లక్షల నగదు చెక్కును భార్య లక్ష్మీదుర్గకు ఎమ్మెల్యే అందజేశారు. ఈ సందర్భంగా జూలకంటి మాట్లాడుతూ ఇంటి పెద్దను కొల్పోయి కష్టకాలంలో ఉన్నప్పుడు పార్టీ ఆర్థిక అండగా నిలబడేందుకు అధినేత చంద్రబాబు, జాతీయ ప్రధాన కార్యదర్శి లోకేష్ సభ్యత్వ బీమా తీసుకొచ్చారని చెప్పారు. కార్యకర్తల సంక్షేమ ధ్యేయంగా టీడీపీ పాటుపడుతోందని ఎమ్మెల్యే జూలకంటి పునరుద్ఘాటించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ సీనియర్ నాయకులు మందలపు రామకృష్ణ, యూనిట్ ఇంచార్జ్ సాదనాల ప్రసాద్, సాదనాల వెంకట్రామయ్య తదితరులు ఉన్నారు.

## సీపీఐ సీనియర్ నాయకుడు మేడా భూషయ్య మృతి



ఏన్కూర్, నవంబర్ 19, (నేటి శుభోదయం):: ఏన్కూరు గ్రామానికి చెందిన సిపిఐ సీనియర్ నాయకులు మేడభూషయ్య బుధవారం మృతి చెందారు. ఆయన గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ ఖమ్మం లో ప్రేవేట్ హాస్పిటల్ లో చికిత్స పొందుతూ మరణించారు. కమ్యునిస్ట్ పార్టీ కి నిబద్ధత కల్గిన నాయకుడిగా తన తుది శ్వాస విడిచే వరకు మండల సీనియర్ నాయకుడిగా సలహాలు సూచనలు ఇస్తూ పార్టీ ఇచ్చే అన్ని కార్యక్రమాల్లో పాల్గొని యువతకు స్పూర్తినిచ్చారు. గ్రామాల్లో పార్టీని పెంచడంలో కీలక పాత్ర పోషించారు. గ్రామ, మండల, జిల్లా రైతు సంఘం నాయకుడిగా తన పాత్ర నిర్వహించారు.ఆయన మృతికి సీపీఐ సీనియర్ నాయకులు పువ్వాడ నాగేశ్వరావు, రాష్ట కార్యదర్శి కూనంనేని సాంబశివరావు, రాష్ట కార్యదర్శి వర్గ సభ్యులు భాగం హేమంత్ రావు, జిల్లా కార్యదర్శి దండి సురేష్ సంతాపం ప్రకటించారు. రేపు ఉదయం (గురువారం) 10 గంటలకు అంతేక్రియలు జరుగుతాయని రాష్ట, జిల్లా నాయకులు పాల్గొంటున్నారని మండల కార్యదర్శి జాగర్లమూడి రంజిత్ కుమార్ తెలిపారు.

## పౌరుషాలకు ప్రతీక వీరుల ఆయుధ సంపత్తి..!





మాచర్ల ఆర్సి ఇంచార్జ్ నవంబర్ 19:( నేటి శుభోదయ): పౌరుషాలకు ప్రతీక వీరుల ఆయుధ సంపత్తి అని మాచర్ల శాసన సభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి వివరించారు. బుధవారం వీరుల మహెూత్సవం సందర్భంగా తనయుడు



జూలకంటి సాయి వివేకానందరెడ్డితో కలసి స్థానిక వీర్ల దేవాలయాన్ని ఆయన సందర్శించారు. ఆలయంలో పూజలు అందుకుంటున్న పల్నాటి యుద్ధం సమయంలో వాడిన ఆయుధాలకు ప్రత్యేక పూజలు నిర్వహించి, చేత పట్టుకొని అలనాటి పౌరుషాలను గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో మాచర్ల నియోజకవర్గ స్థాయి కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ సేవలు అభినందనీయం

### మార్కెట్ కమిటీ చైర్మన్ బోళ్ళ గంగారావు ఘనంగా నూకల వాసు పుట్టినరోజు వేడుకలు వేద పండితులు ఆశీర్వచనం కేక్ కటింగ్ 40 మంది నిరుపేదలకు దుప్పట్లు పంపిణీ



వైరా నవంబర్ 19 నేటి శుభోదయ: వైరా లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో లయన్ నూకల శ్రీనివాసరావు పుట్టినరోజు వేడుకలు వైరా లయన్స్ క్లబ్ అధ్యక్షులు వై బుచ్చి రామారావు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. పుట్టినరోజు సందర్భంగా వేద పాఠశాల కు బియ్యం కూరగాయలను వేద పాఠశాల పిల్లలకు దుప్పట్లు నిరుపేదలకు 40



మందికి రగ్గుల పంపిణీ చేశారు. పుట్టినరోజు పురస్కరించుకొని నూకల శ్రీనివాసరావు వాణిశ్రీ దంపతులను వేద పండితులు దుర్భాకుల కుమార్ శర్మ అవధాని ఆశీర్వదించారు అనంతరం కేక్ కటింగ్ చేశారు ఈ సందర్భంగా వైరా మార్కెటింగ్ కమిటీ చైర్మన్ బోళ్ళ గంగారావు మాట్లాడుతూ వైరా లయన్స్



క్లబ్ ఆధ్వర్యంలో గత 20 సంవత్సరాలుగా అనేక సేవా కార్యక్రమాలను అందిస్తూ అన్ని వర్గాల వారి ఆదరాభిమానాలు చూరకుంటున్నారని క్లబ్బు సభ్యుల పుట్టినరోజు పెళ్లిరోజు కార్యక్రమాల్లో సేవలందించటం పట్ల ఆయన ప్రశంసించారు అదేవిధంగా ఎంతో మంది నిరుపేదలనువిద్యార్థులను లయన్స్ క్లబ్ ద్వారా సేవలందించారని ఈ సందర్భంగా పేర్కొన్నారు క్లబ్ సేవలను ఆయన అభినందించారు ఈ కార్యక్రమంలో చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు వనమా విశ్వేశ్వరరావు ఆర్యవైశ్య కళ్యాణ మండపం అధ్యక్షులు డాక్టర్ పెరుమాళ్ళ కృష్ణమూర్తి మాజీ ఎంపీపీ కట్టా కృష్ణార్జునరావ్ చింతలపూడి వెంకటేశ్వరరావునూకల ప్రసాదరావు అన్నపూర్ణ గజ్జల కృష్ణమూర్తి మణి మిట్టపల్లి కిరణ్ కుమార్ రంగా రమేష్ మిట్టపల్లి రాఘవరావు సంగిశెట్టి వెంకటేశ్వర్లు కొణతాలపల్లి సుబ్బారావు కొణతాలపల్లి నగేష్ పోశం శ్యాం కుమార్ ఎంద్రపుడి శంకర్ రంగా సింహాద్రి తదితరులు శుభాకాంక్షలు తెలియజేశారు

## భారతరత్న శ్రీమతి ఇందిరాగాంధీ జయంతి సందర్భంగా ఘన నివాళులు



వైరా నవంబర్ 19 నేటి శుభోదయ: వైరా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో భారతదేశ తొలి మహిళా ప్రధాని మంత్రి,భారతరత్న స్వర్గీయ ఇందిరాగాంధీ జయంతి కార్యక్రమం వైరా పట్టణ అధ్యక్షుడు ఏదునూరి సీతారాములు అధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు..ఈ సందర్భంగా ఆమహానాయకురాలి చిత్ర పటానికి ఏదునూరి సీతారాములు పూల మాలలు వేసి నివాళులర్పించారు. దేశానికి చేసిన సేవలను గుర్తు చేశారు ఈ కార్యక్రమంలో వైరా మండల అధ్యక్షుడు శీలం వెంకట నర్సిరెడ్డి రాష్ట్ర మార్క్ పెడ్ మాజీ వైస్ చైర్మన్ బొర్రా రాజశేఖర్ వైరా మున్సిపాలిటీ మాజీ చైర్మన్ సూతకాని జైపాల్ వైరా మార్కెట్ యార్డ్ చైర్మన్ బోళ్ళ గంగారావు జిల్లా నాయకులు పొదిలి హరినాథ్ చౌదరి వైరా మున్సిపాలిటీ మాజీ వైస్ చైర్మన్ ముళ్లపాటి సీతారాములు టౌన్ నాయకులు ధర్నా రాజశేఖర్ వీరంశెట్టి సీతారాములు ఆత్మ డైరెక్టర్ జాలాది రామకృష్ణ పెద్దప్రోలు లక్ష్మయ్య బొర్రా గోవిందరావు పువ్వాళ్ళ రాము పమ్మి వెంకయ్య నడిపి ముత్యాల కోటేశ్వరరావు ఏదునూరి చిన్న కోటయ్య బండారు నాగరాజు తెలగారపు శ్రీను గుగులోత్ విజయ్ ఎస్కే రహీం (పండు) తదితరులు పాల్గొన్నారు

## శివాలయంలో వైభవంగా మహా శివ పడిపూజ కార్యక్రమం

### తరలివచ్చిన భక్తులు



వైరా నవంబర్ 19 నేటి శుభోదయ: వైరా శ్రీ రాజరాజేశ్వరి అమ్మవారి దేవాలయంలో పాత శివాలయంలో మంగళవారం రాత్రి శివ మహా పడిపూజను బ్రహ్మశ్రీ కేతముక్కల సురేష్ కుమార్ శాస్త్రి ఆధ్వర్యంలో వైభవంగా భక్తిశ్రద్ధలతో నిర్వహించారు ఈ పడిపూజ కార్యక్రమానికి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు అనంతరం 12 మెట్ల పూజ నిర్వహించి భజనలుచేశారు 12 మెట్లపై 12 కర్పూరాలు పెట్టి పడి కాల్చారు పడి పూజ లో పాల్గొన్న భక్తులు శివనామస్మరణ జపించారు ఉదయం కార్తీక మాసం 28 రోజున శివుడికి ప్రత్యేక అభిషేకాలు నిర్వహించారు పడిపూజ



అనంతరం భక్తులకు అన్నప్రసాద కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో వైరా పట్టణం వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని తిలకించారు అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదం అందించారు భక్తులు స్వామివారిని దర్శించుకుని స్వామివారి కృపకు పాత్రులు అయ్యారు

## మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబును సన్మానించిన గండిపేట మండల కాంగ్రెస్ పార్టీ మాజీ సీనియర్ నాయకులు మహమ్మద్ బషీర్ భాయ్





రాజేంద్ర నగర్,నవంబర్ 19 (నేటి శుభోదయ): మణికొండ మున్సిపాలిటీ కార్యాలయం ప్రారంభోత్సవానికి విచ్చేసిన మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబును కలిసి సభ ప్రాంగణానికి ఆహ్వానించడం జరిగింది అని గండిపేట మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మహమ్మద్ బషీర్ భాయ్ తెలిపారు.బుధవారం గండిపేట్ మండలం మణికొండ మున్సిపల్ నూతన భవన సముదాయాన్నికి గత మూడు రోజులుగా కష్టపడి ముస్తాబు చేసిన దానికి రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ విన్నపం మేరకు ఐటీ శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు,ప్రభుత్వ చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డిలు విచ్చేసి ఆయన చేతుల మీదుగా ప్రారంభించడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో గండిపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు క్యాతం అశోక్ యాదవ్,గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ మల్లేష్ ముదిరాజ్,నార్సింగి మార్కెట్ కమిటీ చైర్మన్ వేణు గౌడ్,పులపల్లీ కృష్ణా రెడ్డి,రామేశ్వరం నర్సిమ,మాజీ కౌన్సర్ వెంకటేష్ యాదవ్,పద్మ రావు,బాల్ రెడ్డి,సదిక్,బుర్ర మహేందర్ గౌడ్,సురేష్ గౌడ్,వినోద్ కుమార్,రాము,సరికొండ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## తెలుగుదేశం మండల కన్వీనర్ గా ధడియాల ఆదినారాయణ ఎంపిక



యాడికి నవంబర్ 19 అనంతపురం జిల్లా రిపోర్టర్ బండారు బాలకృష్ణ ( నేటి శుభోదయ తెలుగు దినపత్రిక ): తెలుగుదేశం పార్టీ మండల కన్వీనర్ గా దడియాల ఆదినారాయణ నియమిస్తూ బుధవారం తాడిపత్రి ఎమ్మెల్యే జెసి అస్మిత్ రెడ్డి ఆధ్వర్యంలో ఎంపిక చేయడం జరిగింది. ఈ సందర్భంగా దడియాల ఆదినారాయణ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ మరియు మున్సిపల్ చైర్మన్ జెసి ప్రభాకర్ రెడ్డి, తాడపత్రి ఎమ్మెల్యే జేసీ అస్మిత్ రెడ్డి నాపై నమ్మకం ఉంచి ఇంత పెద్ద బాధ్యతను అప్పగించినందుకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని తెలిపారు. అలాగే మండలంలో పార్టీని బలోపేతం చేసి రానున్న స్థానిక సంస్థల ఎలక్షన్స్ లో తెలుగుదేశం పార్టీని బలోపేతం చేయడం కోసం కృషి చేస్తానని, మండలంలోని తెలుగుదేశం నాయకులను కార్యకర్తలను కలుపుకొని పనిచేస్తానని తెలిపారు. ఇంకా ఈ కార్యక్రమంలో పెద్దపప్పూరు మండలానికి లోకనాథరెడ్డిని, పెద్దవడుగూరు మండలానికి నాగేశ్వరరావు రెడ్డిని, తాడపత్రి రూరల్ కి కూరపాటి నరేంద్ర ను నియమించడం జరిగింది. తెలుగుదేశం మండల కన్వీనర్ గా ఎంపికైన దడియాల ఆదినారాయణ స్వగృహంలో అభినందనలు తెలిపిన తెలుగుదేశం నాయకులు కార్యకర్తలు చిట్టెపు చంద్రశేఖర్ రెడ్డి, మహమ్మద్ రఫీ,హాజీ పీరాభాష,పూల తోట చంద్ర, మల్లి, తిప్పారెడ్డి పల్లె ఆది ,మిట్ట ఖాదర్ వలీ , సింహం ఆంజనేయులు, నంద్యాల రామాంజనేయులు, వసంతం ఉదయ్ కుమార్, రాఘవేంద్ర, వసంతం నారాయణస్వామి, చింతలాయపల్లి గంగాధర, దాదా భాష , గిరి, తాంద్రవిక్రమ్ తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొనడం జరిగినది...



## లచ్చంపేట్ పాఠశాలను సందర్శించిన బిజెపి రాష్ట్ర నాయకులు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి



షాద్నగర్ నియోజకవర్గం నేటి శుభోదయ ప్రతినిధి నవంబర్ 19 : షాద్నగర్ నియోజకవర్గం చౌదరిగూడ మండలం లచ్చంపేట్ గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలను సందర్శించి అక్కడి విద్యార్థుల సమస్యలను తెలుసుకున్నారు. అలాగే విద్యార్థులతో ముచ్చటించి చక్కగా చదువుకొని భవిష్యత్తులో ఉన్నత స్థాయికి ఎదగాలని అన్నారు. అలాగే ఇటీవల విద్యార్థులకు పంపిన నోటు పుస్తకాలు అందినవా, లేదా అని విద్యార్థులను అడిగి తెలుసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు చిట్టెం లక్ష్మీకాంత్ రెడ్డి, యాదయ్య తదితరులు పాల్గొన్నారు..

## ఆరుట్లలో ఘనంగా ఇందిరాగాంధీ జయంతి వేడుకలు

**దేశ సమగ్రత కోసం పాటుపడిన ఉక్కుమహిళ ఇందిరా గాంధీ.**

**కాంగ్రెస్ పార్టీ రాష్ట్రనాయకులు కొంగర విష్ణువర్ధన్ రెడ్డి.**

**కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు రావుల భాష.**



ఇబ్రహీంపట్నం (నేటి శుభోదయ) ప్రతినిధి నవంబర్ 19: మంచాల మండలంలోని ఆరుట్ల గ్రామంలో దేశ సమగ్రత కోసం పాటుపడిన ఉక్కుమహిళ ఇందిరాగాంధీ అని ఆమె ఆశయాలను ప్రతీఒక్కరు ఆదర్శంగా తీసుకోవాలని కాంగ్రెస్ పార్టీ రాష్ట్రనాయకులు కొంగర విష్ణువర్ధన్ రెడ్డి అన్నారు బుధవారం రోజున ఆరుట్ల గ్రామశాఖ అధ్యక్ష కార్యదర్శులు రావుల భాషయ్య దాసరమోని రమేష్ ల ఆధ్వర్యంలో ఇందిరాగాంధీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు గ్రామంలోని ఇందిరాగాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళు లు అర్పించారు ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ రాష్ట్రనాయకులు కొంగర విష్ణువర్ధన్ రెడ్డి మాట్లాడుతూ దేశానికి ఆమె చేసిన సేవలను గుర్తు చేశారు. పేదరిక నిర్మూలనకు, మహిళల సంక్షేమానికి ఆమె తీసుకున్న నిర్ణయాలను వివరించారు. నిత్యం ప్రజలతో మమేకమై ప్రజల మధ్యే కన్ను మూశారని తెలియజేశారు. ప్రతి ఒక్కరూ ఆమెను స్ఫూర్తిగా తీసుకొని ముందుకు పోవాలని సూచించారు ఈ కార్యక్రమంలో ఇబ్రహీంపట్నం మార్కెట్ కమిటీ డైరెక్టర్ సాతిరి ఎల్లేష్ మాజీ సర్పంచ్ లు బైరిక రమాకాంత్ రెడ్డి చీమల జంగయ్య సుంకరి పండరీనాథ్ అనంగల్ల యాదయ్య మేగవత్ మోహన్ నాయక్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ముచ్చర్ల వెంకటేష్ కావలి బుగ్గరాములు గుడిమల్ల చంద్రయ్య మారగోని మాసయ్య గౌడ్ మార సురేష్ అంతటి రాజుగౌడ్ మాధగోని జంగయ్య గౌడ్ యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షులు వెదిరే సికిందర్ రెడ్డి యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు రావుల రాఘవ యూత్ కాంగ్రెస్ ఆరుట్ల అధ్యక్షులు దాసరమోని అశోక్ ఇందిరమ్మ కమిటీ సభ్యులు చెరుకు నర్సింహా కంబాలపల్లి బుగ్గరాములు బుట్టి కృష్ణ మార లక్ష్మణ్ మరియు బుట్టి జంగయ్య హెూటల్ శ్రీనివాస్ ఆర్ల శ్రీకాంత్ భాస్కర్ రైనా పాండాల శ్రీనివాస్ బుడిగల పరమేష్ రావుల నాగరాజు మంకు ప్రవీణ్ అనంగల్ల రమేష్ లక్ష్మానాయక్ జిలమోని శ్రీనివాస్ అమంచ జగన్ ఎండి అశ్రఫ్ గౌరిగే కృష్ణ పల్లె రాములు మరియు ప్రజాగలం భూపాల్ తదితరులు పాల్గొన్నారు.



# జర్నలిస్టుల పిల్లలకు ఫీజు రాయితీ ఇవ్వాలి.....

**టిడబ్ల్యూజెఎఫ్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కలెక్టర్ కు వినతిపత్రం...**

**ఫీజు రాయితీ ఇవ్వని పాఠశాలపై కఠిన చర్యలు ఉంటాయి...**

**జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి**

**జర్నలిస్టులకు స్పష్టమైన హామీ....**

**త్వరలో డిఈవో ఆధ్వర్యంలో ప్రత్యేక సమావేశం నిర్వహిస్తాం....**



షాద్నగర్ నియోజకవర్గం నేటి శుభోదయంప్రతినిధి నవంబర్ 19: తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (టిడబ్ల్యూజేఎఫ్) జిల్లా కమిటీ ఆధ్వర్యంలో రంగారెడ్డి జిల్లాలో పనిచేస్తున్న జర్నలిస్టుల పిల్లలకు ప్రైవేటు, కార్పొరేటు పాఠశాలల్లో 50% ఫీజు రాయితీ




ఇవ్వాలని డిమాండ్ చేస్తూ రంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమానికి జిల్లా నలుమూలల నుంచి టిడబ్ల్యుజేఎఫ్ నాయకులు జర్నలిస్టులు భారీగా హాజరయ్యారు. ఈసందర్భంగా జిల్లా అధ్యక్షులు గణేష్, ప్రధాన కార్యదర్శి సైదులు, ఉపాధ్యక్షులు చంద్రశేఖర్, మణి కుమార్, రాందాస్, జిల్లా సహాయ కార్యదర్శులు ప్రభాకర్, నర్సింహ్మా, నేషనల్ కౌన్సిల్ సభ్యులు దేవేందర్ , రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ఖాజా పాషా, శ్రీనివాస్, తదితరుల తో కలిసి జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి కి వినతిపత్రం అందజేశారు. ప్రైవేట్ పాఠశాలల్లో జర్నలిస్టుల పిల్లలకు ఫీజు రాయితీ ఇవ్వడంలో యాజమాన్యం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు అని, జర్నలిస్టులకు నూతన అక్రిడేషన్ కార్డులను ఇవ్వాలని అదేవిధంగా ఇల్లు స్థలాలు హెల్త్ కార్డులు తదితర సమస్యలను వెంటనే పరిష్కరించాలని కలెక్టర్ కు విన్నవించారు.

**ఫీజు రాయితీ ఇవ్వని పాఠశాలపై కఠిన చర్యలు ఉంటాయి... జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి....**

రంగారెడ్డి జిల్లా పరిధిలో పనిచేస్తు అక్రిడేషన్ కలిగివున్న జర్నలిస్టుల పిల్లలకు ప్రైవేటు విద్యాసంస్థల్లో 50% ఇవ్వాలని గతంలోనే ఆదేశాలు జారీ చేశామని జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి తెలిపారు. త్వరలోనే డిఇఓతో ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేసి జర్నలిస్టుల పిల్లలకు స్కూళ్లలో ఫీజు రాయితీ ఇవ్వటానికి నిరాకరిస్తున్న పాఠశాలలపై చర్యలు తీసుకుంటామని స్పష్టమైన హామీ ఇచ్చారు. జర్నలిస్టులు తమ పిల్లలకు ప్రైవేటు విద్యాసంస్థల్లో రాయితీ దక్కని పక్షంలో నేరుగా తమకు ఫిర్యాదు చేయవచ్చని జిల్లా కలెక్టర్ తెలిపారు. రాయితీ నిరాకరించిన పాఠశాలలపై లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేయాలని సూచించారు. అక్కడేషన్ల అంశానికి వస్తే రాష్ట్ర ప్రభుత్వ పరిధిలోనిదని ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు త్వరలో నూతన అక్కడేషన్ కార్డులు జారీ చేసేందుకు కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు, ఇబ్రహీంపట్నం నియోజకవర్గం అధ్యక్ష, కార్యదర్శులు చిలువేరు యాదగిరి, జగన్, షాద్నగర్ డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు రాఘవేందర్, గౌడ్ నరేష్, చేవెళ్ల అధ్యక్షులు రాజు, మహేశ్వరం అధ్యక్ష, కార్యదర్శులు నర్సింహా, సురేందర్, రాజేందర్ నగర్ అధ్యక్షులు గోపాల్, ఎల్ బి నగర్ అధ్యక్షులు శ్రీ రాములు, జిల్లా ప్రచార కార్యదర్శి నరసింహ రెడ్డి, షాద్నగర్ డివిజన్ ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్ష కార్యదర్శులు ఆంజనేయులు గౌడ్ , సాయినాథ్ రెడ్డి గూడూరు శ్రీకాంత్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు..

# పీఎం కిసాన్ పథకం 21వ విడిత విడుదల వెబ్ కాస్ట్.

**క్రాప్ సైన్స్ డిసిఎస్ విభాగం డాక్టర్ ఎం,శ్రీనివాసరావు.**

**ఐ సి ఏ ఆర్-సి ఆర్ ఐ డి ఏ పీఎం కిసాన్ సన్మాన్ నిధి.**




హైదరాబాద్ (నేటి శుభోదయ)ప్రతినిధి నవంబర్ 19: హైదరాబాద్ ఐసిఏఆర్-సి ఆర్ఐడిఏ కి చెందిన సెంట్రల్ రీసెర్చ్ ఇన్స్టిట్యూట్ ఫర్ డ్రైలాండ్ అగ్రికల్చర్ కృషి యోజన కేంద్రం డైరెక్టర్ శ్రీనివాసరావు మాట్లాడుతూ, కె.వి.కె తమిళనాడులోని కోయంబత్తూర్




నుండి గౌరవ ప్రధానమంత్రి ప్రధానమంత్రి కిసాన్ సమాన్ నిధి పథకం కింద 21వ విడత విడుదల కార్యక్రమాన్ని ప్రత్యక్షంగా వీక్షించే కార్యక్రమాన్ని హైదరాబాదులోని ఐ సి ఏ ఆర్-సి ఆర్ ఐ డి లో నిర్వహించారు, ఈ వెబ్ కార్డ్ లో ఐసిఏఆర్ సి ఆర్ ఐ డి ఏ సిబ్బంది ఐఏఆర్ఐ మేఘ యూనివర్సిటీ హైదరాబాద్ హబ్ విద్యార్థులు కేవీ కే ఐ సి ఏ ఆర్ సి ఆర్ ఐ డి ఏ సిబ్బంది ఆన్లైన్ ద్వారా కూడా పాల్గొన్నారు. రైతులకు మద్దతు ఇవ్వడంలో ప్రభుత్వం నిబద్ధతను బలోపేతం చేసే దిశగా ఈ కార్యక్రమం ఒక ముఖ్యమైన అడుగు టెలికాస్ట్ విజయవంతంగా అమలు చేయడం వల్ల ప్రధానమంత్రి కిసాన్ సమాన్ నిధికి సంబంధించిన ముఖ్యమైన సమాచారం వ్యాప్తి చెందడమే కాకుండా రైతులలో సమాజ భావన కూడా పెంపొందుతుంది. ఈ కార్యక్రమంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ వ్యవసాయ రంగానికి అందించిన విశిష్ట సేవలకు గాను ప్రకృతి వ్యవసాయ రైతులను సత్కరించారు ప్రకృతి వ్యవసాయదారుల రైతులను ఆయన అభినందించారు. ఆవిష్కరణ చేరిక పెట్టుబడిబి ద్వారా భారతీయ వ్యవసాయాన్ని మార్చాలని ప్రభుత్వ దర్శినికతను బలోపేతం చేయడానికి ఇది ఒక వేదికగా పనిచేస్తుంది. డాక్టర్ కె రవి శంకర్ ప్రిన్సిపల్ సైంటిస్ట్ ధన్యవాదాలు ఈ కార్యక్రమం ముగిసింది. తమిళనాడులో కోయంబత్తూర్ నుండి ప్రసారం చేయబడిన ఈ కార్యక్రమం దేశవ్యాప్తంగా తొమ్మిది వేల కోట్ల మంది రైతులు 18 వేల కోట్ల ప్రత్యక్ష ప్రయోజనం బదిలీ డిబిటి గా గుర్తింపు పొందింది. తమిళనాడు కోయంబత్తూరు నుండి ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పర్చువల్ ప్రసంగాన్ని ప్రత్యక్ష ప్రసారం చేశారు అక్కడ ఆయన పీఎం కిసాన్ పథకం యొక్క 21వ విడతను అధికారికంగా విడుదల చేశారు.



# పారదర్శకంగా ఇందిరమ్మ చీరల పంపిణీ

**కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి**

**మహిళల ఆర్థిక,సామాజిక అభ్యున్నతికి కృషి చేయాలని సమాఖ్య ప్రతినిధులకు పిలుపు**



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి:చిలుక విజయకుమార్:నవంబర్ 19(నేటి శుభోదయ): ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ చీరల పంపిణీ జిల్లాలో పూర్తి పారదర్శకంగా జరిగేలా కృషి చేయాలని కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి సూచించారు.ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించిన అనంతరం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంత్రులతో కలిసి సచివాలయం నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు,మహిళా సమాఖ్య ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం నుండి వీ.సీలో పాల్గొన్న సమాఖ్య ప్రతినిధులకు కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి పలు సూచనలు చేశారు.ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లాలో “మహిళల ఉన్నతి – తెలంగాణ ప్రగతి” కార్యక్రమం పేరుతో ఇందిరమ్మ చీరల పంపిణీకి చర్యలు తీసుకున్నామని అన్నారు.ఎలాంటి విమర్శలు,పొరపాట్లకు తావులేకుండా క్షేత్రస్థాయిలో అర్హులైన ప్రతి మహిళకు ఇందిరమ్మ చీర పంపిణీ అయ్యేలా సమాఖ్య ప్రతినిధులు కృషి చేయాలని అన్నారు.చీరల పంపిణీ కార్యక్రమం పర్యవేక్షణ కోసం నియోజకవర్గానికి ఒకరు చొప్పున స్పెషల్ ఆఫీసర్ ను నియమిస్తున్నామని అన్నారు.నిర్ణీత గడువు లోపు చీరల పంపిణీ ప్రక్రియ పూర్తి చేయాలన్నారు.ఇందిరమ్మ చీరల పంపిణీ కోసం ప్రతి గ్రామంలో 18 సంవత్సరాలు నిండిన యువతులు,మహిళల వివరాలను పక్కాగా సేకరించాలని సూచించారు.కాగా,రాష్ట్రంలో కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలనే సంకల్పంతో ప్రభుత్వం ఇతోధికంగా తోడ్పాటును అందిస్తూ,అనేక కార్యక్రమాలు అమలు చేస్తోందని కలెక్టర్ గుర్తు చేశారు.ప్రభుత్వ తోడ్పాటుతో మహిళలు ఆర్థిక అభివృద్ధి సాధించడమే కాకుండా సామాజికంగా కూడా ప్రగతి పథంలో పయనించేలా సమాఖ్యలు కృషి చేయాలని పిలుపునిచ్చారు.మహిళా సంఘాల సభ్యులందరూ ఉచిత ఆరోగ్య పరీక్షలు చేసుకుని,అవసరమైన వారు చికిత్సలు పొందేలా మహిళా సమాఖ్యలు చొరవ చూపాలన్నారు.అదేవిధంగా ప్రతి మహిళ చదువుకునేలా వయోజన విద్యా కార్యక్రమం విజయవంతానికి తోడ్పాటును అందించాలని కలెక్టర్ సూచించారు.చదువు నేర్చుకున్న వారు ఓపెన్ ఎస్సెస్సీ,ఇంటర్ పరీక్షలు రాసేలా ప్రోత్సహించాలన్నారు.కల్తీ కల్లు,మత్తు పదార్థాల వల్ల కలిగే దుష్పరిణామాలపై,ప్రత్యేకించి గర్భిణీలు వీటికి దూరంగా ఉండేలా అవగాహన కల్పించాలని అన్నారు.ఈ సందర్భంగా మహిళా సంఘాల ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను సమర్థవంతంగా నిర్వహిస్తున్నారని కలెక్టర్ అభినందించారు.ఇదే స్ఫూర్తితో కృషి చేస్తూ,ధాన్యం కొనుగోలు ప్రక్రియను సాఫీగా పూర్తి చేయాలని సూచించారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ అంకిత్,ట్రైనీ కలెక్టర్ కరోలిన్ చింగ్తియాన్ మావీ,డీఆర్డీఓ సాయాగౌడ్,డీపీఓ శ్రీనివాస్ రావు,మున్సిపల్ కమిషనర్లు,మహిళా సమాఖ్య ప్రతినిధులు పాల్గొన్నారు.



## దుండగుల దుశ్చర్య - 69 చీనీ చెట్ల నరికివేత





యాడికి నవంబర్ 19 అనంతపురం జిల్లా రిపోర్టర్ బందారు బాలకృష్ణ ( నేటి శుభోదయ తెలుగు దినపత్రిక ) మండలంలోని ఓబులాపురం గ్రామ పొలాల్లో ఉన్న తరిమెని గోపాల్ తండ్రి రంగస్వామి బుట్టలపల్లి గ్రామం ప్యాపిలి మండలం అను అతనికి చెందిన భూమిలో ఉన్న 69 చీనీ చెట్లను ఎవరో గుర్తుతెలియని వ్యక్తులు నరికి వేసినారు అని రాబడిన ఫిర్యాదు పైన కేసు నమోదు చేసి విచారణ చేస్తున్నామని సి ఐ ఈరన్న తెలిపారు. కేసు విచారణలో భాగంగా క్లూస్ టీం కూడా సందర్శించడం జరిగింది.

## నేడు వెల్దుర్తిలో ప్రజా దర్బార్..!




మాచర్ల అర్బ్ ఇన్చార్జి నవంబర్ 19:(నేటి శుభోదయ): స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మాచర్ల శాసన సభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి ఆధ్వర్యంలో గురువారం మధ్యాహ్నం 2.39 నిమిషాలకు ప్రజా దర్బార్ నిర్వహించబడుతుందని శాసన సభ్యులు వారి కార్యాలయం ఓ ప్రకటనలో బుధవారం తెలిపింది. నియోజకవర్గ ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అలానే ప్రజా దర్బార్ లో సమస్యలపై అర్జీలు అందించే కక్షిదారులు తప్పనిసరిగా ఆధార్ కార్డు జిరాక్స్ జతచేసి అందించాలని విజ్ఞప్తి చేశారు.

### ధర్మారం రెసిడెన్షియల్ స్కూల్లో భరోసా అవగాహనా కార్యక్రమం




నిజామాబాద్ జిల్లా ప్రతినిధి:చిలుక విజయకుమార్:నవంబర్ 19(నేటి శుభోదయ): బుధవారం నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్య,ఐపీఎస్.,ఆదేశానుసారముగా ప్రపంచ లైంగిక దుర్వినియోగం,వేధింపులు,హింస నివారణ %ం% కోలుకొనడం దినోత్సవం సందర్భంగా భరోసా సెంటర్ ధర్మారం రెసిడెన్షియల్ స్కూల్ బాలికలకు అవగాహనా కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమానికి అదనపు డీసీపీ(అడ్మిన్)బస్వారెడ్డి హాజరై బాలికలను లక్ష్యాలపై దృష్టి పెట్టి విజయవంతంగా ఎదగాలని ప్రోత్సహించారు.ఎలాంటి సమస్య వచ్చినా భయపడి కాకుండా పోలీసులను సంప్రదించాల్సిన అవసరాన్ని వివరించారు.ఈ కార్యక్రమంలో ఎస్సై పుష్పావతి,కోఆర్డినేటర్ రోజా,లీగల్ సపోర్ట్ పర్సన్ దయానా,సపోర్ట్ పర్సన్ మోనిక,షీ టీమ్స్ ఎస్సై శ్రావంతి ఇతరులు పాల్గొన్నారు.భరోసా సేవలు,దినోత్సవ ప్రాధాన్యాన్ని విద్యార్థులకు వివరించారు.

### ఆరుట్ల బుగ్గ రామలింగేశ్వర స్వామి జాతర ఉత్సవాలో రిపోర్టర్లు

వెలుతురు దినపత్రిక మాధగోని జంగయ్య గౌడ్ .

ప్రజాగళం దామెర భూపాల్ ను సన్మానించిన దేవాలయ కమిటీ సభ్యులు.



ఇబ్రహీంపట్నం (నేటి శుభోదయ)ప్రతినిధి నవంబర్ 19:: మంచాల మండలం ఆరుట్ల బుగ్గ రామలింగేశ్వర జాతర ఉత్సవాల్లో భాగంగా ఆరుట్ల గ్రామానికి చెందిన రిపోర్టర్లు మాధగోని జంగయ్య గౌడ్ ప్రజాగళం దామెర భూపాల్ ను దేవాలయ కమిటీ ఈవో శ్రీనివాస్ కమిటీ సభ్యులు జంగారెడ్డి యాదయ్య వెదిరె రామిరెడ్డి ఎన్నుదుల సురేష్ మానిపాటి వెంకటేష్ కలిసి ఘనంగా సన్మానించి స్వామి వారి లడ్డు ప్రసాదం అందజేశారు ఈ సం దర్భంగా దేవాలయ కమిటీసభ్యుడు జంగారెడ్డి యాదయ్య మాట్లాడుతూ రిపోర్టర్లు మాధగోని జంగయ్య గౌడ్ ప్రజాగళం దామెర భూపాల్ బుగ్గ రామలింగేశ్వర స్వామి జాతర ఉత్స వాల్లో భాగంగా సోషల్ మీడియా ద్వారా ప్రింట్ మీడియా ద్వారాజాగా ప్రచారం చేశారన్నారు అలాగే గ్రామ ల్లో ఎలాంటి సమస్య ఉన్న నిజాన్ని నిర్భయంగా రాసి అధికారుల దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కారం కోసం పనిచేస్తున్న గొప్ప రిపోర్టర్లు జంగయ్యగౌడ్ భూపాల్ అన్నారు ప్రజా సమస్యలపై సోషల్ మీడియా ప్రింట్ మీడియా ద్వారా ద్వారా నిరంతరం ప్రజాసేవ చేస్తున్నారు అన్నారు కార్య క్రమంలో ఆరుట్ల మాజీ సర్పంచ్ కొంగర విష్ణువర్ధన్ రెడ్డి మాజీ సర్పంచ్ లు బీమిడి రమాకాంత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ మాజీ మండల అధ్యక్షుడు ముచ్చర్ల వెం కటేష్ యాదవ్ కాంగ్రెస్ పార్టీ నాయ కులు గుడిమల్ల చంద్రయ్య ముది రాజ్ అంతటి రాజు గౌడ్ మారగోని మానయ్యగౌడ్ సుంకరి ప్రవీణ్ గౌడ్ అనిల్ రాజ్ ముదిరాజ్ ఇబ్రహీంపట్నం నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు సికిందర్ రెడ్డి బీరు మల్లే ష్ ఆరుట్ల యూత్ కాంగ్రెస్ అధ్యక్షు డు దాసర మోని అశోక్ ముదిరాజ్ రావుల నాగరాజు తదితరులుపాల్గొన్నారు.

## పరిశుభ్రమైన పచ్చదనం కలిగిన పంచాయతీలుగా తీర్చిదిద్దాలి



పులివెర్ల, నవంబర్ 19,(నేటి శుభోదయ) :సర్పంచుల చిత్తశుద్ధి,అధికారుల సహకారం తోనే. పరిశు భ్రమైన పచ్చదనం కలిగిన పంచాయతీలుగా తీర్చిదిద్దవచ్చునని ఎంపీడీవో రాజశేఖర్ బాబు అన్నారు. చిత్తూరు జిల్లా పులివెర్ల ఎంపీడీవో కార్యాలయంలో బుధవారం పరిశుభ్రత పచ్చదనం థీమ్ పైన పంచాయతీల సర్పంచులు,ఉప సర్పంచులు కార్యదర్శులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రాజశేఖర్ బాబు మాట్లాడుతూ పంచాయతీ పరిధిలోని ప్రతి గ్రామములో తడి పొడి చెత్త సేకరణ చేపట్టి చెత్త సేకరణ కేంద్రాలకు తరలించి సేంద్రియ ఎరువులను తయారు చేసే విధంగా ముందు ఉండాలని అన్నారు. సేంద్రియ ఎరువుల తయారీ వలన పంచాయతీల ఆదాయం పెరుగుతుందని ఇందుకు అందరూ కృషి చేయాలని అన్నారు. ఉపాధి హామీ పథకం ద్వారా గ్రామాలలో మొక్కలు పెంపకం చేపట్టి పచ్చదనం పెంచాలని అన్నారు గ్రామాలలో పంచాయతీల అభివృద్ధికి ప్రభుత్వం చేపట్టే సర్వేలకు అందరూ సహకరించాలని కోరారు అనంతరం పంచాయతీల అభివృద్ధిపై పలు విషయాలు సమగ్రంగా వివరించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో హరి, స్వచ్ఛభారత్ కోఆర్డినేటర్ దామోదర్ రెడ్డి పాల్గొన్నారు.

## దళిత యువకుడు ఎర్ర రాజశేఖర్ కులదురహంకార హత్యను ఖండిస్తూ..

ఈనెల 20, 21 తేదీలలో రాష్ట్ర వ్యాప్తంగా జిల్లా మండల కేంద్రాలలో నిరసనలు చేపట్టాలని ఏఐఏడబ్ల్యూయూ రాష్ట్ర కమిటీ పిలుపు

ఆర్ వెంకట్ రాములు ఏఐఏడబ్ల్యూయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి

బాధిత కుటుంబాన్ని పరామర్శించిన తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం

రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్ వెంకట్రాములు

హత్య జరుగుతుందని తెలిసీ విచారణలో జాప్యం

కులాంతర వివాహ రక్షణ చట్టం తేవాల్సిందే..

బాధిత కుటుంబానికి 50 లక్షలు పరిహారం ఇవ్వాలి..

ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలి




షాద్నగర్ నియోజకవర్గం నేటి శుభోదయ ప్రతినిధి నవంబర్ 19 : కులోన్మాదులుగా వ్యవహరించిన కొందరు వ్యక్తులు అత్యంత అమానవీయంగా ఒక దళితుడిని హత్య చేయడం వెనుక ప్రభుత్వ వైఫల్యం.. నిర్లక్ష్యం ప్రధాన పాత్ర పోషించాయని తెలంగాణ



వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి ఆర్ వెంకట్రాములు అన్నారు. బుధవారం నాడు రంగారెడ్డి జిల్లా ఫరూక్ నగర్ మండలం విశ్రాంత ఉద్యోగుల సంఘము కార్యాలయంలో నిర్వహించిన మాదిగ ఐక్యవేదిక ఆధ్వర్యంలో ప్రజా సంఘాలు విద్యార్థి సంఘాలు పార్టీలు ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు సమావేశంలో ఆయన పాల్గొని ఎల్లంపల్లి గ్రామంలో ఎర్ర రాజశేఖర్ అనే దళితుడిని హత్య చేసిన నేపథ్యంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఆయన బుధవారం నాడు గ్రామాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రాజశేఖర్ ను అక్రారణ కిడ్నాప్ చేసి హత్యకు పాల్పడి అత్యంత దారుణంగా దహనం చేయడం ఘోరమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. నెలరోజుల క్రితమే ఈ కేసు వ్యవహారం పోలీసుల దృష్టిలో ఉండని కానీ బాధితుడి కుటుంబాన్ని టార్గెట్ చేసిన పోలీసులు వారిని బెదిరించడం, పెళ్లికి నిరాకరించడం జరిగిందని అన్నారు. వెంకటేష్(అమ్మాయి తండ్రి) మృతుడి ఇంటికి వెళ్లి రాజశేఖర్ ను బయటికి తీసుకు వెళ్లినప్పుడే అతని భార్య పోలీసులకు ఫిర్యాదు చేసిందని, అయినప్పటికీ విచారణలో నిర్లక్ష్యం చేయడం వల్ల రాజశేఖర్ మరణించాడని పేర్కొన్నారు. తమ్ముడు ప్రేమకు సంబంధించి అన్నను ఒకవైపు పోలీసులు వేధించడం, మరోవైపు యువతి తండ్రి హత్యకు పాల్పడడం అత్యంత దారుణం అన్నారు.రాష్ట్రంలో కుల దురహంకార హత్యలు రోజురోజుకీ పెరుగుతున్నాయని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. గతంలో ఆసిఫాబాద్లో శ్రావణి హత్య కూడా జరిగిందని, రాష్ట్రవ్యాప్తంగా ఇప్పటికి 142 కుల దురహంకార హత్యలు జరిగాయని అన్నారు. ఇంత జరుగుతున్నా ప్రభుత్వం గానీ, ముఖ్యమంత్రి గానీ ఈ వ్యవహారంపై స్పందించకపోవడం దారుణం అన్నారు. ఇకనైనా దీనిపై శాసనసభలో చర్చించి కులాంతర వివాహాల కోసం ప్రత్యేక రక్షణ చట్టం తీసుకురావాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా ఆ సంఘటన నిరసిస్తూ ఈనెల 20 21న రాష్ట్ర వ్యాప్త నిరసన కార్యక్రమాలకు పిలుపునిస్తున్నట్లు ఆయన ప్రకటించారు అనంతరం బాధిత కుటుంబాన్ని పరామర్శించి వివరాలను అడిగి తెలుసుకున్నారు. రాబోయే రోజుల్లో ఈ సంఘటనపై చేసే కార్యక్రమాల్లో మా ఈ సంఘం ఆధ్వర్యంలో పోరాటం చేయడంలోనే వెనుకాడమని స్పష్టం చేశారు. రాజశేఖర్ కుటుంబానికి పోలీసులు రక్షణ కల్పించాలని అన్నారు. అదేవిధంగా వారి కుటుంబానికి రూ. 50 లక్షల పరిహారం ఇవ్వాలని వారి కుటుంబానికి ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని డిమాండ్ చేశారు. పోలీసులు ఇకనైనా దళితులకు రక్షణ కల్పించకపోతే పర్యవసానాలు తీవ్రంగా ఉంటాయని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు అంజయ్య కార్యదర్శి కందుకూరి జగన్ ఉపాధ్యక్షులు శ్రీను నాయక్ సిపిఎం డివిజన్ కార్యదర్శి కార్యదర్శి ఎన్ రాజు, ,బి సా సాయిబాబు, కొంగరి నర్సింలు, ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు శ్రీకాంత్ గిరిజన సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఈశ్వర్ నాయక్ ,బేరి శ్రీనివాస్. మరియు ప్రజా సంఘాల కుల సంఘాల కళాకారులు నాయకులు తదితరులు ఉన్నారు.

# మినీ మహాభారతమే వీరుల మహోత్సవం..!

పల్నాడు వైభవాన్ని ప్రపంచానికి చాటేలా ఉత్సవాలు..!

ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి



మాచర్ల ఆర్ సి ఇంచార్జ్ నవంబర్ 19(నేటి శుభోదయ): మినీ మహాభారతమే కారంపూడి వీరుల మహోత్సవమని మాచర్ల శాసన సభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి స్పష్టం చేశారు. బుధవారం కారంపూడి వీరుల మహోత్సవ తొలిరోజు ఉత్సవాలకు ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని, ప్రారంభించారు. ఉత్సవాలకు విచ్చేసిన ఎమ్మెల్యే జూలకంటి, ఆయన తనయుడు సాయి వివేకానంద రెడ్డికి



తెలుగుదేశం పార్టీ శ్రేణులు బ్రహ్మరథం పట్టాయి. స్థానిక అంకాలమ్మ దేవాలయం వద్ద గజమాలతో ఘన స్వాగతం పలికి, ద్విచక్ర వాహన ర్యాలీ తీశారు, అనంతరం శ్రీ వీర్ల అంకమ్మ తల్లి ఆలయం, శ్రీ చెన్నకేశవ స్వామి ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం కారంపూడి రైతు సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రెండు తెలుగు రాష్ట్రాల స్థాయి ఎడ్ల పందేలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. మహావీరులు నడియాడిన నేల పలనాడు అని, ఈ గడ్డ పౌరుషాలకే కాదు.. త్యాగాలకు, ఆధ్యాత్మిక కేంద్రాలకు నెలవు అని కొనియాడారు. మాచర్ల నియోజకవర్గం అభివృద్ధికి ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి లోకేష్, ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు కట్టుబడి ఉన్నారని.., పెద్ద ఎత్తున నిధులు కేటాయింపులు జరిపి,అభివృద్ధికి బాటలు వేస్తున్నారని గుర్తు చేశారు. ప్రాచీన సంస్కృతి, సాంప్రదాయానికి పల్నాడు పెట్టింది పేరు అని, ఐదు రోజుల వీరుల మహోత్సవాన్ని ప్రపంచవ్యాప్తంగా తరలివస్తున్న వీరాచారవంతులు, ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా అధికారులు పర్యవేక్షించాలని ఎమ్మెల్యే జూలకంటి ఆదేశించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గస్థాయి కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

## నైట్ డ్యూటీ ఉత్తర్వులను వెనక్కి తెలుసుకోవాలి

డి.ఎం.సుధాకర్,యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి.



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి:చిలుక విజయకుమార్:నవంబర్ 19(నేటి శుభోదయ): కేజీబీవీలో పని చేస్తున్న అకౌంటెంట్లకు,వర్కర్లకు నైట్ డ్యూటీలు కేటాయిస్తూ ఇచ్చిన ఉత్తర్వులను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేస్తూ ప్రగతిశీల కేజీబీవీ నాన్ టీచింగ్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో జిల్లా విద్యాధికారి అశోక్ కి వినతిపత్రం ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం.సుధాకర్ మాట్లాడుతూ రాష్ట్రంలో కేజీబీవీలు విజయవంతంగా నడవడంలో టీచింగ్ సిబ్బందితోపాటు అంతకన్నా ఎక్కువ నాన్ టీచింగ్ వర్కర్లు కీలక పాత్ర పోషిస్తున్నారన్నారు.టీచింగ్ సిబ్బందితో పోలిస్తే నాన్ టీచింగ్ వర్కర్లకు అతి తక్కువ వేతనాలు ఉన్నాయన్నారు.కాలేజీలుగా అప్ గ్రేడ్ అయిన కేజీబీవీల్లో పనిభారం విపరీతంగా పెరిగిందన్నారు.హెచ్ఎంలే విధానంతో అకౌంటెంట్లు పని ఒత్తిడికి గురవుతున్నారన్నారు.కేర్ టేకర్లను నియమించాలని,వేతనాలు పెంచాలని డిమాండ్ చేస్తుంటే,వీరి న్యాయమైన డిమాండ్లు పరిష్కరించకపోగా,అదనంగా నైట్ డ్యూటీలు చేయాలని ఉత్తర్వులు ఇవ్వడం వారిని మరింత ఆందోళనకు గురిచేసిందన్నారు.అకౌంటెంట్లకు ఫైనాన్షియల్ సంబంధమైన విధులు ఉంటాయని,అకాడమిక్ బాధ్యతలు టీచింగ్ సిబ్బంది చూస్తారన్నారు.అకౌంటెంట్లకు విద్యార్థులతో ప్రత్యక్ష అనుబంధం పెద్దగా ఉండదని,అయినప్పటికీ వారికి నైట్ డ్యూటీ కేటాయించడం ఏ విధంగానూ ఉపయోగకరం కాదన్నారు.అందువల్ల అకౌంటెంట్లకు నైట్ డ్యూటీలు చేయాలని ఇచ్చిన ఉత్తర్వును వెంటనే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు.అదేవిధంగా ఇప్పటికే తీవ్ర పని భారాన్ని మోస్తున్న వర్కర్లకు కూడా నైట్ డ్యూటీలు వేయడం అన్యాయమన్నారు.విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా వర్కర్ల పోస్టులు లేకపోవడంతో,ఉన్న వర్కర్లే పనిభారం పెరిగి మానసిక,శారీరక అనారోగ్యాలకు గురవుతున్నారన్నారు.పనికి తగ్గ వేతనం కూడా అందడం లేదన్నారు.వారికి ఓదార్పు లేకపోగా,నైట్ డ్యూటీలు వేయమనడం బాధాకరమన్నారు.అకౌంటెంట్లకు,వర్కర్లకు నైట్ డ్యూటీ చేయాలన్న ఉత్తర్వులను వెంటనే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నామన్నారు.లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలకు పిలుపునిస్తామన్నారు.ఈ కార్యక్రమంలో యూనియన్ జిల్లా అధ్యక్షురాలు హేమలత కేజీబీవీ అకౌంటెంట్లు సుమలత,కావ్య,శాంత,రోజా,మోతి తదితరులు పాల్గొన్నారు.

### పినపాక జడ్ పిహెచ్ ఎస్ విద్యార్థి జాతీయ స్థాయి ప్రతిష్టాత్మక గౌరవం



తల్లాడ, నేటి శుభోదయ ::: మండల పరిధిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల,పినపాకలో గత విద్యా సంవత్సరంలో 10వ తరగతి పూర్తిచేసిన విద్యార్థి షేక్ ఆసిఫ్ "టాటా బిల్డ్ సేఫ్" వ్యాసరచన పోటీలో ప్రాథమిక వ్యాసం జాతీయ స్థాయిలో ఉత్తమ వ్యాసంగా ఎంపికైందని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కొండా నరసింహారావు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ విశిష్ట గౌరవం తమ పాఠశాల ప్రతిష్టను మరింత ఉన్నత స్థాయికి చేర్చిందని,ఈ పోటీ పరీక్షను సెప్టెంబర్ 2024లో టాటా సంస్థ ప్రతినిధుల ఆధ్వర్యంలో,పాఠశాల ఉపాధ్యాయుల సమగ్ర పర్యవేక్షణలో పాఠశాలలో నిర్వహించడం జరిగిందని,దేశవ్యాప్తంగా వేలాది మంది విద్యార్థులు పాల్గొన్న ఈ పోటీలో షేక్ ఆసిఫ్ అసాధారణ ప్రతిభను ప్రదర్శించి జాతీయ స్థాయి విజేతగా నిలవడం సంతోషకర విషయం అని ఆయన అన్నారు.విజేతకు భారత రాష్ట్రపతి చేతుల మీదుగా బంగారు పతకం ప్రదానం చేయబడుతుందని,ఈ కార్యక్రమానికి సంబంధిత ఢిల్లీ ప్రయాణం,వసతులను (విమాన ప్రయాణం సహా) టాటా కంపెనీ భరించనుందని ఆయన తెలిపారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు కొండా నరసింహా రావు,ఉపాధ్యాయులు షేక్ ఆసిఫ్ ను అభినందిస్తూ,భవిష్యత్తు మరింత ఉజ్వలంగా ఉండాలని ఆకాంక్షించారు.

## మహిళా సంఘాలను ఆదర్శంగా తీర్చిదిద్దాలి



పులివెర్ల, నవంబర్ 19,(నేటి శుభోదయ) :మహిళా సంఘాలను ఆదర్శంగా తీర్చిదిద్దాలని వెలుగు ఏపీఎం చంద్రమోహన్ అన్నారు. చిత్తూరు జిల్లా, పులివెర్ల వెలుగు కార్యాలయంలో మండల సమాఖ్య కార్యవర్గ సభ్యులకు మోడల్ క్లస్టర్ ఫెడరేషన్ నందు. మాడ్యూల్ 1 అన్యువల్ యాక్షన్ ప్లాన్ పైన మూడు రోజుల శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగినది. ఈ శిక్షణ కార్యక్రమంలో సంఘాల బలోపేతం, రుణాల చెల్లింపు, సంఘాల నిర్వహణ తదితర అంశాలపై సమగ్రంగా శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సిసిలు తేజ,మల్లికార్జున,వెంకటరమణ, మహిళా సమాఖ్య సభ్యులు పాల్గొన్నారు.

## వయో వృద్ధుల సమస్యల పరిష్కారానికి కృషి...

అదనపు(రెవిన్యూ) కలెక్టర్ డి.వేణు

సీనియర్ సిటిజన్స్ సంరక్షణ చట్టంపై సమగ్ర అవగాహన కలిగి ఉండాలి

అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవంలో పాల్గొన్న అదనపు కలెక్టర్



మంథని/పెద్దపల్లి, నవంబర్ -19 నేటి శుభోదయ : వయోవృద్ధుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని అదనపు(రెవిన్యూ)కలెక్టర్ డి.వేణు అన్నారు.బుధవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో జిల్లా సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన అంతర్జాతీయ వయో వృద్ధుల దినోత్సవంలో అదనపు కలెక్టర్ డి.వేణు పాల్గొన్నారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ డి.వేణు మాట్లాడుతూ, కుటుంబంలోని పిల్లలు మంచి మార్గంలో నడిచేలా గైడ్ చేయడంలో వయోవృద్ధులు కీలక పాత్ర పోషిస్తారని అన్నారు. వయో వృద్ధులు తెలియజేసిన సమస్యలలో జిల్లా యంత్రాంగం పరిధిలోని సమస్యలను సంపూర్ణంగా పరిష్కరించడానికి చర్యలు తీసుకుంటామని అదనపు కలెక్టర్ తెలిపారు. బ్యాంకు లలో వయో వృద్ధులకు ప్రత్యేక సౌకర్యాలు కల్పనకు చర్యలు తీసుకుంటామని అన్నారు.



ఆర్.బి.ఐ నిబంధనలు ప్రకారం రుణాల జారీ అవకాశాలు పరిశీలిస్తామని తెలిపారు. వృద్ధులు తమ అనుభవాలను దృష్టిలో ఉంచుకుని జిల్లా యంత్రాంగం పనితీరు పట్ల ఏదైనా సలహాలు ఉంటే తెలియజేయాలని, వాటిని సానుకూల దృక్పథంతో తీసుకొని పాటించడం జరుగుతుందని అదనపు కలెక్టర్ తెలిపారు. వయో వృద్ధులు ఆరోగ్యం పై శ్రద్ధ వహించాలని, నలుగురితో స్నేహ పూర్వకంగా ఉండాలని, వీలైనంత వరకు తమ పనులు తామే చేసుకోవాలని సవ్యతా ఉండాలని అదనపు కలెక్టర్ కోరారు. సీనియర్ సిటిజన్స్ సంరక్షణ చట్టంపై అవగాహన కలిగి ఉండాలని అన్నారు. అంతకుముందు జిల్లా సీనియర్ సిటిజన్స్ ఆర్గనైజేషన్ ద్వారా గత సంవత్సరం నుండి ఇప్పటి వరకు నిర్వహించిన కార్యక్రమాల వివరాలను, వృద్ధులకు చట్టాలపై సంపూర్ణ అవగాహన కల్పించే పరిస్థితులను అదనపు కలెక్టర్ దృష్టికి తీసుకొని వచ్చారు.అనంతరం వయో వృద్ధులను అదనపు కలెక్టర్ సన్మానించారు.ఈ కార్యక్రమంలో అధ్యక్షులు, కార్యదర్శులు వివరించారు.ఈ సందర్భంగా కార్యక్రమంలో పాల్గొన్న వృద్ధులు చట్టాలలో చేయవలసిన మార్పులపై, సమస్యల పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యలపై తమ అభిప్రాయాలను సభా దృష్టికి తీసుకొని వచ్చారు.అనంతరం వయో వృద్ధులను అదనపు కలెక్టర్ సన్మానించారు.ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి వేణుగోపాల్, అదనపు డి.ఆర్.డి.ఓ రవీందర్, వయోవృద్ధులు, వయో వృద్ధుల ఆశ్రమాలు నిర్వహించు నిర్వాహకులు, తదితరులు పాల్గొన్నారు.

Printed Published and owned by Gongura Srinivas Rao, Printed at M R Publications, # 6-3-1880, Vanasthalipuram, Ranga Reddy (Dist), Telangana 500070. at H.No 8-7-12/671, Sai Colony, Madhuban Colony, Rajendranagar, Ranga Reddy District, Telangana-500077, Editor: Gongura Srinivas Rao RNI Title Code :- RNI TELTEL/2024/89620